26-10Pg1exHMNWJQE.qxd:26-10Pg1exHMNWJQE.qxd 01/01/01 9:22 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

గుంటూరు fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

26-10-2024శనివారం సంపుటి: 30 సంచిక: 268 పేజీలు: 12 వెల: 6.50

మహారాష్ట్రలో బాలీవుడ్ పోరాటం

ఎన్సీపిలో చేరిన సిద్ధిఖీ తనయుడు జిశాన్

9లో

# రెండేళ్లలో పోలవరం పూర్తి

## అధికారులను ఆదేశించిన సిఎం చంద్రబాబు


## క్షేత్రస్థాయి కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు

## నేటి నుంచి టిడిపి సభ్యత్వ నమోదు

## రూ.100తో సభ్యత్వం తీసుకొంటే రూ.5లక్షల బీమా సౌకర్యం



**విజయవాడ అక్టోబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** క్షేత్ర స్థాయి నుంచి పార్టీ కార్యకర్తల అంకితభావం, నిస్వార్థంతో చేసే త్యాగాలు తెలుగుదేశంపార్టీకి గట్టి రక్షణ కవచాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు,కష్టనష్టాల్లోను పార్టీకి అత్యంత విశ్వసనీయతో పనిచేసేది వారెనన్నారు. క్రమశిక్షణ,విధేయత, పట్టుదల ఉన్న కార్యకర్తలు టీడీపీకి ఉన్నారన్నారు.ఈ నెల 26 నుంచి జరగనున్న టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై ఆ పార్టీ అధినేత ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సమీక్షించారు. పార్టీని బలోపేతం చేయడం, నామినేటెడ్ పదవుల భర్తీపై ఉండవల్లిలోని తన నివాసంలో నేతలతో చర్చించారు. శనివారం నుంచి ప్రారంభమయ్యే టిడిపి సభ్యత్వ నమోదును రికార్డు స్థాయిలో చేపట్టేలా తెదేపా ఏర్పాట్లు చేస్తోంది. రూ.100సభ్యత్వంతో తెదేపా కార్యకర్తలకు రూ.5లక్షల వరకు ప్రమాద బీమా, వారి కుటుంబ సభ్యులకు విద్య, వైద్యం, ఉపాధి కోసం సాయం అందించనున్నారు. అలాగే రెండో దఫా నామినేటెడ్ పదవుల భర్తీపై ఉదయం నుంచి మూడు గంటల పాటు నేతలతో సీఎం చర్చించారు. సాధ్యమైనంత త్వరగా రెండో లిస్ట్ విడుదల చేసేలా కసరత్తు చేస్తున్నారు. మొదటి దశలో ఇచ్చిన 21నామినేటెడ్ పదవులకు రెట్టింపు సంఖ్యలో రెండో జాబితా ఉంటుందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. నామినేటెడ్ పదవుల భర్తీ విషయంలో కూటమి పక్షాలతోనూ చంద్రబాబు సంప్రదింపులు జరుపుతున్నారు. కష్టపడిన వారికే పదవి అనే విధానంలో భాగంగా నామినేటెడ్ పోస్టులకు ఎంపికపై చర్చిస్తున్నారు. పార్టీని ఏ లాభం ఆశించకుండా అన్ని వేళల్లో అండగా ఉన్న కార్యకర్తలకు నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యతను ఇస్తామన్నారు.ఏ ఒక్కరికి అన్యాయం జరుగదన్నారు.గత సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ నిర్ణయాన్ని గౌరవించి పోటీకి దూరంగా నిలిచిన కార్యకర్తలు,నాయకులను ఎప్పుడు ప్రాధాన్యతను ఇస్తామన్నారు. రాష్ట్రంలో గత నాలుగు నెలల కాలంలో మనం జెనస్పే,బిజెపిలతో కలిసి నిర్వహిస్తున్న కూటమి ప్రభుత్వం మంచి ఫలితాలను సాధిస్తుందన్నారు.మన నిర్ణయాలకు కేంద్రం నుంచి సంపూర్ణ మద్దతు లభించడం మనం సాధించిన విజయం అన్నారు.దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలెండర్లు కార్యక్రమం ప్రారంభిస్తామన్నారు.సామాజిక పెన్షనులు పంపిణీ పథకం,ఫీజు రీఎంబర్సుమెంటు బకాయిల చెల్లింపుకు తీసుకున్న నిర్ణయాలు,ప్రతి నెల మొదటి రోజునే దాదాపు లబ్దిదారులందరికి పెన్షన్ అందించడం,అన్నింటికి మించి రూ.5కే ఆహారం అందించే అన్నా క్యాంటీన్లు, అమరావతి,పోలవరం ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్రం నుంచి నిధులు తీసుకుని వచ్చే దిశలో మనం ప్రయత్నం చేసామన్నారు.రహదారి,రవాణా వ్యవస్థలో ప్రగతి దిశలో అడుగులు వేస్తున్నామన్నారు.ఇవన్ని ప్రజలందరికి ప్రజాప్రతినిధులు,పార్టీ క్యేడర్ అవగాహన కలిగే రీతిలో ప్రచారం చేయాలన్నారు.సభ్యత్వ నమోదు భారీగా ఉండాలన్నారు. ఇక పోలవరం అంశంపై ఆయన అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ >>2



శుక్రవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ షోల్జ్

# శాంతి బాటే మన మాట

## పశ్చిమాసియా నిప్పులపై నీళ్లు చల్లాలి: ప్రధాని మోడీతో భేటీ అయిన జర్మనీ ఛాన్సలర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 25:** ఉక్రెయిన్,పశ్చిమాసియాలో పరిస్థితులు తీవ్ర ఆందోళనకరంగా ఉన్నాయని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ఆయా ప్రాంతాల్లో శాంతిస్థాపనకు కృషి జరగాలని అందుకు భారత్ సిద్ధమేనని స్పష్టం చేసారు. భారత్ జర్మనీ ఏడవ అంతర్‌ప్రభుత్వ సంప్రదింపుల చర్చల్లోభాగంగా భారత పర్యటనకు వచ్చిన జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ షోల్జ్‌తో మోడీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ ఉక్రెయిన్ రష్యా మధ్య సుదీర్ఘంగా యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో >>2

# బాధితులకు పూర్తి సాయం

**సాంకేతిక సమస్యలతో అందని వరదబాధితులకు రెండురోజుల్లో పరిహారం**

**ప్రతి దరఖాస్తు పరిశీలించాలని అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశం**

**విజయవాడ అక్టోబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ఇటీవ వచ్చిన భారీ వర్షాలు, వరదల కారణంగా నష్టపోయిన ప్రజలకు అందించినా సాయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయంలో సమీక్ష చేశారు. వరదలు తగ్గిన 15 రోజుల్లో 419528 మందికి ప్రభుత్వం పరిహారం అందించింది. ఇప్పటివరకు మొత్తం రూ.618 కోట్ల పరిహారం నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకి జమచేశామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ముందుగా రూ.602 కోట్లు బదిలీ చేశామని తరువాత వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అధికారులు తెలిపారు. తరువాత కూడా చాలా మంది పరిహారం కోసం దరఖాస్తు చేసుకున్నారని వాటిని కూడా పరిగణలోకి తీసుకున్నామని అధికారులు తెలిపారు. మళ్లీ కొత్తగా 2954 దరఖాస్తులు రాగా పరిశీలనలో 1646 దరఖాస్తులు అర్హత కలిగినవిగా గుర్తించామని మిగిలిన వాటిలో 1052 దరఖాస్తులు అర్హత లేనివిగా తేల్చామని చెప్పారు. అర్హత కలిగిన 1646 మందిలో 850 మందికి గురువారం బ్యాంక్ అకౌంట్లలో పరిహారం జమ చేశామని చెప్పారు. మిగిలిన 796 మందికి రేపు వారి అకౌంట్లలో పరిహారం జమచేస్తామని అధికారులు సీఎంకు తెలిపారు. అకౌంట్ల వివరాల్లో తప్పులు, ఇతర సాంకేతిక సమస్యలు పరిష్కరించి ప్రతి ఒక్కరికీ సాయం అందేలా చూడాలని అధికారులను సీఎం ఆదేశించారు. పరిహారం కోసం వచ్చే ప్రతి దరఖాస్తు పరిశీలించాలని అర్హులు ఉంటే తప్పకుండా సాయం అందేలా చూడాలని సీఎం ఆదేశించారు. సచివాలయాల్లో లబ్దిదారుల వివరాలు పూర్తిగా ప్రదర్శించాలని సీఎం సూచించారు. ఒకవేళ ఎవరైనా పరిహారం పొందడానికి అనర్హులు అయితే ఆ విషయాన్ని వారికి స్పష్టంగా తెలియజెప్పాలని ఆదేశించారు. మొత్తం 2954 దరఖాస్తుదారుల వివరాలను సచివాలయంలో వెబ్ సైట్‌లో ఉంచాలని సీఎం ఆదేశించారు. వీరితో పాటు మొదటి ఫేజ్‌లోపరిహారం పొందిన 419528 మంది పేర్లు కూడా ఆయా సచివాలయాల్లో ప్రదర్శించాలని సీఎం సూచించారు. బీమా విషయంలో తీసుకున్న చర్యలను అధికారులు సీఎంకు వివరించారు. ఇప్పటి వరకు 85% బీమా ప్రక్రియ పూర్తయ్యిందని మిగిలిన 15 శాతం కూడా పూర్తి చేస్తామని తెలిపారు. బీమా కంపెనీలతో చర్చించేందుకు రేపు వారిని పిలిపించాలని సీఎం అధికారులకు సూచించారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా రాష్ట్ర ప్రభుత్వం సాయం చేసిందని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. ఏ ఒక్క అర్హునికి సాయం అందకుండా ఉండకూడదని అందుకే ఇప్పటికీ ఈ అంశంపై తాను సమీక్షలు చేస్తున్నా నని సీఎం అన్నారు. అతి పెద్ద విపత్తును అత్యంత సమర్ధవంతంగా ఎదుర్కొన్న ప్రభుత్వం ఒకరిద్దరికి సాయం విషయంలో వెనకడుగు వేసేది లేదని చెప్పారు. అర్హత ఉన్న మిగిలిన అందరికీ సాయం అందుతుందని బాధిత ప్రజల ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి ప్రకటించారు.

# దీపావళి నుంచే 'ఉచిత సిలిండర్'

## విధివిధానాలు నిర్దేశిస్తూ నేడు ఉత్తర్వులు: మంత్రి నాదెండ్ల



శుక్రవారం సచివాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి నాదెండ్ల మనోహర్. చిత్రంలో వీరపాండ్యన్, మనజీర్ జిలానీ సమూన్

**సచివాలయం,అక్టోబరు 25,ప్రభాతవార్త :** రాష్ట్రంలో అర్హులైన వారందరికీ ఈ దీపావళి నుండే మూడు ఉచిత గ్యాస్ సిలెండర్లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయడం జరిగిందని,సంబంధిత మార్గదర్శకాలను,విధి విధానాలను నిర్ధేశిస్తూ నేడే ప్రభుత్వ ఉత్తర్వులను జారీ చేస్తున్నట్లు రాష్ట్ర రాష్ట్ర ఆహార,పౌర సరఫరాలు,వినియోగదారుల వ్యవహారాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.శుక్రవారం రాష్ట్ర సచివాలయంలోని నాల్గో బ్లాక్ ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ ఈనెల 31న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చ ంద్రబాబు లాంఛనంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తదుపరి వెంటనే ప్రతి ఇంటికి మొదటి గ్యాస్‌సిలెండర్ డెలివరీ చేయడం జరుగుతుందన్నారు.ఎల్‌పిజి కనెక్షన్, తెల్లరేషన్‌కార్డు,ఆధార్‌కార్డు అర్హతగా ఈ పథకం అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో 1.55కోట్ల గ్యాస్ కనెక్షన్లు,1.47 కోట్ల రేషన్ కార్డులున్నాయని,వీరిలో అర్హులు అందరికీ ఈ పథకం వర్తింప చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా ఏడాదికి ప్రభుత్వంపై >>2



## నటుడు అల్లు అర్జున్‌కు హైకోర్టులో ఊరట

### నవంబరు 6 దాకా చర్యలు వద్దని ఆదేశం

**విజయవాడ,అక్టోబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ చలనచిత్ర నటుడు అల్లు అర్జున్‌కు ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. ఎన్నికల ప్రవర్తనా నియామవళిని ఉల్లంఘించారనే కారణంతో నంద్యాల పోలీసులు అల్లు అర్జున్‌పై కేసు నమోదు చేసారు.తనపై నమోదు చేసి కేసులను క్వాష్ చేయాలంటూ అల్లు అర్జున్,ఆయనతో పాటు మాజీ ఎంఎల్‌ఏ రవిచంద్రకిశోర్‌రెడ్డి వేసిన పిటిషన్‌పై ఏపీ హైకోర్టు విచారణ జరిపింది.ఎఫ్ఐఆర్ ఆధారంగా నవంబరు 6 వరకు వారిపై తదుపరి చర్యలు తీసుకోవద్దని న్యాయస్థానంఆదేశించింది. నవంబరు 6వ తేదీన తగిన ఉత్తర్వులు ఇస్తామని హైకోర్టు >>2

## రూ.284కోట్లతో ప్రాజెక్టుల

# అత్యవసర పనులు

**మంత్రి నిమ్మల రామానాయుడు**

**విజయవాడ అక్టోబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, రూ.284 కోట్లతో ఆ పనులను చేపట్టాలని అధికారులకు సూచించారు. జగన్ పాలనలో ఇరిగేషన్ ప్రాజెక్టుల గేట్లు, షట్టర్లు రోప్స్ వంటివి నిర్వహణ సరిగా లేక నిర్వీర్యంగా మారాయ



శుక్రవారం అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు

కాలువల్లో అత్యవసర పనులను చేపట్టాలని మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నీటిపారుదల ప్రాజెక్టుల సీఈ, ఎస్ఈలతో విజయవాడలోని తన క్యాంపు కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, కాలువల అత్యవసర పనుల నిర్వహణకు సీఎం చంద్రబాబు విడుదల చేసిన న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రాజెక్టులో అత్యవసరంగా చేపట్టాల్సిన 2323 పనులకు వెంటనే టెండర్లు పిలిచి, యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలన్నారు. సాగునీటి ప్రాజెక్టుల ఆపరేషన్ ,నిర్వహణ కోసం ఏటా రూ.983 కోట్లు ఖర్చు చేయాల్సి ఉండగా, గతప్రభుత్వం ఐదేళ్లలో కేవలంరూ.275 కోట్లుమాత్రమే ఖర్చు చేసిందని అధికారులు మంత్రికి వివరించారు. >>2

# హోటళ్లకు బాంబు బెదరింపులు

## తిరుపతిలో పోలీసులను పరుగులు పెట్టించిన నకిలీ ఈ మెయిల్స్



**తిరుపతి,అక్టోబరు 25ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికనగరం, యాత్రాస్థలం తిరుపతిలో పలు హోటళ్ళకు బాంబు బెదరింపు కలకలం రేపింది. ప్రశాంతమైన తిరుపతినగరంలో ఉన్న ఫళంగా ఈ మెయిల్స్‌ద్వారా బాంబుల బెదరింపులు రావడంతో పోలీసులు పరుగులు తీశారు. నిశితంగా పలు హోటళ్ళలో తిరుపతి జిల్లా పోలీసులు తనిఖీలు చేశారు. ఈ మెయిల్స్ ఉత్తుత్తివని తేలడంతో అటు యాత్రికులు, హోటళ్ళ నిర్వాహకలతోబాటు ఇటు జిల్లా పోలీసులు ఒకింత ఊపిరిపీల్చుకున్నారు. అసలు ఇదివరకు ఎన్నడూ లేనివిధంగా వాణిజ్యనగరాల్లాగా తిరుపతి నగరంలో హోటళ్ళలో బాంబులు బెదిరింపులు రావడంతో నగరజనంతో బాటు యాత్రికులు కూడా భయాందోళనకు గురయ్యారు. తిరుపతి నగరంలో తిరుమలకు వెళ్ళేందుకు ప్రధాన మార్గమైన లీలామహల్ కూడలిలోఉన్న మూడుహోటళ్ళకు, నిత్యం యాత్రికుల రాకపోకలతో రద్దీగా ఉండే రామానుజకూడలిలోని మరో హోటల్‌కు ఈ బాంబు బెదిరింపు మెయిల్స్ ఇప్పుడు పోలీసు యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. తిరుపతి యాత్రాస్థలంగానేగాక ప్రసిద్ద ఆధ్యాత్మికనగరం, స్మార్ట్‌సిటీగా ఖ్యాతిచెందింది. ఇక్కడకు దేశవిధేశాలనుండి ప్రతిరోజూ 80 వేల మందివరకు యాత్రికులు తిరుమలకు >>2



26-10pg2exHMNWJQE.qxd:26-10pg2exHMNWJQE.qxd 01/01/01 9:19 AM Page 1






శుక్రవారం న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో జర్మనీ ఛాన్సలర్ షోల్జ్, సిఇఒలతో ప్రధాని మోడీ

# రెండేళ్లలో పోలవరం పూర్తి

>> పోలవరం ప్రాజెక్టు పనులనుకేంద్రం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసేలా అధికారులు సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రెండేళ్లలో పనులు పూర్తి చేసేలా ప్రణాళిక ఉండాలన్నారు. ఒక వేళ ఈ ప్రణాళిక రూపకల్పనలో ఇబ్బందులు ఎదురైతే తన వద్దకు కాంట్రాక్టరుతోపాటు అంతా రావాలని సమస్యలు తాను పరిష్కరిస్తానని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.పోలవరం పనులపై చర్చించారు. కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం, ఆ తర్వాత ప్రధాన డ్యాం, మట్టి డ్యాం నిర్మాణాలపై సీఎం అడిగి తెలుసుకున్నారు. 2025 మార్చి నాటికి కొత్త డయాఫ్రంవాల్ నిర్మాణం పూర్తవుతుందని, ఆ తర్వాత ప్రధాన డ్యాం పనులు ప్రారంభించి 2027 జులై నాటికి పూర్తి చేసేలా పోలవరం అధికారులు ప్రణాళిక రూపొందించారు. డయాఫ్రం వాల్ ఒక సీజన్‌లోనే పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. డయాఫ్రం వాల్ నిర్మాణం కొంత పూర్తయిన తర్వాత సమాంతరంగా ప్రధాన డ్యాం పనులు కూడాప్రారంభించి పూర్తి చేసేలా చూడాలని చెప్పారు. 2027 జులైవరకు ప్రణాళిక ఏర్పాటు చేసుకుంటే ఎలా అని చంద్రబాబు అభ్యంతరం వ్యక్తం చేశారు. డిజైన్ల విషయంలో కేంద్ర జలసంఘంతో సమన్వయం చేసుకుంటున్నామని అధికారులు పేర్కొన్నారు. డయాఫ్రంవాల్ నిర్మాణం పూర్తయిన తర్వాతే ప్రధాన డ్యాం నిర్మాణానికి వారు సుముఖంగా ఉన్నారన్న అభిప్రాయాన్ని అధికారులు కొందరు వ్యక్తం చేశారు. కేంద్రం రెండేళ్లలో పోలవరం పూర్తి చేయాలనే గడువు విధించిందని డిజైన్ల ఆమోదం నేపథ్యంలో ఆ విషయాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని చంద్రబాబు అన్నారు. కేంద్రం గడువును మీరకుండా ప్రాజెక్టుపనులు పూర్తి చేయాలన్నారు. షెడ్యూలు రూపొందిస్తే తాను పరిశీలించి ప్రజలకు వెల్లడిస్తానన్నారు. 2025 మార్చి వరకు సమయం కావాలనిబావర్ కంపెనీ కోరుతోంది. వరదల సమయంలో కొంత పని ఆపవలసి వస్తుందని అలా లెక్కించిన రోజుల విషయంలో అధికారులు, బావర్ కంపెనీ అంచనాకు మధ్య వ్యత్యాసం ఉందని తెలిసింది. గ్యాప్ 2 ప్రధాన డ్యాం డిజైన్లు 2025 ఫిబ్రవరి నాటికి సిద్ధమవుతాయని 2025 నవంబరు నుంచి పనులు ప్రారంభించి 2027 జులైకి పూర్తి చేసేలా ప్రణాళికలో అధికారులు పేర్కొన్నారు. ప్రధాన డ్యాం గ్యాప్ 1లో రాతి మట్టికట్ట డ్యాంప నులు 2025 మార్చిలో ప్రారంభించి 2026 మార్చినాటికి పూర్తిచేసేలా ఈ ప్రణాళిక ఉంది.డయాఫ్రం వాల్ పనులు 2025 జనవరిలో ప్రారంభించి 2026మార్చికి పూర్తి చేసేలా ప్రణాళిక సిద్ధం చేశారు.

# దీపావళి నుంచే 'ఉచిత సిలిండర్'

>> రూ.2,684.75 కోట్ల భారం పడుతుందన్నారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులను రాష్ట్రప్రభుత్వం ఎదుర్కొంటున్నాసరే ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు మహిళల భద్రతను దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పథకం అమల్లో భాగంగా ఈనెల 29నుంచి గ్యాస్ బుకింగ్స్ ప్రారంభిస్తామని, గ్యాస్ బుకింగ్ చేసుకొనే ఒక ఎస్ఎంఎస్ సంబంధిత లబ్ధిదారుని ఫోన్‌కు వెళుతుందని, గ్యాస్ బుకింగ్ చేసుకున్న 24గంటల్లో పట్టణ ప్రాంతాల్లో, 48గంటల్లో గ్రామీణ ప్రాంతాల్లో గ్యాస్ సిలిండర్లను డెలివరీ చేయడం జరుగుతుందన్నారు. ఆదేవిధంగా సిలిండర్ డెలివరీ చేసిన 48గంటల్లోనే డిబిటి విధానం ద్వారా లబ్ధిదారు ఖాతాలోకే నేరుగా రాయితీ సొమ్ము జమ చేయడం జరుగుతుందన్నారు.ప్రభుత్వం అందజేసే మూడు ఉచిత సిలిండర్లలో మొదటి సిలిండర్ మార్చి 31లోపు, రెండొది జూలై 31లోపు, మూడోది నవంబర్ 30లోను ఎప్పుడైనా పొందవచ్చని తెలిపారు.ఈ పథకం అమలుకై ఏడాదిని మూడు బ్లాక్ పిరియడ్లుగా పరిగణించడం జరుగుతుందని,మొదటి బ్లాక్ పిరియడ్ ఏప్రిల్ 1 నుంచి జూలై 31వరకు,రెండో బ్లాక్ పిరియడ్‌ను ఆగస్టు 1నుంచి నవంబర్ 30 వరకు మూడోబ్లాక్‌పిరియడ్‌ను డిసెంబర్ 1నుంచి మార్చి 31 వరకు పరిగణించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ పథకం అమల్లో లబ్ధిదారులకు ఏమన్నా సమస్యలు ఎదురైతే టోల్ ఫ్రీ నంబర్ 1967కుఫోన్‌చేసి ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చన్నారు.పథకం అమలుకు ఇప్పటికే మూడు ఆయిల్ కంపెనీలతో మాట్లాడం జరిగిందని,పథకం అమలుకై అడ్వాన్సుగా రూ. 894.92 కోట్లను ఈనెల 29న చెక్కు రూపేణా చెల్లించడం జరుగుతుందన్నారు. అనంతరం పాత్రికేయుల ప్రశ్నలకు మంత్రి సమాధానం చెబుతూ రాష్ట్రంలో ఉన్న 1.55గ్యాస్ కనెక్షన్లలో కేవలం 9.65లక్షల గ్యాస్ కనెక్షన్లకు మాత్రమే ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం వర్తింపు అవుతుందన్నారు.ఖరీఫ్‌లో 52వేల మెట్రిక్ టన్నుల్లో 27వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పిడిఎస్ రైస్‌గా గుర్తించడం జరిగిందని,ఇందుకు సంబంధించి 11మందిపై కేసులు బుక్ చేయడం జరిగిందన్నారు.మాటిచ్చిన ప్రకారం రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన 48గంటల్లోపు చెల్లింపులు చేయడం జరుగుతుందని ఇప్పటి వరకు 147మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 24గంటల్లోపే దాదాపు రూ.34లక్షలు చెల్లించడం జరిగిందన్నారు.ఎవరూ ఊహించని విధంగా రేషన్ డిపోల ద్వారా కేజి కందిపప్పు కేవలం రూ.67లకే అందజేయడం జరుగుతుందన్నారు. పామాయిల్‌పై ఉన్న కస్టం డ్యూటిని కేంద్రం 7నుంచి 27శాతానికి పెంచిన నేప థ్యంలో రూ.92ల ఉన్న దాని ధర దాదాపు రూ.130లకు పెరిగిందన్నారు.అయితే తమ కమిటీ చొరవతో దాని ధర రూ.110లకు తగ్గించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2,300అవుట్ లెట్స్ ద్వారా ప్రజలకు పంపిణీ చేయడం జరుగు తున్నదన్నారు.జాతీయ ఆహార భద్రతా చట్టం కింద అర్హులైన వారందరికీ 2029వరకు ఉచి తంగా బియ్యాన్ని పంపిణీ చేసేవిధంగా దేశ ప్రధాని నరేంద్రమోదీ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.అయితే రాష్ట్రంలో నున్న తెల్లకార్డుల్లో 60శాతం కార్డులకు మాత్రమే ఈ పథకం వర్తింపు అవుతుందని,మిగిలిన 40 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తున్నట్లు మంత్రి తెలిపారు.రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ మరియు కార్యదర్శి వీరపాండ్యన్,రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.



శుక్రవారం రాయ్‌పూర్‌లో రాష్ట్రపతి ముర్ముకు స్వాగతం పలుకుతున్న చత్తీస్‌గఢ్ గవర్నర్, ముఖ్యమంత్రి విష్ణుదేవ్

# శాంతి బాటే మన మాట

>> ఈసమస్యకు పరిష్కారందిశగా భారత్ చొరవ చూపించాలని ఒలాఫ్ సూచించడంతో ప్రధానిమోడీ స్పందించి యుద్ధాలవల్ల సమస్యలు పరిష్కారం అవుతాయని భారత్ ఎప్పటికీ విశ్వసించదని అన్నారు. 20వ శతాబ్దంలో ఏర్పాటయిన గ్లోబల్ ఫోరమ్‌లు 21వ శతాబ్దపు సవాళ్లను పరిష్కరించ డానికి సరిపోవని మోడీ అభిప్రాయపడ్డారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలితో సహా పలు అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు తీసుకురావాల్సి న అవసరం ఉందన్నారు. ఈ ప్రతిపాదనలతో షోల్జ్‌కూడా ఏకీభవించారు. అంతకుముందు సదస్సు ను ప్రారంభించిన మోడీ ప్రపంచ వ్యాప్తంగా ఉద్రిక్తతలు, విభేదాలు పెరిగినాభారత్ జర్మనీ లమధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం ఇరుదేశాల అభివృద్ధికి బలమైన పునాదిగా మారిందని అన్నారు.

ఈ రెండు దేశాలమధ్య భాగస్వా మ్యం కేవలం లావాదేవీలకే పరిమితం కాలేదని రెండు బలమైన ప్రజాస్వామ్య దేశాలపరివర్తనకు నిదర్శనంగా నిలిచిందని చెప్పారు. జర్మనీ ప్రకటించిన ఫోకస్ ఆన్ ఇండియాను ప్రధానిమోడీ స్వాగతించారు.ఇరుదేశాల భాగస్వామ్యాన్ని మరింత విస్తృతంచేసేందుకు ఉభయపక్షాలకృషి జరుగుతున్నదన్నారు.

# సరస్వతి పవర్ భూములుపై తక్షణం నివేదికలు ఇవ్వండి

## అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశం

**విజయవాడ,అక్టోబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** పల్నాడు జిల్లా దాచేపల్లి,మాచవరం మండలాల్లో సరస్వతి పవర్ సంస్థకు చెందిన భూముల్లో అటవీభూములు, వాటి విస్తీర్ణం ఎంత ఉందో తక్షణం నివేదికను ఇవ్వాలని ఏపీ అటవీ పర్యావరణ మంత్రిశాఖను చూస్తున్న ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొణిదెల కోరారు.ఈ సంస్థకు 1515.93 ఎకరాల్లో ప్రకృతి సంపద, వాగులు, వంకలు, కొండ భూములు ఉన్నాయనే కథనాలు వెలుగు చూసిన క్రమంలో ఉప ముఖ్యమంకితి పవన్ కళాణ్ అత్యావసరంగా అధిరార యంత్రాంగంతో చర్చించారు. ఆ సంస్ద చెందిన భూముల్లో ప్రభుత్వ భూములు,జలవనరులు ఏ మేరకు ఉన్నాయో తెలియజేయడంతో పాటు, అటవీ భూములు ఏ మేరకు న్నాయో సమగ్రంగా పరిశీలించాల్సి న అవసరం ఉందన్నారు అధికారులకు పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.వాగులు,వంకలు, కొండలు ఉన్నందున ఆ సంస్దకు పర్యావరణ అనుమతులు ఏ విధంగా పొందారో తెలియజేయాలని పీసీబీని ఆదేశించారు. ఈ అంశంపై అటవీ,రెవెన్యూ, పీసీబీ ఉన్నతాధికారులతో త్వరలో ఉపముఖ్య మంత్రి సమీక్షించనున్నట్లు సమాచార, అటవీ భూములు విషయంలో ఎంతటి వారున్నా సహించేది లేన్నారు.రెంజ్ పారెస్ట్‌ల్లో అక్రమాలపై వివరాలను సేకరించి నివేదికను ఇవ్వాలని కోరారు.ప్రజలు, ప్రభుత్వ ఆస్తులు కాపాడటానికి రాజకీయాల్లో వచ్చాను.కబ్జాదారులు ఎవ్వరైనా సహించేది లేదన్నారు.

# ప్రగతికి బాటలు వేసే కొత్త రైలు మార్గం: డి.సిఎం పవన్

## ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ధన్యవాదాలు

**విజయవాడ అక్టోబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ప్రాంతంలో రైల్వే లైను నిర్మాణానికి కేంద్ర మంత్రి మండలి ఆమోదం తెలియచేయడం శుభపరిణామమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.ఆ మేరకు డీసీఎం కార్యాలయం నుంచి ఒక పత్రికా ప్రకటన విడుదల చేసారు. రూ.2245 కోట్ల నిర్మాణ వ్యయంతో 57 కిమీ మేర ఎర్రుపాలెం -అమరావతి-నంబూరు మధ్య రైల్వే లైన్ నిర్మించడం వల్ల రాజధాని అభివృద్ధి మరింత వేగవంతం అవుతుంది. రాష్ట్ర పురోభివృద్ధికి దోహదం చేసే రైల్వే ప్రాజెక్ట్ మంజూరు చేసిన గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ



హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రత్యేక్ కృతజ్ఞతలు తెలిపారు.రాజధానికి వచ్చే ప్రజలకు అధికారులు, ఉద్యోగులకే కాదు అమరావతి స్తూపం, ఉండవల్లి గుహలు, అమరలింగేశ్వర స్వామి ఆలయం, ధ్యానబుద్ధప్రాజెక్టు సందర్శనకు వచ్చేవారికి ఈ రైల్వే లైన్ అనువుగా ఉంటుంది. వాణిజ్యపరంగా , వ్యాపారపరంగా కూడా ఈ రైలు మార్గం కచ్చితంగా రాష్ట్రాభివృద్ధికి క్రియాశీలకంగా మారబోతోంది. మచిలీపట్నం, కృష్ణపట్నం, కాకినడా పోర్టులకు కొత్త రైలు మార్గం అనుసం ధామయ్యేలా ఉంటుంది కాబట్టి ఈ రైలు మార్గం వెంబడి పారిశ్రామిక పురోగతి జరుగుతుంది. ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. పర్యా వరణహితంగా 6 కోట్ల కేజీల కర్బన ఉద్గారాలు తగ్గించే విధంగా నిర్మితమవుతోంది. ఇన్ని కోట్ల కేజీల కర్బన ఉద్గారాల తగ్గించడం అంటే 25 లక్షల చెట్టు పెంచినట్లే. ఈ రైల్వే ప్రాజెక్ట్ ద్వారా 19లక్షల పని దినాలు కల్పించే అవకాశం లభిం చడం గొప్ప విషయం. కొండవల్లి రిజర్వ్ ఫారెస్ట్ కి ఎలాంటి విఘాతం లేకుండా అధునా తన పరిజ్ఞానంతో రైల్వే లైన్‌నిర్మాణం కాబోతుంది. అమరావతి రైల్వే లైన్ కచ్చితంగా మోడల్ రైలు మార్గంగా నిలుస్తుంది. బహు ముఖ ప్రయోజనం కలిగిన నూతన రైలు మార్గాన్ని సాధించిన గౌరవ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుకి అభినందనలు తెలియ జేస్తున్నాను.

# పల్నాడు జిల్లాలో అతిసారపై జిల్లా కలెక్టర్‌తో ఫోన్లో మాట్లాడిన సిఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** పల్నాడు జిల్లా దాచేపల్లి లో అతిసారతో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారనే సమాచారం పై కలెక్టర్‌తో మాట్లాడి వివరాలు తెలుసుకున్న ముఖ్యమంత్రి. ప్రస్తుతం దాచేపల్లిలో పరిస్థితి ప్రభుత్వ పరంగా తీసుకున్న చర్యలను వివరించిన కలెక్టర్. ఆ ప్రాంతంలో సాధారణ స్థితి వచ్చేంత వరకు నిత్యం పర్యవేక్షించాలని సూచించిన సీఎం బాధితులకు మెరుగైన చికిత్స అందించాలని వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పరీక్షలు చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేసారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 25/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:17
1st Prize Rs.100000/- 803242
2nd Prize Rs.7000/- 99930
3rd Prize Rs.3500/-
00589 00736 08501 38622 44476
45313 66000 79908 89625 97594
4th Prize Rs.200/-
0203 0562 1405 1553 5720
5906 6282 6593 7488 9566
5th Prize Rs.100/-
0200 0274 0804 1318 1403
1611 1715 3177 3315 4617
6th Prize Rs.50/-
0015 1030 2413 4645 6264 7663
0017 1038 2476 4904 6283 7675
0019 1224 2653 5005 6286 7934
0121 1271 2663 5087 6290 8086
0169 1313 3016 5114 6528 8172
0174 1599 3349 5162 6657 8187
0192 1697 3500 5186 6734 8922
0246 1704 3621 5393 6771 8963
0389 1861 3762 5585 6974 9056
0496 1935 3782 5622 6981 9153
0579 1956 3898 5757 7248 9194
0620 2034 3959 5943 7258 9467
0874 2242 4215 6045 7274 9629
0907 2271 4216 6061 7325 9893
0926 2335 4229 6081 7406 9976
0999 2359 4452 6103 7556
1028 2402 4638 6123 7575

SINGAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 065664
2nd Prize Rs.7000/- 65711
3rd Prize Rs.3500/-
07446 35032 43019 49057 52817
59477 69424 73728 96234 97562
4th Prize Rs.200/-
1266 2807 2841 2960 3293
3776 4784 5794 7836 8800
5th Prize Rs.100/-
0139 0273 1120 1858 2742
5296 5387 6238 6857 8417
6th Prize Rs.50/-
0154 1697 3160 5221 6212 7841
0187 1810 3421 5230 6248 7950
0195 1871 3589 5336 6284 8021
0482 1894 3612 5378 6423 8149
0671 1982 3613 5407 6425 8229
0784 2018 3766 5437 6547 8282
0813 2153 3849 5470 6566 8309
0882 2172 3881 5577 6646 8473
0906 2255 3989 5725 6657 8506
1099 2493 4355 5742 6763 9117
1443 2834 4370 5752 6955 9146
1547 2903 4442 5789 7052 9331
1554 2968 4553 5815 7140 9363
1589 3015 4793 5858 7263 9488
1598 3067 4834 5872 7337 9634
1604 3099 5059 5975 7345
1669 3132 5117 6092 7807

KUIL SERIES Dr No:17
1st Prize Rs.100000/- 462192
2nd Prize Rs.7000/- 37744
3rd Prize Rs.3500/-
04451 21460 34377 36403 38240
59687 64633 78139 85086 95207
4th Prize Rs.200/-
0495 1213 2009 2297 5423
6085 6352 7317 9430 9773
5th Prize Rs.100/-
0448 1295 2038 2049 3047
3453 4250 5972 8165 8465
6th Prize Rs.50/-
0089 1514 3188 4663 6982 8592
0286 1606 3300 5231 7000 8825
0328 1786 3389 5389 7174 8831
0364 1987 3412 5445 7238 9022
0461 2025 3445 5496 7303 9161
0559 2065 3446 5615 7617 9206
0720 2136 3552 5871 7640 9270
0883 2211 3616 6041 7644 9435
0892 2309 3718 6087 7891 9476
0903 2471 3852 6100 8085 9500
0952 2477 3930 6112 8189 9528
1035 2587 3958 6383 8242 9717
1097 2802 3970 6589 8269 9877
1107 2814 3975 6635 8273 9879
1207 2896 4104 6640 8441 9949
1271 3085 4338 6862 8457
1322 3092 4401 6869 8535

ROSA SERIES Dr No:17
1st Prize Rs.100000/- 637503
2nd Prize Rs.7000/- 69128
3rd Prize Rs.3500/-
02851 35594 43505 44858 68223
68261 68902 74900 87081 93263
4th Prize Rs.200/-
0467 0879 1171 1340 2874
4409 4756 8088 9517 9997
5th Prize Rs.100/-
0586 2164 2277 2926 4661
5149 5184 6820 8233 9809
6th Prize Rs.50/-
0091 1309 2563 4672 6133 8339
0172 1324 2720 4715 6428 8408
0174 1406 2846 4803 6589 8500
0236 1420 3074 4994 6689 8559
0253 1489 3128 5013 6693 8700
0402 1544 3236 5304 6786 8799
0500 1620 3532 5357 6833 8872
0565 1692 3595 5385 7062 8890
0595 1719 3647 5395 7134 8994
0621 1726 3712 5457 7208 9054
0626 2031 3764 5602 7256 9333
0782 2074 3793 5680 7348 9375
0836 2191 4078 5860 7617 9421
1042 2230 4210 5930 7750 9660
1061 2250 4585 5958 8201 9983
1127 2269 4654 5969 8245
1175 2384 4665 6036 8266

DEAR SERIES Dr No:17
1st Prize Rs.100000/- 782412
2nd Prize Rs.7000/- 75898
3rd Prize Rs.3500/-
26517 28827 30370 33162 36923
55929 66387 88119 93359 96803
4th Prize Rs.200/-
0377 2857 5049 5289 6064
6188 7192 8132 8813 9273
5th Prize Rs.100/-
0576 1756 2551 2669 3257
3700 6628 6783 6996 8779
6th Prize Rs.50/-
0025 2037 4450 5708 7163 8789
0389 2223 4526 5803 7357 8887
0501 2286 4701 5822 7396 9176
0757 2290 4747 5972 7486 9211
0933 2312 4763 6039 7679 9289
1020 2347 4818 6158 7718 9328
1077 2996 4822 6220 7863 9456
1119 3154 4862 6308 7872 9488
1181 3248 4985 6454 7881 9589
1199 3269 5175 6630 8271 9601
1492 3388 5288 6804 8371 9799
1533 3463 5330 6823 8504 9823
1716 3509 5401 6838 8524 9863
1891 3684 5446 6909 8650 9880
2003 4121 5449 6958 8711 9978
2007 4164 5531 7013 8723
2036 4360 5635 7117 8771

THANGAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 427324
2nd Prize Rs.7000/- 11182
3rd Prize Rs.3500/-
03781 17939 31966 38371 46729
48685 53617 56982 62112 96758
4th Prize Rs.200/-
2268 3768 5148 6624 7183
7706 7839 8189 9123 9280
5th Prize Rs.100/-
0434 1136 4274 4647 5048
6866 7278 7712 9309 9996
6th Prize Rs.50/-
0030 1256 2368 4664 6627 7692
0039 1291 2647 4832 6630 7809
0118 1363 2666 5009 6646 8259
0157 1472 2769 5304 6736 8438
0332 1519 2920 5331 6782 8461
0461 1673 3053 5369 6804 8580
0474 1694 3056 5379 6838 8601
0528 1711 3440 5416 6980 8620
0690 1835 3498 5442 7190 8627
0700 1860 3550 5495 7193 8659
0750 1883 3705 5607 7246 8811
0777 2027 3773 5866 7309 9033
0966 2044 3784 6067 7336 9162
1082 2159 3992 6275 7438 9244
1164 2242 4275 6342 7530 9978
1187 2244 4322 6363 7533
1209 2267 4580 6430 7545

THE GOVERNMENT OF BODOLAND
Results of 25/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:17
1st Prize Rs.100000/- 292718
2nd Prize Rs.7000/- 40789
3rd Prize Rs.3500/-
39892 51124 65296 66109 69492
87406 89720 91175 98039 98558
4th Prize Rs.200/-
0483 0957 1720 3170 4454
4547 4833 5671 6690 8947
5th Prize Rs.100/-
0215 2149 3017 3262 4088
4354 6490 6750 8082 8694
6th Prize Rs.50/-
0243 1600 3160 5401 6942 8306
0266 1624 3237 5558 7066 8425
0327 1790 3286 5667 7119 8479
0506 1803 3922 5762 7175 8499
0545 1933 3968 5851 7231 8647
0663 1941 3981 5903 7235 8773
0795 2069 4068 6087 7487 8811
0823 2320 4260 6148 7548 8846
0839 2379 4438 6196 7844 8887
0861 2397 4487 6257 7858 9254
0871 2481 4518 6409 7877 9287
1031 2792 4759 6596 7904 9504
1048 2809 4798 6598 7907 9662
1225 2821 5074 6691 8147 9699
1228 3045 5205 6782 8190 9900
1332 3059 5341 6808 8215
1447 3069 5377 6860 8220

NALLANERAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 379867
2nd Prize Rs.7000/- 07541
3rd Prize Rs.3500/-
00456 18390 18595 25487 38267
55593 58166 58620 59647 67122
4th Prize Rs.200/-
3595 4417 5861 6085 6457
6512 7002 7038 8915 9096
5th Prize Rs.100/-
1783 2861 3166 4478 5172
5408 5688 5893 6053 8737
6th Prize Rs.50/-
0123 1851 3122 4200 6340 8215
0132 1852 3154 4220 6357 8245
0381 1860 3165 4357 6385 8329
0400 1963 3219 4468 6422 8402
0448 2015 3230 4541 6510 8439
0730 2035 3271 4972 6589 8495
0768 2051 3329 4992 6606 8632
1081 2248 3343 5068 6632 8715
1091 2286 3369 5299 6842 8932
1170 2301 3381 5330 7112 9184
1175 2388 3418 5546 7252 9304
1352 2408 3627 5634 7324 9388
1389 2418 3727 5638 7691 9687
1491 2525 3895 5891 7725 9763
1570 2703 3954 5987 7730 9802
1676 2784 4106 6154 7872
1826 3040 4163 6156 8181

KUMARAN SERIES Dr No:17
1st Prize Rs.100000/- 863964
2nd Prize Rs.7000/- 65706
3rd Prize Rs.3500/-
04850 07001 11182 26797 30491
32170 71735 88643 92600 96168
4th Prize Rs.200/-
1095 1677 3989 4194 6261
6301 6322 7389 8392 8668
5th Prize Rs.100/-
0250 1172 1619 2102 2427
4720 6506 8102 8215 8571
6th Prize Rs.50/-
0150 1574 3218 4683 7186 8641
0228 1658 3275 4735 7192 8710
0284 1959 3326 4756 7262 8741
0336 2118 3412 5009 7382 8913
0379 2154 3522 5086 7607 8931
0462 2329 3702 5313 8023 8933
0489 2350 3719 5354 8028 9013
0534 2357 3789 5362 8096 9024
0684 2390 3846 5458 8145 9037
0859 2463 3916 5780 8165 9133
0915 2524 4138 6222 8251 9363
1072 2610 4231 6330 8256 9393
1105 2679 4297 6625 8272 9537
1184 2748 4350 6674 8418 9620
1194 2929 4485 6927 8498 9716
1195 3079 4626 6993 8532
1265 3193 4662 7128 8542

VISHNU SERIES Dr No:17
1st Prize Rs.100000/- 536647
2nd Prize Rs.7000/- 36245
3rd Prize Rs.3500/-
00348 06473 10579 19356 43583
62522 64191 74826 75803 94023
4th Prize Rs.200/-
0122 0384 1930 3722 6447
7563 8468 8654 9889 9940
5th Prize Rs.100/-
0455 1775 1855 2535 2589
4073 4800 5487 6795 9550
6th Prize Rs.50/-
0141 1945 3557 5331 6777 8610
0239 1964 3699 5383 6905 8623
0368 1981 3766 5509 7002 8980
0624 2092 4112 5701 7044 9017
0652 2146 4122 5760 7162 9103
0655 2203 4144 5854 7330 9270
0711 2331 4189 6059 7384 9271
0779 2412 4213 6077 7530 9382
0857 2693 4238 6179 7562 9436
0858 2736 4418 6218 7709 9494
1040 2738 4470 6244 8070 9625
1208 3023 4581 6257 8135 9705
1582 3181 4685 6285 8191 9749
1687 3272 4793 6311 8204 9803
1698 3371 5152 6321 8227 9923
1752 3466 5261 6610 8383
1889 3511 5323 6752 8460

SWARNALAXMI SERIES Dr No:17
1st Prize Rs.100000/- 831292
2nd Prize Rs.7000/- 42964
3rd Prize Rs.3500/-
18242 29273 29822 31537 53716
64778 75693 86612 97182 97740
4th Prize Rs.200/-
2794 3920 5329 6118 6150
6755 7845 7862 7985 8900
5th Prize Rs.100/-
0053 0237 1186 1629 2141
4795 8313 9596 9617 9717
6th Prize Rs.50/-
0222 1960 3299 5517 6653 8110
0273 1966 3794 5541 6672 8273
0360 2028 3856 5657 6759 8301
0386 2062 3880 5835 6767 8372
0541 2206 4048 6040 6814 8769
0654 2268 4081 6065 7023 8830
0886 2273 4251 6215 7174 9016
1071 2434 4466 6273 7186 9184
1152 2551 4509 6287 7249 9332
1357 2815 4629 6298 7254 9511
1402 2889 4694 6365 7322 9546
1502 3011 4951 6371 7450 9606
1694 3067 4993 6377 7595 9669
1720 3077 5013 6419 7674 9871
1725 3088 5210 6527 7864 9879
1754 3113 5361 6557 7887
1808 3159 5488 6606 7995

LION SERIES Dr No:17
1st Prize Rs.100000/- 241988
2nd Prize Rs.7000/- 96895
3rd Prize Rs.3500/-
17275 17977 28399 28910 39524
52678 63587 74330 85542 96135
4th Prize Rs.200/-
0592 0615 1636 2249 2905
3685 5648 6677 9268 9542
5th Prize Rs.100/-
1112 1552 3178 3298 3461
4442 7571 7905 8967 9880
6th Prize Rs.50/-
0007 1945 3469 5278 6610 8851
0237 2023 3676 5324 6612 8901
0416 2054 3883 5404 6702 8970
0446 2163 4252 5449 6751 9039
0570 2296 4260 5602 6887 9150
0582 2328 4349 5634 6891 9301
0710 2359 4382 5675 6939 9339
0738 2381 4460 5686 6979 9355
0768 2430 4487 5839 7389 9423
0775 2515 4507 6035 7545 9647
0951 2648 4522 6065 7589 9741
1142 2719 4542 6109 7754 9793
1187 2732 4584 6143 7777 9947
1526 3040 4662 6151 8172 9970
1564 3091 4937 6274 8352 9998
1751 3294 5022 6520 8577
1783 3363 5209 6562 8774

# ఇసుక సీనరేజ్ రద్దు ఉత్తర్వులు జారీ

**విజయవాడ,అక్టోబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఉచిత ఇసుక పాలసీ-2024లో సీనరేజ్ చార్జీని రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్‌కుమార్ మీనా జీవోను విడుదల చేసారు. ఉచిత ఇసుకల పాలసీపై ఈ నెల 21న జరిగిన సమీక్షా సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలను అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది..జీవోలో ఇకపై ఎటువంటి రుసుం చెల్లించకుండానే నిర్మాణ అవసరాలకు ఇసుకనుతీసుకుని వెళ్ళేలా ఆదేశాల్లో పేర్కొంది, నిర్మాణరంగం వల్ల ఉపాధి ఆదాయం పెరుగుతున్నందున ఉచిత ఇసుక పూర్తి స్దాయిలో అమలుకు చర్యలు చేపట్టినట్లు జీవోలో పేర్కొంది. దీనిలో భాగంగా సీనరేజ్ ఫీజు, మెరిట్ ఆన్ శాండ్,డీఎంఎఫ్ మాఫీకి చర్యలు చేపట్టినట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. స్దానికంగా ఇసుక లభ్యత రవాణా పెరుగు తుందని ప్రభుత్వం తెలిపింది. ఇసుక బ్లాక్ మార్కెటింగ్‌ను విచారించేలా విజిలెన్స్ సైతం పటిష్టం చేయాలని నిర్ణయించింది. ఇసుక లభ్యతను పెంచే విధంగా పాలసీలో మార్పులు, చేర్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఉచిత ఇసుకపై ఉన్న పన్నులు స్వయంగా ఇసుక తవ్వకం తరలింపు,ఇసుక లభ్యంగాని జిల్లాల్లో స్టాక్ యార్డులు ఏర్పాటు చేయాలని సూచించింది. విజిలెన్స్ మానిటరిం గ్‌పై విధి, విధానాలను మార్పు చేసింది. ఇసుక అక్రమంగా తరలిపోకుండా జీపీఎస్ చెక్‌పోస్టుల వద్ద తనిఖీలకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది.

## వారం - వర్జ్యం

తేది : 26-10-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
దశమి తె.5.24
ఆశ్లేష ఉ.9.45
వర్జ్యం : రా.11.04-12.51
దు.ఉ.6.11-7.45
శుభసమయం:ఉ.7.50-8.30
(2) సా.6.00-6.40
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** కొత్త పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. సోదరుల నుండి విలువైన సమాచారం అందుతుంది.

**వృషభం :** ఉద్యోగాలలో నూతన అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి.

**మిథునం:** ప్రత్యర్థులు మిత్రులుగా మారి సాయం అందిస్తారు. రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి సన్మానాలు పొందుతారు.

**కర్కాటకం :** ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. వివాదాలకు దూరంగా వుండటం మంచిది.

**సింహం:** ఆర్థిక పరిస్థితి సంతృప్తి కరంగా ఉంటుంది. ఇంటా బయటా ప్రోత్సాహకరంగా ఉంటుంది.

**కన్య :** జీవిత భాగస్వామి నుండి ఆస్తి, వస్తులాభాలు పొందుతారు. అతిథుల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి.

**తుల :** ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. అకారణంగా వివాదాలు ఏర్పడవచ్చు.

**వృశ్చికం:** బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. కష్టానికి తగిన ఫలితం దక్కుతుంది.

**ధనుస్సు:** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. దీర్ఘకాలిక రుణాలు తీరి ఊరట చెందుతారు. ప్రయాణాలు.

**మకరం:** దూరప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**కుంభం:** రాజకీయ, పారిశ్రామిక, కళా రంగాల వారికి విదేశీ పర్యటనలు వుంటాయి. గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

**మీనం :** అనుకోని అవకాశాలు పొందుతారు. సంతానం నాకు అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు. వస్తులాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రూ.284కోట్లతో ప్రాజెక్టుల అత్యవసర పనులు

>> ఈ ఏడాదికి అవసరమైన రూ.983 కోట్లు ఇచ్చేందుకు సీఎం సుముఖత వ్యక్తంచేసినట్లు మంత్రి నిమ్మల తెలిపారు. పంట కాలువలు, డ్రైనేజీలు ,రిజర్వా యర్ల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని అవుట్ సోర్సింగ్ మేనేజ్‌మెంట్ పద్దతిలో తీసుకోవాలని సీఎం సూచించారన్నారు. గత ప్రభుత్వ అసమర్థ పాలన నిర్వహణ లోపాల కారణంగా ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పరిధిలోని మొత్తం 467 లిఫ్ట్ స్కీంలు మూలన పడ్డాయనీ దీంతో 2.90 లక్షల ఎకరాల సాగు తగ్గిందని అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో నీటిపారుదల ప్రత్యేకచీఫ్ సెక్రటరీ జి. సాయిప్రసాద్ ఈఎన్‌సీ ఎం. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నటుడు అల్లు అర్జున్‌కు హైకోర్టులో ఊరట

>> తెలిపింది.సార్వత్రిక ఎన్నికల సమయంలో నంద్యాల వైకాంగ్రెస్‌పార్టీ అసెంబ్లీ అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి ఇంటికి అల్లు అర్జున్ వచ్చారు,ఈ క్రమంలో వైకాంగ్రెస్ పార్టీ క్యాడర్ పట్టణ శివారుల నుంచి భారీ వాహనాలు,మోటారు సైకిళ్ళతో ర్యాలీ నిర్వహించాయి.ఆయన పర్యటనకు అధికారిక అనుమతులు లేకపోయినా పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేసారు.ఈ విషయాన్ని కొందరు ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకుని వెళ్ళారు.దీంతో అల్లు అర్జున్,శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డి లపై ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించారంటూ నంద్యాల టూటౌన్ పోలీసులు కేసునమోదు చేసారు.

# హోటళ్లకు బాంబు బెదిరింపులు

>> పలు రకాల వ్యాపారాల కోసం విమానాల్లో, రోడ్డుమార్గాల్లో, రైళ్ళలో చేరుకుంటుంటారు. ఇలా వచ్చిన యాత్రికులు తమతమ టూర్ షెడ్యూల్‌లో బిజీగా ఉంటారు. తిరుపతినగరంలో పర్యాటకశాఖ అతిధిగృహాలు, హోటళ్ళతోబాటు టిటిడి వసతిసముదాయాలు, విశ్రాంతి గృహాలు, స్టార్‌హోటళ్ళు, ప్రైవేటు హోటళ్ళు దాదాపు పదివేలకుపైగా ఉంటాయి. అధికశాతంమంది యాత్రికులు ప్రైవేటు హోటళ్ళు, స్టార్ హోటళ్లలో గదులు తీసుకుని ఒకటిరెండురోజులుతో బాటు ఏకంగా వారం రోజులు కూడా తమ వ్యాపారలావాదేవీలపై బసచేస్తుంటారు. ఇలా వచ్చిన ప్రతి యాత్రికుడి నుండి వారివారి ఆధార్‌కార్డు, ఫోన్‌నంబర్ హోటళ్ల నిర్వాహకులు తీసుకుని గదులును అద్దెకు ఇస్తారు. ముఖ్యంగా దేశంలోని పలు రాష్ట్రాల నుండి తిరుమల యాత్రలో భాగంగా తిరుపతిలో బసచేస్తుంటారు. గత మూడునాలుగు దశాబ్దాలులో ఎప్పుడూ లేనంతగా తిరుపతిలోని ఏకంగా నాలుగైదు హోటళ్ళకు బాంబు బెదిరింపు ఈమెయిల్స్ రావడం ఇప్పుడు దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న భద్రత సిబ్బందిని అప్రమత్తం చేసింది. తమిళనాడులో ఓ కేసులో ఉగ్రవాది జాఫర్ సాధిక్‌కు జైలుశిక్షపడింది. ఈ నేపధ్యంలో సిఎం కుటుంబంతోబాటు రాష్ట్రంలోని పాఠశాలలకు బాంబు బెదిరింపులు, సమీపంలోని తిరుపతిలో హోటళ్ళను కూడా బాంబులతో పేల్చేస్తామంటూ మెయిల్స్ ద్వారా హెచ్చరికలు వచ్చాయి. హోటళ్ల యజమానులు సమాచారం ఇవ్వడంతో రాత్రికిరాత్రే తిరుపతిజిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఆదేశాలతో తిరుపతి అడిషనల్ ఎస్పీ రవిమనోహరాచారి, తిరుపతి డిఎస్పీ జొన్నలగడ్డ వెంకటనారాయణ, సిఐలు రామ్‌కిశోర్, శ్రీనివాసులు తమతమ సిబ్బందితోబాటు బాంబుడిస్పోజల్ టీమ్‌లతో ఐదు హోటళ్ళను నిశితంగా తనిఖీ చేశారు. ఎక్కడా కూడా బాంబులు లేవని తేల్చారు. తిరుపతిలో భద్రత విభాగం మరింత అప్రమత్తమైంది. మరోవైపు తిరుపతి రేణిగుంట విమానాశ్రయం లోని స్టార్‌ఎయిర్‌లైన్స్‌కు బాంబు బెదిరింపులు వచ్చాయి. భద్రత విభాగం అప్రమత్తమైంది. ఈ బెదిరింపులపై తిరుపతి అలిపిరి, ఈస్టు పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా ఈ మెయిల్స్‌వచ్చిన ప్రాంతాన్ని కనుగొనే పనిలో తిరుపతి పోలీసులు నిమగ్నమయ్యారు. తిరుపతి ఆధ్యాత్మికనగరం సురక్షితంగా ఉన్నా, నిరంతరం పోలీసులు అప్రమత్తంగానే ఉంటున్నా మరింతగా వారి పనితీరుకు పదునుపెట్టారు.



## వైఎస్సార్సీ అభిమానులకు షర్మిల మూడు పేజీల బహిరంగ లేఖ

**విజయవాడ అక్టోబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి మాజీ సీఎం జగన్‌పై ఆయన సోదరి ఏపీపీసీసీ అధ్యక్షురాలు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు వైఎస్సార్ అభిమానులకు 3 పేజీల బహిరంగ లేఖరాశారు. వైఎస్ అభిమానులకు వాస్తవాలు తెలియజేసే ప్రయత్నంలో భాగంగానే ఈ లేఖ రాసినట్లు పేర్కొన్నారు. అమ్మ వైఎస్ విజయమ్మ, నాన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి గురించి ఒక పుస్తకం రాశారు. అందులోనాన్న గురించి ప్రత్యేకంగా ఒక మాట రాశారు. రాజశేఖర్‌రెడ్డి కి లోకం అంతా ఒకెత్తయితే తన బిడ్డ షర్మిల ఒకెత్తే అని రాశారు. నాన్నకునేనంటే ప్రాణం, నాన్న నన్ను ఎప్పుడూ ఆడపిల్ల కదా అని చిన్న చేసో తక్కువ చేసో చూడలేదు. నాన్న బతికి ఉన్నన్ని రోజులూ ఒకే మాట అనేవారు. నా నలుగురు గ్రాండ్ చిల్డ్రన్ నాకు సమానం. వైఎస్సార్ బతికి ఉండగా స్థాపించిన అన్ని కుటుంబ వ్యాపారాల్లో నలుగురు గ్రాండ్ చిల్డ్రన్‌కూ సమాన వాటా ఉండాలి. రాజశేఖర్ రెడ్డి ఉండగా స్థాపించిన అన్ని వ్యాపారాలు కుటుంబ వ్యాపారాలే. అవి జగన్ మోహన్‌రెడ్డిసొంతం కాదు. ఉన్న అన్ని కుటుంబ వ్యాపారాలకు జగన్ గార్డియన్ మాత్రమే . అన్ని వ్యాపారాలు నలుగురు చిన్న బిడ్డలకు సమానంగా పంచి పెట్టాల్సిన బాధ్యత ఆయనదే. ఇది రాజశేఖర్ రెడ్డి మ్యాండేట్. వైఎస్సార్ ఈ ఉద్దేశం ఆయన బిడ్డలమైన మాకు, ఆయన భార్యకు, కేవీపీ రామచంద్రరావు, వైవీ సుబ్బారెడ్డి విజయ సాయిరెడ్డి సహా సన్నిహితులందరికీ స్పష్టంగా తెలుసు. నాన్న బతికి ఉండగా స్థాపించిన అన్ని వ్యాపారాల్లో సరస్వతి భారతి సిమెంట్స్ , సాక్షి మీడియా క్లాసిక్ రియాలిటీ యలహంక ప్రాపర్టీ ఇలాంటివి ఏమైనా నలుగురు గ్రాండ్ చిల్డ్రన్‌కు సమాన వాటా ఉండాలన్నది వైఎస్‌ఆర్ మ్యాండేట్ అన్నారు.

## సిఐడి కోర్టుకు చేరనున్న కాదంబరి కేసు

**విజయవాడ అక్టోబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** బాలీవుడ్ నాటి కాదంబరీ జెత్వానీ కేసు సీఐడీ కోర్టుకు బదిలీ కానుంది. ఈ కేసు విచారణ బాద్యతను సీఐడీకి ప్రభుత్వం అప్పగించింది. ఇటీవల విజయవాడ పోలీసుల నుంచి కేసు రికార్డులను సీఐడీ అదికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో సీఐడీ అధికారులు ప్రస్తుతం ఈ కేసు విచారణ సాగుతున్న విజయవాడలోని నాలుగో ఏసీజేఎం కోర్టులో మెమో దాకలు చేశారు. కాదంబరీ జెత్వాని కేసు తమకు బదిలీ అయిందని అందులో పేర్కొన్నారు. ఈ విషయాన్ని నాలుగో ఏసీజేఎం కోర్టు న్యాయాధికారి రామ్మోహన్ జిల్లా కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీంతోకేసు దస్త్రాలను నాలుగో ఏసీజేఎం కోర్టు నుంచి సీఐడీ కేసులు విచారించే మూడో ఏసీజేఎం న్యాయస్థానాకి ఈ రోజు అవకాశం ఉంది.

## ప్రభుత్వం పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.రాంభూపాల్

**అనంతపురం, అక్టోబర్ 25 ప్రభాతవార్త బ్యూరో** జిల్లాఓ పత్తి సాగు చేసిన రైతులు గిట్టుబాటు ధర లేక తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని, కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.రాంభూపాల్ డిమాండ్ చేశారు. గత వారం రోజుల క్రితం క్వింటా పత్తి ఎనిమిదిన్నర వేలు ఉండగా ప్రస్తుతం ఆరు, ఆరున్నర వేలకు పడిపోయింది. ప్రభుత్వం రూ.7,250 మద్దతు ధర ప్రకటించినా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో వ్యాపారుల మోసాలు పెరుగుతున్నాయి. పత్తి పంట గిట్టుబాటు కాకపోవడంతో ఈ సంవత్సరం సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గింది. విత్తనాలు, పురుగు మందుల కల్తీ వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి బదులు కంపెనీలకు ప్రభుత్వాలు అండగా నిలుస్తున్నాయన్నారు. పెరిగిన పెట్టుబడి ఖర్చులు పత్తి రైతులను అప్పుల్లో ముంచాయి. ఈ సంవత్సరం సకాలంలో వర్షాలు రాకపోవడంతో పంట దిగుబడి సగానికి పైగా తగ్గింది. అమలు చేయని ప్రభుత్వ మద్దతు ధర ప్రకటన రైతులను దగా చేయడానికేనన్నారు. జిల్లా ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి సిఐఐ (కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా) కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ డిమాండ్ చేశారు.

# కార్తీక మాసం దేదీప్యమానం

## దీపాలు వెలిగించుటకు ప్రత్యేక షెడ్డు



కార్తీక మాసం నదీ హారతుల దృశ్యం(ఫైల్ ఫోటో)

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 25 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసంలో ప్రత్యేక కార్యక్రమాలతో పాటు ఆ నెలలో స్వామి అమ్మవార్ల దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లతో పాటు మహిళల మనోభావాలకు అనుగుణంగా దీపాలు వెలిగించుకొనుటకు మొదటి గోపురం బిక్షాల గాలిగోపురం సమీపంలో ప్రత్యేక షెడ్డును ఏర్పాటు చేయుటకు సన్నాహాలు చేస్తున్నారు. కార్తీకమాసం అమావాస్య రోజు జీవనది స్వర్ణ ముఖి నదిలో 'స్వర్ణమ్మ హారతులు' నిర్వహించుటకు కూడా సన్నాహాలు చేస్తున్నారు. కార్తీక మాసం అంటే శివాలయంలో దీపం వెలిగిస్తే శ్రేష్టం అనే నమ్మకం ముఖ్యంగా మహిళా భక్తుల్లో ఉంది. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం దక్షిణ కాశి శ్రీకాళహస్తీశ్వరాలయం. మిగిలిన నాలుగు లింగాలు తమిళనాడులో ఉండగా ఒకే ఒక లింగం ఆంధ్ర ప్రదేశ్‌లోని శ్రీకాళహస్తిలో ఉంది. కాబట్టి ఇక్కడకు కార్తీక మాసం భక్తులు తండోపతండాలుగా హాజరై తమమొక్కులు తీర్చుకొని శివయ్యను దర్శించుకుంటారు. **ఆకాశదీపంతో ప్రారంభం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసంలో నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించి వేద పండితులు, పౌరోహితులు, అర్చకులు కలసి ధార్మిక కార్యక్రమాలను రూపకల్పన చేసారు. ఈ కార్యక్రమాలకు ఆలయ ఇఓ కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. నవంబర్ 1 కార్తీకమాసం ప్రారంభం రోజు కేదార గౌరీ వ్రతంతో పాటు సాయంత్రం ఆకాశ దీపం ఆవిష్కరణతో కార్యక్రమాలు శ్రీకారం చుడతారు. నవంబర్ 1 నుంచి30 వరకు కార్యక్రమాలను రూపకల్పన చేసారు. నవంబర్ 4న మొదటి సోమ వారం అంబారి ఉత్సవం నిర్వహిస్తారు. 5న నాగుల చవితి, రుద్రపాదాల వద్ద ప్రత్యేక పూజలు ఏర్పాటు. 7న స్కందషష్టి, రాత్రి చెంగల్వ రాయస్వామిని నెమలి వాహన సేవ 8న కార్తీక శుక్రవారం ఉదయం అంబారి ఉత్సవం, 11న సోమవారం రాత్రి అంబారి ఉత్సవం 15న రాత్రి స్వామి అమ్మవార్ల ఊంజల్‌సేవ 18న రాత్రి అంబారి ఉత్సవాన్ని నిర్వహించుటకు తీర్మానించారు. 20నుంచి 29 వరకు స్వామి అమ్మవార్లకు లక్ష బిల్వార్చన, లక్ష కుంకుమార్చన 25న రాత్రి అం బారి ఉత్సవం, 30న అష్టోత్తర కలశాభిషేకం ఉచ్చికాలంలో స్వర్ణముఖినదిలో బిల్వం కుంకుమలు నిజమజ్జనం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 12న బాలదీపం(భరణిదీపం) 13న చొక్కాణి ఉత్సవం నిర్వహించుటకు తీర్మానించారు.

**దీపాల వెలిగింపుకు ప్రత్యేక ఏర్పాట్లు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసంలో నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా శివాలయంలో దీపాలు వెలిగించటం శ్రేష్టమనే నమ్మకం ఉంది. అయితే కొన్ని సంవత్సరాల క్రితం దీపాలను ఆలయం లోపల వెలిగించే వారు. కొంత కాలం కోటమండపం వద్ద పరిమితం చేసారు.

తరువాత నాలుగు గోపురాల మధ్య వెలిగించుటకు గాను బిక్షాల గాలిగోపురం, రంగుల గోపురం మధ్య ప్రత్యేక షెడ్డును ఏర్పాటు చేసి ఇక్కడ అవకాశం కల్పించారు. ఈ మేరకు ఒక వేళ వర్షం వచ్చినా ఇబ్బంది లేకుండా దీపాలు వెలిగించుకొనుటకు ప్రత్యేక షెడ్డును ఏర్పాటు చేయాలని ఇఓ ఆజాద్ ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. ఈ మేరకు ఇంజనీరింగ్ శాఖ ఏర్పాట్లు చేస్తున్నారు.

# తిరుమల సమాచారం

## టిటిడి ఉద్యోగుల బ్యాంకు ఎన్నికలు



**తిరుమల,అక్టోబర్ 25ప్రభాత వార్తప్రతినిధి:** టిటిడి ఉద్యోగుల బ్యాంకు ఎన్నికలకు ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని, అవసర మైన చర్యలు తీసుకోవాలని టిటిడి జెఇఒ గౌతమి ఆదేశించారు. ఉద్యోగులు తిరుపతి లోని ఎస్వీ హైస్కూల్, ఎస్‌జిఎస్ హైస్కూల్, ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. 28వతేదీ సోమవారం ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు ఓటు హక్కు వినియోగించుకోవచ్చని చెప్పారు.

## వెంకన్నకు మొక్కులు చెల్లించుకున్నా :నందమూరి రామకృష్ణ



**తిరుమల,అక్టోబర్ 25ప్రభాత వార్తప్రతి నిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంక టేశ్వరస్వామికి మొక్కులు తీర్చు కున్నానని, నా మనసు ఆనందంగా ఉందని సినీనటుడు నందమూరి రామకృష్ణ తెలిపారు. శుక్రవారం వేకువజామున శ్రీవారి అబిషేకసేవలో పాల్గొన్నారు. ఆయనకు టిటిడి అధికారులు స్వాగతం పలికి స్వామి వారి అభిషేకసేవ దర్శనం చేయించారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలిచి ప్రభుత్వం ఏర్పాటుచేయాలని, ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు రావాలని కోరుతూ మొక్కుకున్న మొక్కు తీర్చుకోవడం జరిగిందన్నారు.

## తిరుమలలో శారదాపీఠం మఠం భవనాలకు అనుమతులు రద్దు

### - నిర్మాణాలను కూల్చేసేందుకు టిటిడి చర్యలు



**తిరుమల,అక్టోబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచప్రసిద్ధిగాంచిన తిరుమలపుణ్య క్షేత్రంలో తిరుమల తిరుపతిదేవస్థానంకు సంబంధించిన భూములు, స్థలాలు మాత్రమే ఉన్నాయి. ఈ స్థలాల్లో కొందరు ప్రజాప్రతినిధులు, అధికారంలో ఉండే ప్రభుత్వాలు తమతమ పబ్బంగడుపు కునేందుకు స్వామీజీలకు గౌరవం, భక్తిపేరుతో మఠాలు నిర్మించేందుకు అనుమతిలిచ్చారు. ఇలా తిరుమలలో గోగర్భమ్‌డ్యామ్ పరిసరాల్లో పలు రకాల మఠాలు తమతమ భవనాలను నిర్మించుకుని వ్యాపారాలు సాగిస్తున్నాయి. గత ఐదేళ్ళలో రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం పెద్దలు, అప్పటి టిటిడి పాలకమండళ్ళు ఏకంగా విశాఖశారదాపీఠంకు చెందిన మఠానికి అదనంగా స్థలాలు కేటాయించింది. అంతేగాక బహుళఅంస్థుల భవనాలను నిర్మించుకునేందుకు కూడా టిటిడి అంగీకరించింది. ఇప్పుడు రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో టిటిడి గత పాలకమండలి తీసుకున్న తప్పిదాల నిర్ణయాలను, మఠంకు స్థలం కేటాయింపులను తప్పుపట్టింది. ఈ భవనాలను నిర్మించిన స్థలాలను తిరిగి టిటిడి స్వాధీనం చేసుకునేందుకు చర్యలు చేపట్టింది. ఇప్పటికే ఈ శారదామఠంకు కేటాయించిన స్థలాల ఉత్తర్వులు రద్దుచేసింది. ఈ నేపథ్యంలో శుక్రవారం తిరుపతికి చెందిన జనసేన ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్, అనుచరులు రాజారెడ్డి, హరి, మనోజ్, కిశోర్ తదితరులు మఠం వద్దకు చేరుకుని దేవుని స్థలాన్ని దారాదత్తం చేయడాన్ని నిరసించారు. దీంతో టిటిడి అధికారులు కూడా కదిలారు. ఏకంగా ఆ భవనాలను కూల్చివేసేందుకు సిద్ధమయ్యారు.

# పంచాయతీల సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు: డివిజన్‌ల వారీగా శిక్షణలు

## శ్రీకాళహస్తి ఇటిసి కేంద్రంలో శిక్షణలు: ప్రిన్సిపల్ నాగపద్మజ



ఇటిసి శిక్షణ కేంద్రంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ నాగపద్మజ తదితరులు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 25 ప్రభాతవార్త** రాష్ట్రంలోని పంచాయతీల్లో సమగ్రాభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలను రూపొందించుకొని వచ్చిన నిధులతో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి ఎలా చేపట్టాలనే అంశానికి సంబంధించి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ఆయా డివిజన్ అధికారులకు శిక్షణా కార్యక్రమాలను శ్రీకాళహస్తి ఇటిసి కేంద్రంలో నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణలు ప్రారంభమయ్యాయి. నాలుగు జిల్లాలకు రెండేసి రోజుల చొప్పున శిక్షణ ఇవ్వటానికి ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. ఈటిసి కేంద్రం ప్రిన్సిపల్ నాగపద్మజ సారధ్యంలో శిక్షణా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వం, ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ఈటిసి కేంద్రంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన ఉన్నత స్థాయి అధికారులకు అభివృద్ధి ప్రణాళికలను రూపొందించుటకు సంబంధించి ఇక్కడ శిక్షణ ఇవ్వబడుతుందని ప్రిన్సిపల్ నాగపద్మజ వివరించారు. మొదట డివిజన్ స్థాయి అధికారులకు శిక్షణ ఇవ్వబడుతుందని తరువాత క్షేత్ర స్థాయిలో శిక్షణ ఇచ్చి సమగ్ర ప్రణాళికలు రూపకల్పనే చేస్తామన్నారు. వచ్చిన ఆర్థిక వనరులు ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులను ఏ ప్రాతిపదికన కేటాయించాలనే అంశంపై ప్రత్యేక శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. గ్రామస్థాయిలో చేపట్టాల్సిన పనులను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పనులు చేపట్టుటకు సంబంధించి తీసుకో వాల్సిన నిర్ణయాలను ఈ శిక్షణ లో చెప్ప బడుతుందన్నారు. ఇటీవల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'గ్రామాల అభివృద్ధికి 'ప్రత్యేక పథకాలు, నిధులు అందిస్తున్నారని వాటిని వినియోగించి గ్రామాల రూపు రేఖలను మార్చాలని, గ్రామాల అభివృద్ధియే దేశాభివృద్ధి అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భావిస్తున్నాయని ఈ నేపథ్యంలో ఈ శిక్షణలు అని ఆమె వివరించారు. ప్రస్తుతం తొలివిడతలో సత్య సాయి, కర్నూలు, అనంతపురం జిల్లాల ఉన్నతాధికారులకు శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. రెండో దశలో కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరుజిల్లా ఉన్నత స్థాయి అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా స్థాయిలో జడ్పి సిఇఓ, డిపిఓ, డిఆర్డిఏ, పిడి, డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు, జిల్లా స్థాయిలో నలుగురు ఎంపిడిఓలు, నలుగురుడిపిఎల్‌ఓలు నలుగురు గ్రామ కార్యదర్శులకు పంచాయతీల సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనపై శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. రీజినల్ స్థాయి అధికారులు మలి దశలో జిల్లా, మండల, పంచాయతీస్థాయి అధికారులకు శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. కార్యక్రమంలో ఈటిసిప్రిన్సిపల్ నాగపద్మజ, వైస్ ప్రిన్సిపల్ విద్యారమ, ఎపిఎస్‌ఐఆర్‌డి జాయింట్ డైరెక్టర్ రమేష్, కడప సిఈవో ఓబులమ్మ, డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్‌లు సత్యసాయి, నంద్యాల జిల్లాలకు చెందిన సిబ్బందితో పాటు ఈటిసి సిబ్బంది సాయి హాజరయ్యారు.

## క్రీడల మంత్రి రాంప్రసాద్‌ని మర్యాదపూర్వకంగా కలుసుకున్న ఆర్టీసి నూతన ఇడిఇ



**విజయవాడ అక్టోబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ ఆర్టీసీ ప్రధాన కార్యాలయానికి బదిలీలలో భాగంగా బాద్యతలు చేపట్టిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇంజనీరింగ్ చెంగల్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆపరేషన్స్ అప్పల రాజు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని విజయవాడలోని విడిది కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి వారిని అభినందించారు. రాష్ట్రంలో మంచి బలీయమైన కార్మిక వ్యవస్థ ఆర్టీసీ ఉందని, సంస్థను ఆర్థికంగా పరిపుష్టం చేయాలని ఆదేశించారు. ప్రయాణీకుల అవసరాలకు అనుగుణంగా నూతన సర్వీసులు ఏర్పాటు చేయాలన్నారు. బస్సుల సర్వీసు కండీషన్‌పై దృష్టి ఉంచాలన్నారు. వీటితో పాటు మనం ప్రయాణీకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా మౌలిక వసతులు కల్పించాలన్నారు. ప్రయాణీకుల అవసరతను గుర్తించి బస్సు సర్వీసులు పెంచడమే కాకుండా, కొత్త రూట్లుల్లో నడపాలన్నారు. గత ప్రభుత్వ విధానాలు కొన్ని ఆర్టీసీ దెబ్బదీసాయన్నారు. ఆర్టీసీని లాభాల బాటలో ముందుకు నడపాలన్నారు.

## తెలుగు రాష్ట్రాల రైల్వే విద్యుత్ ప్రధానాధికారిగా బిఎం మీనా

**గుంతకల్లు రైల్వే,అక్టోబరు 25,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల దక్షిణ మధ్య రైల్వే జోనల్ విద్యుత్ ప్రధాన ఉన్నతాధికారిగా బ్రిజ్‌మో హన్ మీనాను నియమిస్తూ రైల్వే బోర్డ ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం పిసిఇఇగా పనిచేస్తున్న పిడి మిశ్రా ఈ నెలాఖరులో పదవీ విరమణ చేయనున్నారు. దీంతో రైళ్ల నిర్వహణలో ,విద్యుత్ రైలు మార్గాల నిర్మాణంలో, విద్యుదీకరణ లో కీలకమైన ప్రధాన పాత్ర పోషించే ప్రిన్సిపల్ చీఫ్ ఎలక్ట్రికల్ సర్వీసెస్ ఇంజనీర్ (సిఇఎస్ఇ)గా పనిచేస్తున్న 1989వ బ్యాచ్ ఐఆర్‌ఎస్ఇఇ అధికారి బ్రిజ్ మోహన్ మీనాను దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్‌గా నియమించారు.

# భవిష్యత్తు కాంగ్రెస్‌పార్టీదే

### - నవంబర్ 7న ఛలో విజయవాడ
### - పిసిసి ప్రధానకార్యదర్శి సుధాకర్‌రెడ్డి

**తిరుపతి,అక్టోబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో రానున్న రోజుల్లో కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం ఏర్పాటుకానుందని, ప్రజలందరూ కాంగ్రెస పార్టీవైపు మొగ్గుచూపుతున్నారని పిసిసి ప్రధాన కార్యదర్శి, తిరుపతి జిల్లా అధ్యక్షుడు ఈద సుధాకర్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. నవంబర్ 7వతేదీ విజయవాడలో పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పార్టీనాయకు లు, కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారన్నారు. ఈ సమావేశంలో తిరుపతి జిల్లా నుండి ప్రతి ఒక్కరూ కదలిరావాలన్నారు. శుక్రవారం తిరుపతిలోని యూత్‌హాస్టల్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకు లు, కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేర చిట్టిబాబు, నెల్లూరుజిల్లా అధ్యక్షుడు మాంగాటి గోపాల్‌రెడ్డి, ఏఐసిసి బిసి సెల్‌కో ఆర్డినేటర్ కంభంపాటి మురళీకృష్ణ, మాజీ అధ్యక్షుడు గోపీగౌడ్, ఎస్సీసెల్ మాజీ అధ్యక్షుడు చిత్తూరు శివశంకర్, డిసిసి ప్రధాన కార్యదర్శి లోకేశ్, జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షుడు కలందర పాల్గొన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పాలనపై విమర్శలు చేశారు.

## సారా బట్టీలపై దాడులు! - 800 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** మండలంలోని మెట్టు చింతలో సారా బట్టీలపై శుక్రవారం ఎక్సైజ్ సిబ్బంది దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సారా తయారీకి ఉంచిన 800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. సారా తయారీకి ఉపయోగించిన సామాగ్రిని ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసు న్నట్లుల ప్రత్తిపాడు ఎక్సైజ్ సిఐ పి.శివప్రసాద్ తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై పి.వంశీరామ్, మరియు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

VIJAYAWADA MUNICIPAL CORPORATION

**'E' Procurement Notice No.26/VMC/CDB/2024-25, Dt.25-10-2024**

RCC Drain, Compound wall, Lighting and C.C Cameras, white Kerosene, BTI Powder, Engaging of tractors with truck, VAN (Total 18 works)-Est. Amount.374.74 Lakhs.

All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of

Further details and any corrigendum can be seen@www.tender.apeprocurement.gov.in.

S/d-
For COMMISSIONER

भारत सरकार
कारपोरेट कार्य मंत्रालय
त्वरित कॉर्पोरेट समापन प्रसंस्करण केंद्र (सी-पेस),
आई.आई.सी.ए. बिल्डिंग, 7वी मंज़िल,
प्लाट P-6,7,8, से.-5, आई.एम.टी. मानेसर, गुडगाँव,
हरियाणा - 122050.
Email: roc.cpace@mca.gov.in

భారత ప్రభుత్వం
కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ
సెంటర్ ఫర్ ప్రాసెసింగ్ యాక్సిలరేటెడ్ కార్పొరేట్ ఎగ్జిట్ (C-PACE)
IICA బిల్డింగ్, 7వ అంతస్తు, ప్లాట్ P-6,7,8, సెక్టార్-5, IMT మనేసార్, గుర్‌గావ్, హర్యానా-122050
ఇ-మెయిల్: roc.cpace@mca.gov.in

**ఫారం నం. STK-6**
**బహిరంగ ప్రకటన**

(2013, కంపెనీల చట్టం యొక్క సెక్షన్ 248 యొక్క ఉప సెక్షన్ (4) మరియు ఉప సెక్షన్ (2)కు అనుసరించి మరియు కంపెనీల యొక్క నిబంధన 7 (కంపెనీల యొక్క రిజిస్టర్ నుండి కంపెనీల యొక్క పేర్లు తొలగింపు) నిబంధనలు, 2016)

బహిరంగ ప్రకటన: ROC/C-PACE/STK-2/248(2)/2024-25/906 తేది :- 10.09.2024

రిఫరెన్స్ :

1) కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 248 క్రింద ఆంధ్రప్రదేశ్‌లోని కంపెనీలు (5) యొక్క పేర్లు తొలగింపు లేదా కొట్టివేయడం విషయంలో. వాటికి సంబంధించి:

| క్ర.సం. | ఐటమ్ పని | CIN | కంపెనీ పేరు |
|---|---|---|---|
| 1 | AA9779122 | U05004AP2018PTC109544 | PSPK మెరైన్ ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 2 | AA9775457 | U45202AP2019PTC111440 | LOG డిజైన్ స్టూడియో ప్రైవేట్ లిమిటెడ్ |
| 3 | AA9885213 | U70102AP1995PTC021234 | శ్రీ & శాంతి అవెన్యూస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 4 | AA9812997 | U72900AP2006PTC050534 | అంజూర్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 5 | AA9620885 | U85110AP1997PTC028529 | మదనపల్లె హాస్పిటల్స్ ప్రైవేట్ లిమిటెడ్ |

2) పైన పేర్కొనబడిన కంపెనీల నుండి కంపెనీల యొక్క రిజిస్ట్రార్‌కు కంపెనీల చట్టం 2013 యొక్క 248(2) సెక్షన్ క్రింద కంపెనీల యొక్క రిజిస్టర్ నుండి వారి పేరు(లు) తొలగించడానికి దరఖాస్తులు అందాయని ఇందుమూలముగా ప్రకటన ఇవ్వడమైనది. వారి కంపెనీ ఇన్‌కార్పొరేషన్ తర్వాత ఒక సంవత్సరంలోపుగా వ్యాపారం ప్రారంభించడంలో విఫలమైన కారణం కానీ లేదా ముందు వెనువెంట వచ్చే రెండు ఆర్థిక సంవత్సరాల కాలానికి ఎటువంటి వ్యాపారం లేదా నిర్వహణ నిర్వర్తించకపోవడం కారణం కానీ, మరియు అటువంటి కాలంలో నిద్రాణమైన కంపెనీ స్థితి పొందడానికి కారణంగా కానీ కంపెనీల చట్టం 2013 యొక్క 455 సెక్షన్ క్రింద ఎటువంటి దరఖాస్తు(లు) పెట్టకపోవడం కారణంగా కానీ లేదా కంపెనీ(లు) నిద్రాణ కంపెనీ/చందాదారులుగా నిద్రాణ స్థితి పొంది మెమొరాండంకు కంపెనీ ఇన్‌కార్పొరేషన్ సమయంలో చెల్లించవలసిన చందా చెల్లించకపోవడం వలన కారణంగా కానీ మరియు దాని ప్రభావం కలిగించే డిక్లరేషన్ ఇన్‌కార్పొరేషన్ నుండి ఒక వంద మరియు ఎనభై రోజులలోపుగా ఫైల్ చేయకపోవడం వలన కానీ సెక్షన్ 10A/యొక్క సబ్ సెక్షన్ (1) క్రింద ఎటువంటి వ్యాపారం లేదా నిర్వహణ నిర్వర్తించకపోవడం వలన గానీ, సెక్షన్ 12 యొక్క సబ్ సెక్షన్ (9) క్రింద భౌతికంగా తనిఖీ తెలిపిన ప్రకారం ఎటువంటి వ్యాపారం లేదా నిర్వహణ చేయకపోవడం వలన కానీ, వారికి దాని/వారి కంపెనీలుగా రిజిస్ట్రేషన్ కొనసాగింపునకు ఒక కోర్కెలేదని మరియు తొలగింపు/కొట్టివేయడానికి అర్థించారని ఇందుమూలముగా ప్రకటించడమైనది.

3) ఆ ప్రకారం, కంపెనీల యొక్క రిజిస్ట్రార్ పైన పేర్కొన్న కంపెనీల పేర్లు, కంపెనీల రిజిస్టర్ నుండి తొలగించుట లేదా కొట్టివేయడం ప్రతిపాదిస్తున్నారు.

4) కంపెనీల రిజిస్టర్ నుండి కంపెనీల పేర్లు తొలగింపు లేదా కొట్టివేయడం ప్రతిపాదనపై ఏ వ్యక్తికైనా అభ్యంతరం ఉంటే అతడు లేదా ఆమె అభ్యంతరాన్ని ఈ ప్రకటన ప్రచురింపబడిన తేదీ నుండి ముప్పై రోజులలోగా పైన పేర్కొనబడిన కార్యాలయం చిరునామాకు పంపవచ్చును.

ఇర్ఫాన్ టిర్కే
అసిస్టెంట్ రిజిస్ట్రార్
సెంటర్ ఫర్ ప్రాసెసింగ్ యాక్సిలరేటెడ్ కార్పొరేట్ ఎగ్జిట్

CBC 07123/11/0453/2425

వార్త

విద్యకు మించిన శక్తివంతమైనదేదీ లేదు, అందుకే విద్యావంతుడు అజేయుడు.

-మాక్సింగోర్కీ

# ప్రాణాలు తీస్తున్న చదువులు!

పవిత్రమైన విద్య వ్యాపారంగా రూపాంతరం చెందిన తర్వాత పరిస్థితులు వికటించి భావి భారత పౌరులుగా ఎదిగి ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉన్న విద్యార్థులజీవితాల్లో అంధకారం అల్లుకొని అర్థాంతరంగా బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఇవి రానురాను పెరిగిపోతుండడం అందరిలోనూ ఆందోళన కలిగిస్తున్నది. విద్యార్థి దశలోనే అర్థాంతరంగా తనువుచాలిస్తున్న భావిభారత పౌరులను చూసి భారతావని నివ్వెరపోతున్నది. తల్లిదండ్రుల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చి కుటుంబంలో కాంతులు వెదజల్లే దీపాల్లాంటివారు భవిష్యత్తులో దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాల్సిన దివ్వెలు అర్థాంతరంగా ఆకస్మికంగా వాడిపోతున్నాయి. కని, పెంచిన వారి ఆశలను చిదిమేస్తూ కుటుంబాల్లో అంధకారాన్ని నింపుతూ కనుమరుగవుతున్న ఈ విద్యాదీపాల వెనుక ఎన్నోకారణాలు పైకి కన్పిస్తున్నా ఒత్తిడి తట్టుకోలేకపోవడమే ప్రధాన కారణమనేది కాదనలేని వాస్తవం. కొన్నిసందర్భాల్లో ఆ గర్భశోకాన్ని భరించలేక అనారోగ్యం పాలై తనువు చాలిస్తుంటే మరికొందరు తల్లిదండ్రులు బలవంతపు చావులకు కూడా వెనుకాడడం లేదు. దేశవ్యాప్తంగా విద్యార్థుల బలవంతపు మరణాలు పెరిగిపోతుండడం పట్ల మన ప్రధాని నరేంద్రమోడీ ఆవేదన వ్యక్తం చేయడమే కాదు, ఒత్తిడిని తట్టుకునేందుకు ఏకంగా 'ఎగ్జామ్స్ వారియర్స్' అనే పుస్తకాన్నేరాశారు. మార్కుల కన్నా తమకు సహజంగా ఉండే నైపుణ్యాలపై దృష్టి సారించాలని ఆ పుస్తకంలో విశ్లేషించారు. ఈ ఆత్మహత్యల్లో తమిళనాడు, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, వెస్ట్ బెంగాల్, తదితర రాష్ట్రాలు ముందున్నాయి. అన్నింటి కంటే ముఖ్యంగా శిక్షణాసంస్థల కేంద్రంగా పేరుగాంచిన రాజస్థాన్‌లోని 'కోటా'లో యేటా దాదాపు లక్షాతొంభైవేల మందికిపైగా విద్యార్థులు చేరుతున్నారు. అక్కడ ప్రతియేడాది పదులసంఖ్యలో బలవన్మరణాలు జరుగుతున్నాయి. ఈయేడాది ఇప్పటికే దాదాపు ఇరవై మందివరకు మెరికల్లాంటి విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. గత యేడేళ్లలో దాదాపు పన్నెండువేల మందికిపైగా విద్యార్థులు దేశవ్యాప్తంగా మరణాలకు పాల్పడినట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. పోని పది, ఇంటర్ పరీక్షల్లో మంచి మార్కులతో పాసై ర్యాంకులు సంపాదించి ప్రతిష్టాకరమైన ఐఐటిల్లో సీటు వచ్చిందని ఆనందంగా చేరుతున్న విద్యార్థులు కూడా ఆ తర్వాత అర్థాంతరంగా తనువు చాలిస్తున్నారు. దేశంలో 2018 నుంచి 2023 వరకు ఐఐటిల్లో చదువుతున్న మెరికల్లాంటి ముప్పైమూడుమంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈ బలవంతపు చావులకు కారణాలెన్నో ఉన్నాయి. కారకులు ఎందరో ఉన్నారు. ప్రాచీనభారత విద్యావిధానంలో కళలకు చక్కటి స్థానం ఉండేది. ఆచరణాత్మక పరీక్షా విధానాలు అవలంబించేవారు. నలంద, తక్షశిల, తదితర విశ్వవిద్యాలయాల్లో పరీక్షల్లో పాల్గొనేందుకు విదేశాల నుంచి విద్యార్థులు వచ్చేవారు. అప్పట్లో తరగతిగదుల్లో తక్కువగా బోధించేవారు. కానీ స్వాతంత్య్రం వచ్చిన అనంతరం పరిస్థితులు మారిపోయాయి. ప్రైవేట్ విద్యపై ఆధారపడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. దీనికితోడు పిల్లల చదువులకై తల్లిదండ్రుల ఆరాటం, ఆసక్తి, ఆతృత అంతకంతకు పెరిగివారిని చదివించుకోవడం ఒక్కటే వారి జీవితలక్ష్యంగా మారింది. పిల్లల చదువుల కోసం కడుపుచేత పట్టుకొని పట్టణాలకు, నగరాలకు వలస వచ్చి చిన్నచితక ఉపాధితో జీవనం సాగిస్తున్నారు. మరోకపక్క ఇంజినీరింగ్, ఐఐటి, మెడికల్ వంటి ఉన్నతవిద్యను అభ్యసిస్తేనే పిల్లలకు వెంటనే ఉద్యోగాలు దొరకడమో, లేక విదేశాల్లో సౌకర్యవంతమైన జీవనోపాధి లభించడమో చూస్తున్న తల్లిదండ్రులు తమ పిల్లలకు కూడా అలాంటి సుస్థిర జీవన సుఖాన్ని అందించాలనే ఆరాటంలో పడుతున్న వ్యయప్రయాసలు అన్నీఇన్నీ కావు. ఈ బలహీనతలను సొమ్ము చేసుకోవడానికి కొన్ని ప్రైవేట్ కాలేజీలు వ్యవహరిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తున్నది. ఇంటర్ విద్య ఐదు లక్షల నుండి పది లక్షల వరకు చేరుకున్నది. ఈయేడాది మరింత పెరిగిందని చెప్పున్నారు. ఫీజులపై నియంత్రణ చేస్తున్నట్లు అధికారగణం ప్రకటిస్తున్నదే తప్ప ఆచరణకు వచ్చేసరికి కాగితాల వరకే పరిమితమవుతున్నది. అటు తల్లిదండ్రులపై ఫీజులభారం ఇటు పిల్లలపై చదువుల ఒత్తిడి ఊహించని రీతిలో పెరుగుతుందని చెప్పొచ్చు. ఆట పాటలు లేవు. మరో ధ్యాస, వ్యాపకానికి అవకాశం లేకుండా చదువు ఒక్కటే ఏకైక లక్ష్యంగా రాత్రింబవళ్లు వారిపై ఒత్తిడిపెంచి చదివిస్తున్నారు. మానసిక ఒత్తిడితోపాటు అశాంతి భరించలేక అటు తల్లిదండ్రులను ఒప్పించలేక చదివే చదువులు అర్థంకాక, తమలోతాము నలిగి నలిగి విపరీతమైన టెన్షన్‌కు గురై మరో మార్గం కానరాక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కొన్నిసందర్భాల్లో తాము ఎందుకు ఆత్మహత్యలకు పాల్పడాల్సి వచ్చిందో స్పష్టంగా లేఖలురాసి చనువు చాలిస్తున్నారు. ప్రధానంగా తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి లక్షలాది రూపాయలు తల్లిదండ్రులు తమ భవిష్యత్తు కోసం ఫీజుల రూపంలో చెల్లించడంతోపాటు వారు తీసుకుంటున్న శ్రద్ధాశక్తులన్నీ గమనిస్తూ వారు ఆశించిన మేరకు తాముచదవలేకపోవడం, చదివినా మనసుకెక్కకపోవడంతో మానసిక సంఘర్షణకు గురై అటు తల్లిదండ్రులకు తాము ఎదుర్కొంటున్న వాస్తవపరిస్థితులు చెప్పి ఒప్పించలేక ఇటు బోధన చేసిన అధ్యాపకులతో మనసువిప్పితమ బాధలు వివరించలేక, ఒత్తిడిని తట్టుకోలేక తనువు చాలిస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఒత్తిడిలేని విద్యావిధానానికి రూపకల్పన దిశగా మేధావులు అడుగులు వేయాలి. ఏ కోణంలో చూసినా చదువుల పేరుతో లేత మనసులను బలిపీఠం ఎక్కించడం ఏమాత్రం సమంజసంకాదు.

చాలా మంది లోభులవడం వల్ల ఎందరో ఆకలితో అలమటిస్తున్నారు. ఇతరులతో పంచుకోవడం ఎలాగో తెలుసుకుంటే సమస్య ఉండదు.



ఐ.జాన్సన్

చేయకూడని పనులు చేసినందు వల్ల మనిషి ఏ విధంగా చెడుతాడో, చేయవలసిన పనులు చేయకపోయినా అలాగే చెడుతాడు.



జి.ముర్రే

## ప్రజావాక్కు



### అక్రమ నిర్మాణాల విషయంలో అలసత్వం తగదు!

వైకాపా నేత విజయసాయిరెడ్డి కుమార్తె సీఆర్‌జెడ్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన కట్టడాలను కూల్చివేయాలని, కూల్చివేత ఖర్చులను నిర్మాణదారుని నుంచి రాబట్టాలని రాష్ట్ర హైకోర్టు నెలరోజులక్రితం జివిఎంసి అధికారులను ఆదేశించింది. తాజాగా ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేశారా, తదుపరి చర్యలు ఏమి తీసుకున్నారో చెప్పాలని కోర్టు కోరడం జరిగింది. కోర్టు ఆదేశాలను పరిగణనలోకి తీసుకుని, రాష్ట్రప్రభుత్వం రాష్ట్రంలో ఎక్కడైనా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరిగితే కూల్చివేయడమే కాకుండా, కూల్చివేత ఖర్చు, కోర్టు ఖర్చులు రాబ్టడం, ఆపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి. అక్రమ నిర్మాణాలపై అలసత్వం వహించిన బాధ్యులైన అధికారుల మీద కూడా చర్యలు తీసుకోవాలి. కోర్టు ఆదేశాలు ఇచ్చేవరకు పాలకులు ఉపేక్ష వహించడం కూడా తప్పిదమే అవుతుంది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పెచ్చులూడుతున్న యం.జియం ఆస్పత్రి

ఉత్తర తెలంగాణ జిల్లాలోనే పెద్ద ఆస్పత్రిగా పేరు తెచ్చుకున్న వరంగల్‌లోని మహాత్మాగాంధీ మెమోరియల్ ఆస్పత్రిలోని వివిధ విభాగాల గదులు పెచ్చులు ఊడి స్లాబ్ల నుండి సలాకలు బయటకు రావడం వల్ల వివిధ ప్రాంతాల నుండి వచ్చే రోగులు, సహాయకులు, డాక్టర్లు, సిబ్బంది ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ఉంటున్నారు. తాజాగా ఆంకాలజీ విభాగంలో ఒకేసారి పెచ్చులు ఊడి పెద్ద ప్రమాదం తప్పింది. ఉత్తర తెలంగాణకు తల మానికమైన యం.జి.యం ఆస్పత్రిలో శిధిలావస్థలో ఉన్న గదులను మరమ్మత్తు చేయాలని రోగుల భయం పోగొట్టాలి.

- కామిడి సతీష్‌రెడ్డి, జయశంకర్, భూపాలపల్లిజిల్లా

### రిజిస్ట్రేషన్ కార్యాలయంలో మార్పులు

ఎపిలో రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో రాచరికపు పోకడల రద్దుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రజలకు చేరువగా పరిపాలన ఉండాలన్న సిఎం ఆకాంక్ష మేరకు ప్రభుత్వానికి ఆదాయ వనరుగా ఉన్న స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో రిజిస్ట్రార్, సబ్‌రిజిస్ట్రార్‌లకు ప్రత్యేకంగా ఉండేఎత్తైన పోడియం, చుట్టూఉండే ఎర్రనివస్త్రం తొలగిస్తున్నారు. ఇక వారి కుర్చీ సాధారణ అధికారి తరహాలోనే ఉంటుంది.

-సి. చంద్రశేఖర్, నల్గొండ

### అభివృద్ధి బాటలో ఆంధ్రప్రదేశ్

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో మరల శంకుస్థాపనలు చేయడం మంచిదే. కానీ గతంలో లాగా ఆచరణ సాధ్యంకానీ, సుదీర్ఘ కాలంపట్టే నిర్మాణాలు చేపట్టి, తరువాత వచ్చే పాలకులు, వాటిని ఆపి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసే విధంగా కాకుండా, త్వరతిగతిన పూర్తిఅయ్యేటట్లు చూడవలసిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వం మీద ఉన్నది. అలాగే రాజధానిప్రాంతంలో ఆ రాష్ట్ర ప్రజలకు సంబంధించిన ప్రధానమైన వనరులు ఉండాలి. ముఖ్యంగా వైద్యం కోసం పక్క రాష్ట్రాలకు వెళ్లకుండా, ఆ రాష్ట్ర రాజధానిలోని ఎలాంటి వ్యాధులు వచ్చినప్పటికీ, చికిత్సలు చేసే వైద్యశాలలు ఉండాలి. అలాగే ఆ రాష్ట్ర ప్రజలు చదువుకునే ఉపాధి, ఉద్యోగ కల్పనకు లభ్యమయ్యే చదువులకు సంబంధించిన కళాశాలలు ఉండాలి. ఏ ప్రాంతం నుంచి వెళ్లినా సురక్షితమైనరహదారులుండేలా ప్రభుత్వాలుఏర్పాటు చేయాలి.

-తరిగోపుల నారాయణస్వామి, రామాపురం, అనంతపురం

### పత్రికలపై అక్కసు తగదు!

కుటుంబంలో ఆస్తుల పంపకంలో వచ్చిన తగవులతో కోర్టుకెక్కిన పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్, అదే వార్తను పత్రికలు ప్రచురిస్తే మీఇంట్లో గొడవలు లేవాఅంటూ ఆక్రోశం వెళ్లగక్కడం హాస్యాస్పదంగా ఉంది. జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్ష హోదా నుంచి ప్రతివిషయానికి కోర్టుకి పోతారు. తాజాగా తల్లీ, చెల్లిని కోర్టుకిఈడ్చారు. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని అక్రమంగా ఆస్తులు కూడబెట్టినట్లు సిబిఐ అభియోగాలు నమోదు చేసి దశాబ్దకాలందాటిపోయింది. అదే ఆస్తుల పంపకాలపై కుటుంబ సభ్యుల మధ్య వచ్చిన తగవువివరాలు పత్రికలు ప్రచురించకుండా ఎలా ఉంటాయి. ఇతర పత్రికలు వాస్తవాలు కూడా ప్రచురించకూడదా? అధికారం పోయినా ఆలోచనలు మారలేదు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ప్రమాణాలు పాటించని షాపులు

మధుమేహ రోగులకు వాడే ఇన్సులిన్, ఇతర రోగాలకు వాడే ప్రాణాధార ఇంజక్షన్లను మందుల దుకాణాల నిర్దిష్ట శీతల వాతావరణంలో భద్రపరచాల్సి ఉంటుంది. అప్పుడే వాటి పని తీరు సమర్థవంతంగా ఉంటుంది. కానీ ప్రముఖ మందుల దుకాణాలు సైతం ఈ ప్రమాణాలను సరిగ్గా పాటించడం లేదు. సంబంధిత అధికారులు విరివిగా తనిఖీలు చేపట్టి ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఉంది.

-ఎం.ముత్యంరెడ్డి, అందెగ్రామం, సిద్దిపేటజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# 'మత్తు'పై ఆరాటమే కాని పోరాటమేది?

*ప్రధానంగా అత్యంత లాభదాయకం కావడం వల్ల ప్రపంచవ్యాప్తంగా పెద్ద పెద్ద నేరముఠాలు మాదకద్రవ్యాల ఉత్పత్తి, రవాణాను వ్యాపారంగా మార్చు కున్నాయి. మత్తు ముఠాలు సొంతంగా ఒక పెద్ద నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నట్లు కూడా చెప్తున్నారు. మారుమూల ప్రాంతాలకు రవాణా చేయగలిగిన రకరకాల మార్గాలను ఏర్పర్చుకున్నారు. లాటిన్ అమెరికాలో తయారవుతున్న మత్తుమందులు ప్రపంచ నలుమూలలకు విస్తరించడంతోపాటు రసాయనాలు తయారుచేసే యాంఫెటమైన్ టైప్ సిస్టమ్ లెన్స్ ఎక్కడికక్కడ తయారవుతున్నాయి. భారత దేశంలో ఈతరహా మత్తుమందులు పెద్దఎత్తున ఉత్పత్తి అవుతున్నాయి. అందుబాటులోకి వస్తున్న ఆధునికసాంకేతిక పరిజ్ఞానాన్ని ఈమత్తుమందుల వ్యాపారులు ఉపయోగించుకుంటున్నారు.*

మాదకద్రవ్యాల వ్యసనం జాతి వినాశనానికి దారి తీస్తుందని, దాన్ని సమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఎంతో కాలంగా ప్రపంచవ్యాప్తంగా దేశాధినేతలు చెబుతున్నారు. కానీ అంతకు రెట్టింపుస్థాయిలో ఈ మహమ్మారి యేడాది యేడాదికి విస్తరిస్తుండడం ఆందోళన కలిగించే అంశం. ఇటీవల కాలంలో ఈ వ్యసనం పదిహేను, పదహారేళ్ల వయసున్న పిల్లలపై కూడా తీవ్రప్రభావం చూపుతున్నది. మాదకద్రవ్యాల మత్తులో వారు ఏం చేస్తున్నారో వారికే తెలియకుండా పోతున్నది. ఫలితంగా నేరాల సంఖ్య కూడా అదుపులేకుండా పెరిగిపోతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా డార్క్‌నెట్ ద్వారా జరిగిన మత్తుమందుల కొనుగోళ్లలో ఆసియా ఖండం వాటా పద్నాలుగు శాతంపైగా పెరిగిపోయింది. అందులో చైనా తర్వాత అగ్రస్థానం భారతే ఉంది. భారతదేశంలో ఈ వినియోగం ఊహాకందని రీతిలో పెరిగిపోతున్నదని అధికార వర్గాలే ఆందోళన చెందుతున్నాయి. 2004లో భారతదేశంలో కోటి డెబ్బైలక్షల మందికిపైగా మత్తుమందు వాడకందార్లు ఉండగా ప్రస్తుతం పదికోట్లకు చేరుకున్నట్లు అనధికార లెక్కలు వెల్లడిస్తున్నాయి. వాడకంలో పంజాబ్ అగ్రస్థానంలో ఉన్నట్లు అనేక సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఆ రాష్ట్రంలో యేటా పది నుంచి పదిహేనువేల కోట్ల రూపాయలకుపైగా మత్తుమందులకు ఖర్చుపెడుతున్నారని అంచనా. తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి ఆందోళనకరంగా తయారవుతున్నది. నిత్యం ఎక్కడో ఒక దగ్గర పట్టుబడుతూనే ఉన్నాయి. దీనికితోడు గంజాయి సాగు ఊహించని రీతిలో పెరిగిపోయింది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ ఏజెన్సీలోనూ, ఇటు తెలంగాణలోని ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్ తదితర జిల్లాల అటవీ ప్రాంతంలో గంజాయి సాగు ఇటీవల కాలంలో బాగావిస్తరించినట్లు వార్తలు అందుతున్నాయి. ఆ మధ్య ఆంధ్ర, ఒడిశా సరిహద్దుల్లో పోలీసులు చేపట్టిన 'ఆపరేషన్ గంజా' తనిఖీల్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. అప్పట్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అధికార ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధానికి కూడా దారితీసింది. ఈ అక్రమదారులను ప్రోత్సహిస్తున్నది మీరంటే మీరని ఒకరిపై ఒకరు విమర్శనాస్త్రాలు సంధించుకున్నారు. ఎందుకో ఏమోకానీ ఆ తరువాత అలాంటి ఆపరేషన్ ఆగిపోయింది. ఇతర రాష్ట్రాల మాట ఎలా ఉన్నా కనీసం రెండుతెలుగురాష్ట్రాల సరిహద్దులు, అలాగే పొరుగునున్న కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల నుండి వచ్చేమార్గాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తే కొంతవరకు అయినా కనీసం గంజాయి రవాణా తగ్గే అవకాశాలున్నాయి. ఇకపోతే విదేశాల నుండి భారీఎత్తున డ్రగ్స్ తెలుగు రాష్ట్రాలకు చేరుకుంటున్నట్లు పట్టుబడుతున్న సంఘటనలు రుజువు చేస్తున్నాయి. గతంలో గుజరాత్‌లోని ముంద్రా పోర్టులో ఇరవైవేల కోట్ల రూపాయల విలువైన మూడువేల కిలోల హెరాయిన్ పట్టుబడినట్లు విజయవాడ లింకులు వెలుగులోకి వచ్చాయి. మత్తుమందు సరఫరాకు కోట్లడాలర్ల వ్యవహారంలో ఎక్కువ భాగం ఉగ్రవాద సంస్థలకే చేరుతున్నదని దర్యాప్తు సంస్థలు చెబుతున్నాయి.

**దామెర్ల సాయిబాబ**

పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్, ఉజ్బికిస్థాన్‌తోపాటు మరికొన్ని ఆఫ్రికా దేశాలు ఇందులో విరివిగా పాల్గొంటున్నాయి. కాశ్మీరులోని ఉగ్రవాదులకు పంజాబ్‌లోని మత్తుమందుల సరఫరాదారులకు గట్టిసంబంధమే ఉన్నట్టు బయటపడింది. అయితే పట్టుబడుతున్నది వందో వంతు కూడా ఉండకపోవచ్చు. అన్నింటికంటే ప్రధానంగా అత్యంత లాభదాయకం కావడం వల్ల ప్రపంచవ్యాప్తంగా పెద్ద పెద్ద నేరముఠాలు మాదకద్రవ్యాల ఉత్పత్తి, రవాణాను వ్యాపారంగా మార్చుకున్నాయి. మత్తు ముఠాలు సొంతంగా ఒక పెద్ద నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నట్లు కూడా చెప్తున్నారు. మారుమూల ప్రాంతాలకు రవాణా చేయగలిగిన రకరకాల మార్గాలను

**ఒక్క మాట**

ఏర్పర్చుకున్నారు. లాటిన్ అమెరికాలో తయారవుతున్న మత్తుమందులు ప్రపంచ నలుమూలలకు విస్తరించడంతోపాటు రసాయనాలు తయారు చేసే యాంఫెటమైన్ టైప్ సిస్టమ్ లెన్స్ ఎక్కడికక్కడ తయారవుతున్నాయి. భారత దేశంలో ఈ తరహా మత్తుమందులు పెద్దఎత్తున ఉత్పత్తి అవుతున్నాయి. అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ మత్తుమందుల వ్యాపారులు ఉపయోగించుకుంటున్నారు. బ్యాంకులు, ఇతర వ్యవస్థలతో సంబంధం లేకుండా సరాసరి ఒకరి ఖాతానుంచి మరొకరి ఖాతాకు బదలీ చేయగలిగే క్రిప్టో కరెన్సీ వాడకం సైతం పెరగడంతో లావాదేవీలకు అదుపులేకుండాపోతున్నది. గతంలో మత్తుమందులు కొనేవారు తెలిసినా, వాడకందారు నమ్మకంఉన్న వ్యాపారినే సంప్రదించేవారు. మత్తుమందులు తీసుకొని డబ్బు చేతిలో పెట్టేవారు. ఆ వ్యాపారి కూడా అత్యంత రహస్యంగా మూడోకంటికి తెలియకుండా మత్తుమందు తెప్పించి అప్పగించేవాడు. అయితే అత్యంత పకడ్బందీగా జరుగుతున్న నిఘావిభాగం అధికారులు పటిష్టమైన వ్యూహంతో పట్టుకునేవారు. ఇప్పుడు ఆ పరిస్థితిలేదు. ఇండియాలో మారుమూల ప్రాంతంలో కూర్చొని ఎక్కడో విదేశాల్లో ఉన్న మత్తుమందుల వ్యాపారికి ఆర్డరు ఇవ్వొచ్చు. మత్తుమందు రవాణా చెల్లింపులు సులభం కావడంతో విక్రయాలు విపరీతంగా పెరిగిపోయాయి. చివరకు పోస్టల్ పార్సిల్ ద్వారా మత్తుమందులు రవాణాచేస్తున్న విషయం తరుచుగా బయటపడుతున్నది. ప్రస్తుతం హైదరాబాద్‌లో పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. పట్టుబడిన కేసుల్లో కూడా పటిష్టంగా వ్యవహరించలేకపోవడమో, లేక చట్టంలో ఉన్న లొసుగులు ఏమోకానీ జైళ్ల నుంచి బయటకు వచ్చి అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. అసలు పట్టుబడుతున్న కేసులను సమర్థవంతంగా దర్యాప్తు జరిపి రుజువు చేయడంలో అధికారులు విఫలం కావడంతో అధికశాతం కేసులు న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. దీనికితోడు ఆరోపణలకు గురవుతున్నవారిలో ప్రముఖులు, వారి సుపుత్రులు ఉండడంతో వీగిపోవడానికి కారణాలవుతున్నాయనే కారణాలను తోసిపుచ్చలేం. గతంలో హైదరాబాద్‌లో ఇలాంటి వ్యాపారం బయటపడడంతో పోలీసులు కొందరిని అదుపులోకి తీసుకొని పటిష్టమైన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. అప్పట్లో కొందరు రాజకీయ నాయకులు పుత్రరత్నాల పేర్లు, వారి సన్నిహితుల పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. ఆ తర్వాత ఆ కేసు ఏమైందో తెలియదు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా ఎక్సైజ్ అధికారుల దాడుల్లో అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయి. కొందరు ప్రముఖులను పిలిపించి విచారణ పేరుతో పెద్దఎత్తున హడావుడి చేశారు. ఆ కేసులో కూడా ఎవరిపై చర్యలు తీసుకున్నారో చివరికి ఏమైందో వెలుగుచూడలేదనే చెప్పొచ్చు. విచారణ చేసే సమయంలో చేసిన హడావుడి ఆ తర్వాత ఉండడం లేదు. ఇలాంటి సంఘటనలతో చట్టాలు, అధికారులన్నా మత్తు వ్యాపారులకు, వినియోగదారులకు భయభక్తులు లేకుండా పోయాయి. రానురాను ఈరక్కసి సమాజంపై తీవ్రప్రభావం చూపుతున్నది. చివరకు ఎనిమిది, తొమ్మిదో తరగతి చదువుతున్న బాలబాలికలను ఒక వ్యూహం ప్రకారం ఎరవేసి మత్తులోకి దించుతున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని దాదాపు యుద్ధమే ప్రకటించారు. తెలంగాణ స్టేట్ నార్కోటిక్ డైరెక్టర్‌గా ఉన్నత స్థాయి పోలీసు అధికారిని నియమించి రాష్ట్రంలో మత్తుమందులకు స్థానం లేకుండా చూడాలని ఆదేశించారు. అయినా ఇవేమీ ఆగడం లేదు. ఎక్కడో ఒక చోట పట్టుబడుతూనే ఉన్నాయి. ఈ మహమ్మారిని పారద్రోలేందుకు ఒక నార్కోటిక్ విభాగమే కాదు స్థానిక పోలీసుల సహకారం కూడా ఎంతో అవసరం. వారి సహాయ సహకారాలు తోడ్పాటు లేకుండా వీటిని నిరోధించడం సాధ్యంకాకపోవచ్చు. స్థానిక పోలీసులను కూడా ఇందులో భాగస్వాములను చేయాలి. వారి పరిధిలో పెద్దఎత్తున మాదకద్రవ్యాలు పట్టుబడితే వారిని కూడా బాధ్యులను చేయాలి. మానవ జీవితాలతో ఆటలాడుకుంటున్న ఈ మాదకద్రవ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపాల్సిన తరుణమిది. ఏదో ఒక రాష్ట్రం చర్యలు తీసుకుంటే ఆగే అవకాశాలు లేవు. అటు కేంద్రం, ఇటు రాష్ట్రాలు ఉమ్మడి కార్యాచరణ రూపొందించి అమలుచేయగలిగితే కొంతమేరకైనా నియంత్రించవచ్చు. అన్నిటికంటే ముఖ్యంగా మాదకద్రవ్యాల ఉత్పత్తిలో, రవాణాలో, వినియోగంలో పట్టుబడితే జీవితకాలం జైళ్లలోమగ్గిపోవాల్సి వస్తుందనే భయం నేరస్తుల్లో ఏర్పడితే తప్ప ఆ మహమ్మారికి అడ్డుకట్టవేయలేం. అంతేకాదు దీనిని నిరోధించే విషయంలో బాధ్యత అంతాపాలకులపై వదిలిపెట్టకుండా స్వచ్ఛంద సంస్థలు, ప్రజాస్వామ్యవాదులు అందరూ కలిసికట్టుగా పోరాటం చేయాల్సిన సమయమిది. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా మానవ మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుంది. ●

# అమరావతికి నిధుల కొరత లేదు!



శిరందాసు నాగార్జున

రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాజధాని అమరావతికి మళ్లీ కొత్త కళ వచ్చింది. అమరావతి నిర్మాణ పనులు వేగంగా జరిగిపోతున్నాయి. గత ప్రభుత్వం అయిదేళ్లపాటు మూలనపడేసిన అమరావతి నిర్మాణ పనులను ఈ ప్రభుత్వం కసితో అత్యంత వేగంగా పూర్తి చేయడానికి పూనుకుంది. అమరావతికి సంబంధించి ఈ నాలుగు నెలల్లో తీసుకున్న చర్యలే అందుకు నిదర్శనం. ఎపికి ఏకైక రాజధానిగా అమరావతి ఖాయమైపోయింది. ఇక్కడే రాజధాని నిర్మించాలని భూములిచ్చిన రైతుల ఆశలు కూడా నెరవేరినట్లయింది. మూడేళ్లలో రాజధాని పనులు పూర్తిచేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. అదే లక్ష్యంతో చంద్రబాబు, ఆయన మంత్రివర్గం, అధికారులు చకచకా చర్యలు చేపట్టారు. పనులు ప్రారంభించారు. ముళ్ల కంపలు పెరిగి ఓ చిన్నపాటి అడివిలా తయారైన అమరావతి ప్రాంతాన్ని రాత్రిపగలు జెసిబిలతో పనులు చేయించి నెల రోజుల్లో శుభ్రం చేశారు. అమరావతి నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు రూ.15వేల కోట్లు రుణం ఇవ్వడానికి అంగీకరించింది. ఆ రుణాన్ని కేంద్రప్రభుత్వమే తిరిగి చెల్లిస్తుంది. అంతేకాకుండా హౌసింగ్, అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రూ.11 వేలకోట్ల రుణం ఇచ్చేందుకు అంగీకరించింది. రాజధాని నిర్మాణానికి ఇంకా అనేక సంస్థలు రుణాలు ఇచ్చేందుకు ముందుకు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా కృష్ణానది ఒడ్డున గుంటూరు, విజయవాడ మధ్య ప్రాంతాన్ని పరిగణనలోకి తీసుకుంటున్నట్లు 2014సెప్టెంబరు 4న నవ్యాంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శాసనసభలో ప్రకటించారు. అమరావతి నిర్మాణానికి 2015 జూన్ 6న తాళాయపాలెం వద్ద చంద్రబాబు భూమి పూజచేశారు. 2015 అక్టోబరు 22న ఉద్దండరాయునిపాలెం వద్ద ప్రధాన మంత్రి



నరేంద్రమోడీ శంకుస్థాపన చేశారు. అమరావతి నగరానికి ఫైనల్ మాస్టర్ ప్లాన్‌ను సింగపూర్‌కు చెందిన సర్బనాజురాంగ్ సింగపూర్ సంస్థ 2016 ఫిబ్రవరిలో సిద్ధం చేసింది. ఇందులో 9 నగరాలు, 27 టౌన్‌షిప్‌లు ఉంటాయి. ప్రభుత్వానికి ఒక్క పైసా కూడా ఖర్చుకాకుండా, రైతులు కూడా లాభపడే విధంగా రాజధాని నిర్మాణం కోసం 28,538 మంది రైతుల నుంచి 34,395.50 ఎకరాలు సమీకరించడం ఓ ప్రపంచ రికార్డు. ఆ క్రెడిట్ ఒక్క చంద్రబాబునాయుడుకే దక్కుతుంది. 217.23 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో అత్యాధునిక సౌకర్యాలతో ప్రపంచస్థాయి మహానగరం నిర్మించాలన్నది చంద్రబాబు లక్ష్యం. సిఆర్డీఏ అప్పట్లో విడుదల చేసిన శ్వేతపత్రం ప్రకారం రాజధాని మొదటి దశ నిర్మాణ వ్యయం రూ.52,837 కోట్లు. రూ.41,678 కోట్ల విలువైన పనులు గ్రౌండ్‌అయ్యాయి. రూ.5,674 కోట్లవరకు ప్రభుత్వం చెల్లించింది. అయితే అంచనా వ్యయం ప్రస్తుతం రూ.60వేల కోట్లకుచేరింది. అప్పటి టిడిపి ప్రభుత్వంలోనే శాసనసభ, శాసనమండలి భవనం, సచివాలయం భవనాలు, హైకోర్టు భవనం నిర్మించారు. అలాగే రాజధానిలోని 29 గ్రామాలలో ఇళ్లు లేని పేదలందరికీ దాదాపు ఐదువేల ప్లాట్లతో అపార్ట్‌మెంట్లు, కొండవీటి వాగు ఎత్తిపోతల పథకం నిర్మాణం పూర్తిచేశారు. రోడ్లు, విద్యుత్, టెలికం వంటి మౌలిక సదుపాయాలు కల్పించారు. ఏడు నెలల వ్యవధిలోనే ఆరులక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో తాత్కాలిక సచివాలయం, శాసనసభ భవనాల నిర్మాణం పూర్తిచేసి పరిపాలన, శాసనసభ సమావేశాలు ప్రారంభించడం ద్వారా అప్పటి టిడిపి ప్రభుత్వం సరికొత్త చరిత్ర సృష్టించింది. 2019లో వైసీపీ ఆధ్వర్యంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అమరావతి నిర్మాణ పనులన్నిటిని నిలిపివేసింది. మూడు రాజధానుల అంశాన్ని తెరమీదకు తెచ్చింది. దాంతో ఎపికి రాజధాని ఏదో చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. దాంతో రాజధానికి భూములు ఇచ్చిన రైతులు ఉద్యమించారు. అమరావతి ఏకైక రాజధానిగా కొనసాగాలని ఆందోళనకు దిగారు. వారికి రాష్ట్ర ప్రజానీకం కూడా మద్దతుపలికారు. చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడటంతో అర్థాంతరంగా ఆగిపోయిన నిర్మాణాలన్నిటీని జెట్‌స్పీడ్‌తో పునఃప్రారంభిస్తున్నారు. వివిధ దశల్లో ఉన్న పనులకు డిసెంబరులో టెండర్లు పిలుస్తారు. జనవరిలో పనులు మొదలు పెడతారు. ●

# గృహ హింస నిరోధక చట్టంపై అవగాహన అవసరం

**రామ కిష్టయ్య సంగన భట్ల**

భారతదేశంలో స్త్రీలపైన హింస రోజురోజుకీ పెరుగుతూనే ఉంది. ప్రభుత్వం ఎన్నిచట్టాలు చేసినా, న్యాయవ్యవస్థ బాధితులకు అండగా నిలబడుతున్నా హింసకు గురయ్యే వారిసంఖ్య మాత్రం ఏమాత్రం తగ్గుముఖం పట్టడం లేదు. గృహ హింస చట్టం చాలావరకు బాధితులకు న్యాయం చేకూరుస్తుంది. ఇది ఒక సివిల్ చట్టం. నేరం చేసినా వాళ్లను దండించడం కాకుండా బాధితులకు ఉపశమనం కల్పించే చట్టం. వేధింపులకు గురవుతున్న మహిళలకు రక్షణ కవచంగా ప్రభుత్వం మహిళలకు రక్షణ చట్టానికి 2005లో పార్లమెంట్ ఆమోదం తెలిపింది. గృహ హింస నుండి మహిళల రక్షణ చట్టం, 26 అక్టోబర్ 2006 నుండి అమల్లోకి వచ్చింది. భార్యను వేధించే భర్తపైనే గృహ హింస కేసు పెట్టడంకాదు, భర్తను వేధించే భార్యపై కూడా కేసు పెట్టవచ్చని సుప్రీంకోర్టు ఇటీవల తీర్పు ఇచ్చింది. ఒక వ్యక్తి శారీరక, మానసిక ఆరోగ్యానికి హాని కలిగించే లేదా గాయపరిచే ప్రమాదానికి గురి చేసే ఎలాంటి చర్య అయినా గృహ హింస కిందకే వస్తుంది. అవతలి వ్యక్తి శారీరక, మానసిక, ఆర్థిక లైంగిక దాడుల్లో దేనికి గురి చేసినా అది గృహ హింస కిందకే వస్తుంది. ఇలాంటి హింసకు గురవుతున్న వారు ముఖ్యంగా మహిళలకు చట్టం చాలా రక్షణ కల్పిస్తుంది. పురుషులకు కూడా ఈ చట్టం వర్తిస్తుందని చాలా మందికి తెలియనే తెలియదు. గృహ హింసకి గురైన మహిళ స్థానిక మహిళా కోర్టు, మహిళా పోలీస్ స్టేషన్ లేదా ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ వద్ద తనపై జరిగిన హింస గురించి వివరిస్తూ కేసు ఫైల్ చేయవచ్చు. నిందితులపై కేవలం క్రిమినల్ కేసులు మాత్రమేకాదు. సివిల్ కేసు పెట్టే అవకాశం కూడా ఉంటుంది. గృహ హింస బాధితులు కేసుఫైల్ చేయగానే ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎంక్వైరీ ప్రారంభిస్తారు. ఫిర్యాదు చేసిన వ్యక్తి దగ్గర సమాచారం సేకరించి, ఆ తర్వాత జరిగిన సంఘటనల గురించి సాక్షులను ప్రశ్నించి రిపోర్టు తయారు చేస్తారు. ఈ రిపోర్టుని ఇన్సిడెంట్ రిపోర్టు అంటారు. గృహ హింస బారినపడిన మహిళలకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం 2005లో గృహ హింస నిరోధక చట్టం



తీసుకొచ్చింది. అంతేకాదు సెక్షన్ 498ఎ, 406, 323, 354ల ప్రకారం గృహ హింస కేసులో నిందితులకు శిక్ష పడుతుంది. ఈ నిందితుల్లో ఆడవాళ్లు ఉంటే వారిపై కూడా ఈ చట్టం ద్వారా శిక్ష అమలు చేసే వీలుంటుంది. కేవలం వివాహం అయిన మహిళలకే కాకుండా లివ్ ఇన్ రిలేషన్ షిప్‌లో ఉండేవారికి కూడా గృహ హింస చట్టం రక్షణ కల్పిస్తోంది. పెళ్లయిన లేదా లివ్ ఇన్ రిలేషన్ షిప్‌లో ఉన్న స్త్రీని ఇల్లు వదిలి వెళ్లిపోవాలని హింసించడం కూడా గృహ హింస కిందకే వస్తుంది. ఈ చట్టం కింద ఎల్ జిబిటిలకు కూడా రక్షణ ఉంటుంది. గృహ హింస జరిగిందని నిర్ధారించేందుకు దాన్ని ప్రత్యక్షంగా చూసిన వ్యక్తి వాంగ్మూలం, డాక్యుమెంటరీ ప్రూఫ్, ఆడియో, వీడియో ప్రూఫ్ వంటివి సాక్ష్యాలుగా పనికొస్తాయి. గృహ హింస చట్టం అనేది కేవలం వరకట్నం కోసమే కాకుండా ఎలాంటి సందర్భాల్లో అయినా, ఎందుకోసమైనా ఒక వ్యక్తి తన కుటుంబంలోని మరోవ్యక్తి ముఖ్యంగా స్త్రీలనుహింసిస్తే వారికి వర్తించేచట్టం. మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎలా హింసించినా అది గృహ హింస కిందకే వస్తుంది. ఒక స్త్రీ వరకట్నం తీసుకురావాలని డిమాండ్‌చేస్తూ అది తీసుకురానప్పుడు హింసిస్తే దానికి 498ఎ కింద కేసు నమోదు చేస్తారు. న్యాయస్థానాన్ని ఆశ్రయించడానికంటే ముందు మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ కార్యాలయంలో గృహ హింస చట్టం కింద దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. అక్కడ దరఖాస్తు చేసుకున్న కేసులు న్యాయస్థానం వరకు వెళ్లకుండా కౌన్సిలింగ్‌లోనే పరిష్కారం అయ్యే అవకాశం ఉంది. మహిళలకు కొన్ని ప్రత్యేక హక్కులున్నాయి. 18 యేళ్లు నిండని బాలికను ప్రేమ పేరుతో తీసుకుని వెళ్లి వివాహం చేసుకుంటే సెక్షన్ 366 ప్రకారం యువకునికి 10యేళ్ల జైలుశిక్ష విధించవచ్చు. ఏ స్త్రీ అయినా భర్త బతికి ఉండగా మరో వ్యక్తినివివాహం చేసుకోవడానికి వీల్లేదు. అలా వివాహం చేసుకుంటే నేరం. ముస్లిం మహిళల విషయంలో ఈ నిబంధన చెల్లదు. వివాహమైన ఏ మతానికి చెందిన మహిళ అయినా భర్తతో కాక మరోవ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకోరాదు. మగవారిపై కూడా గృహ హింస జరగొచ్చు. అలాంటప్పుడు వారు వెంటనే ఈ విషయాన్ని స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసి ఎఫ్ఐఆర్ కాపీ తీసుకోవాల్సి ఉంటుంది. దీనికోసం మెడికల్ డాక్యుమెంట్స్ వంటి ఆధారాలు కూడా సమర్పించాల్సి ఉంటుంది. ●

## పివికే నాయుడు మార్కెట్‌ను సందర్శించిన ఎమ్మెల్యే మాధవి

**గుంటూరు క్రైమ్,అక్టోబర్ 25,ప్రభాతవార్త :** స్థానిక పివికేనాయుడు కూరగాయల మార్కెట్ ఎమ్మెల్యే గళ్ళా మాధవి శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా ప్రజలు వ్యాపారస్తుల నుంచి



అక్కడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మార్కెట్ లో ఉన్న మరుగుదొడ్లు నిర ్లక్ష్యం కారణంగా శిధిలమై పోయాయని గుర్తించిన ఎమ్మెల్యే వెంటనే అధికారులను పిలిచి,ఈ మరుగుదొడ్లను వాడుకలోనికి తీసుకురావాలని ఆదేశించారు.వర్షాకాలంలో వరదనీరు మొత్తం మార్కెట్ లో నిలిచిపోతుందని వ్యాపారస్తులు తెలపగా,అధికారులను వీటి సమస్య పరిష్కారానికి మార్గాలను అన్వేషించి,అవసరమై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఎమ్మెలే య ఆదేశించారు. కార్యక్రమంలో సాదు రాజేష్,నిమ్మల రమణ,లాం వర్ధన్‌రావు,ఆళ్ళహరి,ఖర్జూర శ్రీను,దళవాయి కిషోర్,సర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశాఖామంత్రికి స్వాగతం పలికిన పిఎస్‌ఆర్ డిగ్రీ విద్యార్థులు

**రాజుపాలెం, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్‌కు పిఎస్‌ఆర్ డిగ్రీ విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. నరసరావుపేట నుండి మంత్రి సత్యకుమార్ వస్తున్న క్రమంలో పిఎస్‌ఆర్ డిగ్రీ కళాశాల యాజమాన్యం, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.



దాచేపల్లి మండలం అంజనాపురంలో డయేరియా ప్రబలి ఇద్దరు వ్యక్తులు చనిపోవడంతో వారి కుటుంబాలను పరామర్శించేందుకు వెళ్తున్నానని మంత్రి సత్యకుమార్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఆయన వెంట నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఉన్నారు. కొండమోడులో ఉన్న పిఎస్‌ఆర్ డిగ్రీ కళాశాల యాజమాన్యాన్ని ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఏలూరి శశికుమార్, కళాశాల డైరెక్టర్లు కోనేటి నరసింహారావు, బడిసె మస్తాన్‌రావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే కన్నా, పార్టీ నాయకులు

**సత్తెనపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడును శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ శుక్రవారం కలిశారు. పార్టీ ముఖ్య నాయకులను ఈ సందర్భంగా



ముఖ్యమంత్రితో ఆయన కలిపి మాట్లాడించారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామని పార్టీ నాయకులు నాగోతు శౌరయ్య, ఎల్లినేడి రామస్వామి, చౌట శ్రీనివాసరావు, జి.కోటేశ్వరరావు తదితరులు తెలియజేశారు. ప్రజల్లోకి సంక్షేమ పథకాలను తీసుకెళ్తున్నామన్నారు. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పార్టీ విజయంలో నాయకుల పాత్రను వివరించారు. వారికి పదవుల్లో తగిన అవకాశాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ విజ్ఞప్తి చేశారు.

## సీనియార్టి లిస్టుల్లో రోస్టర్ దురదృష్టకరం

**గుంటూరు విద్య,అక్టోబర్ 25,ప్రబగాతవార్త :** సీనియార్టి లిస్టుల్లో రోస్టర్ పాయింట్ పెట్టాలనే యోచన దురదృష్టకరమని ప్రొగ్రెసివ్‌మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు సోమరౌతు శ్రీనివాసరావు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన ఆంధ్రప్రదేశ్ వారు మున్సిపల టీచర్స్ సినియార్టిని మెరిట్ ఆధారంగా 2017లోనే నిర ్ణయించారని తెలిపారు.జెడ్పి ఉపాధ్యాయులు ప్రభుత్వ ఉపాధ్యాయలు మాదిరి జిల్లా యూనిట్‌గా సరీ ్వసు రూల్స్ విడుదల చేయాలి స్పష్టం చేశారంటే గతంలె ఇచ్చిన సర్వీసు ప్రత్యేకంగా ఉంచాలని జివో 84లోస్పష్టంచేశారనీ,జీవో 84నందు మున్సిపల్ టీచర్స్ కు ఇతర యాజమాన్యంలోని ఉపాధ్యాయుల మాదిరి పదోన్నతుల ఆవకాశాలు కల్పించాలని స్పష్టంచేశారు.జీవో 84ప్రకారం మున్సిపల్ టీచర్స్ సమస్యల పరిష్కారం చేయునట్లు విద్యాశాఖమంత్రి లోకేష్ తగిన చర్యలు తీసుకోవాలని ప్రొగ్రెసివ్ మున్సిసల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు సోమరౌతు శ్రీనివాసరావు కోరారు.

## క్రీడారంగానికి పారిశ్రామికవేత్తల తోడ్పాటు అవసరం

### - శాప్‌చైర్మన్ అనిమిని రవినాయుడు



**మంగళగిరి,అక్టోబర్ 25,ప్రభాతవార్త :** క్రీడారంగం అభివృద్ధికి పారిశ్రామికవేత్తల తోడ్పాటు అవసరమని ఆదిశగా ఏపిఐఐసీ కూడా సహకరించాలని ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ చైర్మన్ అనిమిని రవినాయుడు కోరారు,గుంటరు జిల్లా మంగళగిరి లోని ఏపిఐఐసి కార్యాలయంలో ఏపిఐఐసీ చైర్మణ మంతెన రామరాజును శాప్ చైర్మన్ మర్యాదపూర ్వకంగా కలిసి దుశా ్శలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భగా రవినాయుడు మాట్లాడుతూ క్రీడారంగం అభివృద్ధిలో పరి శ్రమలు,కార్పొరేట్ కంపెనీల పాత్ర కీలకమని పారి శ్రామికవేత్తలు కూడా ఆర్థికంగా తోడా ్పటునందిస్తే క్రీడారంగంలో సత్ఫలితాలను సాధించవచ్చన్నారు.సీఎం చంద్రబాబు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కూడా క్రీడల పట్ల చిత్తశుద్ధితో ఉన్నారన్నారు. అలాగే క్రీడారంగం అభివృద్ధికి పిపిపి విధానం అమలుపైప్రత్యేక దృష్టిసారిస్తున్నామన్నారు.ఏపిని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే రాష్ట్రప్రభుత్వ ధ్యేయమని వివరించారు. దీనిలో భాగంగా ఏపిఐసిసి చైర్మన్‌గా తమరు కూడా పారిశ్రామికవేత్తలు క్రీడారంగాన్ని ప్రోత్సహించేలా ప్రభావతం చేయాలని కోరారు.దీనిపై మంతెన రామారాజు కూడా సానుకూలంగా స్పందించారు.ఈ సందర ్భంగా ఆయన మాట్లాఉతూ క్రీడారంగంలో పిపిపి విధానాన్ని అమలుచేయడం ఒక బృహత్తర కార్యక్రమమన్నారు.కీడ్రారంగాన్ని అభివృద్ధి చేయడంలో ఏపిఐఐసి నుంచి అందించాల్సిన పూర్తి సహాయ సహకారాలను అందిస్తామని తనవంతు సాయశక్తుల కృషిచేస్తానని రామరాజు బదులిచ్చారు.

## మంత్రి దుర్గేష్‌తో ఎంఎస్‌ఎంఈ డిసి చైర్మన్ భేటీ



**గుంటూరు,అక్టోబర్ 25,ప్రభాతవార్త :** జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి ఎంఎస్‌ఎంఈ డీసీ చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్‌తో రాష్ట్ర పర్యాటక శాఖ,గుంటూరు జిల్లా ఇన్‌చార్జీ మంత్రి కందుల దుర్గేష్ భేటీ అయ్యారు. శివశంకర్ నివాసానికిచేరుకున్న మంత్రి దుర్గేష్‌కు శివశంకర్ ఆత్మీయ ఆహ్వానం పలికారు.ఎంఎస్‌ఎంఈ డిసి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన శివశంకర్ కు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. శివశంకర్ దంపతులు ఇచ్చిన ఆత్మీయ ఆతిధ్యాన్ని స్వీకరించిన మంత్రి వారి కుటుంబ సభ్యులతో ముచ్చటించారు.ప్రస్తుత రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై ఇరువురి మధ్య ఆసక్తికర చర్చ కొనసాగింది.

# గుంటూరు వార్త

## అఖిలభారత పశుగణన గోడపత్రిక ఆవిష్కరణ



**పెదకాకాని,అక్టోబర్25,ప్రభాతవార్త:** మండలకేంద్రమైన పెదకాకానిలోని పశుసంవర్ధకశాఖ కార్యలయం వద్ద శుక్రవారం ఉదయం 21వ అఖిలభారత పశుగణ గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా పశుసంవర్ధకశాఖ వైద్యాధికారి సుబ్బారెడ్డి మాట్లాడుతూ పశువర్ధక రంగంలో భవిష్యత్తు ప్రణాళిక రూపకల్పన కోసం నిర్వహిస్తున్న 21వ అఖిలభారత పశుగణనకు గృహాలకు వచ్చిన విషయసేకరణదారులకు అవసరమైన సమాచారాన్ని ఇచ్చి ప్రజలందరూ సహకరించాలని కోరారు.పశుసంవర్ధక రంగంపై ఆధారపడిన కుటుంబాలజీవనోపాదులు మెరుగుపరిచేందుకు దేశవ్యాప్తంగా ప్రతి ఐదు సంవత్సరాలకుఒకసారి పశుగణ చేయడం జరుగుతుందని తెలిపారు.

## పొన్నూరులో భారీగా గంజాయి స్వాధీనం

### -22.5కిలోల గంజాయి స్వాధీనం
### - గంజాయి విక్రయిస్తే పీడి యాక్టు నమోదు చేస్తాం
### -పొన్నూరు రూరల్ సిఐ కోటేశ్వరరావు

**పొన్నూరు, అక్టోబరు 25,ప్రభాతవార్త:** గంజాయి విక్రయాలు జరిపినా, గంజాయిని సేవించినా కఠిన చర్యలు తీసుకొంటామని పొన్నూరు రూరల్ సిఐ యాదల కోటేశ్వరరావు హెచ్చరించారు. చేబ్రోలు పోలీస్ స్టేషన్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన గంజాయి స్వాధీనానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. చేబ్రోలు మండల పరిధిలోని నారాకోడూరు స్మిన్నింగ్ మిల్లు, లక్ష్మీగోదావరి స్మిన్నింగ్ మిలుల్లో పనిచేస్తున ఏజెన్సీకి సంబంధించిన కార్మికుల వద్ద నుంచి విక్రయాలు జరుగుతున్నట్లు గుర్తించినట్లు సిఐ చెప్పారు. శ్రీకాకుళానికి చెందిన కోటిపల్లి రాజా, ఒరిస్సాకు చెందిన సంతోష్‌గౌడ్‌లు స్పిన్నింగ్ మిలుల్లో పనిచేస్తూ ఉన్నారు. వీరు వారి స్వగ్రామాలకు వెళ్ళి వచ్చినప్పుడే అక్కడి నుంచి గంజాయిని తెచ్చి వట్టిచెరుకూరు మండలం, ముట్లూరుకు చెందిన నీలా థామస్ ద్వారా షేక్ ఫజిల్ మరి కొంత మందికి ఇచ్చి చిన్న చిన్న పొట్లాలుగా కట్టి కళాశాల విద్యార్థులకు, స్మిన్నింగ్ మిల్లులో పనిచేస్తున్న కార్మికులకు విక్రయించి సొమ్ముచేస్తున్నట్లు తమ విచారణ లో తేలిందన్నారు. అందులో భాగంగా కోటిపల్లి రాజా, సంతోష్‌గౌడ ్లు ఒక పది రోజుల క్రితం 27కిలోల గంజాయిని తెచ్చి కోటిపల్లి రాజా ఇంట్లో దాచి ఉంచారు. షేక్ ఫజిల్ మరో ఇద్దరు కలిసి గంజాయిని విక్రయిస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలో తాము వీరిపై నిఘా ఉంచి దాడి చేయడంతో 22.50కిలోల గంజాయి వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకొన్నామన్నారు. అదేవిధంగా కోటిపల్లి రాజా, సంతోష్‌గౌడ్, నీలా థామస్, షేక్ ఫజిల్‌ను అరెస్టు చేశామన్నారు.





వివరాలు వెల్లడిస్తున్న సిఐ కోటేశ్వరరావు, స్వాధీనం చేసుకొన్న గంజాయి

మరో ఇద్దరు పరారీలో ఉన్నారని వారిని కూడా త్వరలో పట్టుకొంటామన్నారు. ఏజన్సీ ప్రాంతంలోని వారు ఇక్కడ కార్మికులుగా ఉండడంతో ఈ ప్రాంతానికి గంజాయి వస్తుందన్నారు. విక్రయాలు జరిపేవారిపై, ఉపయోగించేవారిపై రౌడీషీట్లు తెరవడంతోపాటు పీడి యాక్టు కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడరాదని చెప్పారు. ఇలాంటి వాటికి అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. అదేవిధంగా మిల్లు యాజమాన్యానికి కూడా నోటీసులు జారీ చేసి వారిని కూడా పిలిపించి మిల్లులో పనిచేసే కార్మికులను లోపలికి వచ్చేటప్పుడు, బయటకు వెళ్ళేటప్పుడు కూడా చెక్ చేయాలని సూచించామన్నారు. మిల్లు యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధకనబరచాలని లేని పక్షంలో వారిపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గంజాయి విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే తమకు తెలియజేయాలన్నారు. సమాచారం ఇచ్చినవారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

## యువజన సంబరం

### -కేరింతల మధ్య సంబరాలు

**ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబర్ 25,ప్రభాతవార్త :** యువత విద్యలో మాత్రమే కాదు కళారంగంలోకూడా తమకుప్రావీణ్యం ఉందని నిరూపించేందుకు నాగార్జున విశ ్వవిద్యాలయం వేదికగా నిలిచింది.యువజనోత్సవంలో భాగంగా రెండవరోజు ఉత్సాహంగా ఉల్లాసంగా విద్యారు ్థల ప్రదర్శనలు సాగాయి.విచిత్ర వేషధారణలతో ఆకట్టుకునే విన్యాసాలతో గత కాలాన్ని గుర్తుచేసేసాంప్రదాయ పద్ధతిలో స్కిట్‌లు చేశారు.యువజన ఉత్సవాల నిర్వహణను కోఆర్డినేటర్ ఆచార్య ఎస్,మురళీ మోహన్,అడిషనల్ కోఆర్డినేటర్ ఆచార్య పి.జాన్సన్ పర్యవేక్షించారు.

**-నేటితో ముగింపు :** మూడు రోజుల యువజన ఉత్సవాలు శనివారంతో ముగుస్తాయని కోఆర్డినేటర్ ప్రొఫెసర్ మురళీమోహన్ తెలిపారు.చివరి రోజు ఫోక్ ట్రైబల్ డ్యాన్స్ ,స్కిట్స్ ఎలక్యూషన్ రంగోలి కార్ట బోనింగ్,స్పాట్ ఫోటోగ్రఫీ వంటి పోటీలను నిర్వహించనున్నారు.విజేతలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఉపకులపతి ఆచార్య కె.గంగాధరరావు, విశిష ్ట అతిథులుగా రెక్టార్ ఆచార్య రత్నషీలామణి రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచం,ప్రత్యేక అతిధులుగా బిగ్‌బాస్ ఫేమ్,హీరో సయ్యద్ సోహెల్ ర్యాన్,బిగ్ బాస్,ఫేమ్ శ్రీసత్యలు పాల్గొంటారని మురళీమోహన్ తెలిపారు.















## అభివృద్ధి పనులు నిర్దేశిత షెడ్యూల్ మేరకు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి

**గుంటూరు సిటీ, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో అగ్రిమెంట్ ప్రకారం అభివృద్ధి పనులు నిర్దేశిత షెడ్యూల్ మేరకు పూర్తి చేసేలా ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని, పాట్ హోల్స్



మరమ్మత్తులకు తగిన చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ స్థానిక రత్నపురికాలనీ, మల్లికార్జునపేట, శారదాకాలనీ, ఎక్స్ టెన్షన్, బొంగరాలబీడు గ్యాస్ దహనవాటిక, సంజీవయ్య నగర్, రత్నగిరినగర్ తదితర ప్రాంతాల్లో అభివృద్ధి పనులు, పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా, రోడ్ల ఆక్రమణలు, గోరంట్లలో ఆక్యుపెన్సీ కోసం దరఖాస్తు చేసుకున్న భవనాలను పరిశీలించి సంబంధించి అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. పర్యటనలో డిప్యూటీ మేయర్ వి.బాలవజ్రబాబు, ఈఈ కోటేశ్వరరావు, సిఎంఓహెచ్ డాక్టర్ శోభారాణి, ఎంహెచ్‌ఓ రామారావు, డిసిపి సూరజ్‌కుమార్, పిసిపిలు, ఆర్‌ఓలు, డిఈఈలు, ఏఈలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వేగంగా జరగాలి : ఎమ్మెల్యే రామాంజనేయులు

**గుంటూరు సిటీ, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** నగరపాలక సంస్థ పరిధిలోని ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు వేగంగా జరగాలని, ప్రతి పని నిర్దేశిత టైం లైన్ మేరకు పూర్తి చేసేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే



బూర్ల రామాంజనేయులు అన్నారు. శుక్రవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఇంజనీరింగ్, ప్రజారోగ్య, రెవిన్యూ, పట్టణ ప్రణాళిక విభాగాల అధికారులతో ఎమ్మెల్యే రామాంజనేయులు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గానికి సంబంధించిన 8 వార్డులు గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ఉన్నాయని, వాటిలో ప్రజలకు తక్షణం మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. వార్డుల వారీగా చేపట్టిన అభివృద్ధి పనుల్లో జాప్యం ఉందని, ప్రతి పని నిర్దేశిత సమయంలో పూర్తి అయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. గోరంట్ల కొండమీద సాగుతున్న రిజర్వాయర్ నిర్మాణ కాంట్రాక్టర్ ని పిలిచి పనులను వేగంగా చేపట్టేలా ఇంజనీరింగ్ అధికారులు చొరవ చూపాలని, రిజర్వాయర్ పూర్తి అయితే అనేక ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. 8 వార్డులు శివారు ప్రాంతాల్లో ఉన్నందున వీధి దీపాలను అధిక ప్రాధాన్యతగా పరిగణలోకి తీసుకోవాలన్నారు. వార్డుల వారీగా ప్రతి 15 రోజులకు ఒకసారి మెగా శానిటేషన్ డ్రైవ్ చేపట్టి సమగ్ర పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా యాంటీ లార్వా యాక్టివిటి చేపట్టాలన్నారు. రెవిన్యూ అధికారులతో మాట్లాడుతూ రెవిన్యూ వసూళ్లలో నిర్లక్ష్యం వద్దని, పాత బకాయిలు ఎందుకు పెండింగ్‌లో ఉంటున్నాయని ప్రశ్నించారు. బకాయిల వసూళ్ళతో పాటు లే అవుట్‌ల వారీగా వివరాలు తీసుకొని ఖాళీ ఫ్లాట్‌లకు, ఖాళీ స్థల పన్ను విధించడం ద్వారా జిఎంసికి ఆదాయం వస్తుందని తెలిపారు. సమావేశంలో కార్పొరేటర్లు ఎన్.బాలాజీ, వై.పద్మావతి, డి.లక్ష్మిదుర్గ, అదనపు కమిషనర్ సి.హెచ్.ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు సి.హెచ్.శ్రీనివాస్, ఎస్.ఈ.నాగ మల్లేశ్వరరావు, సిఎంఓహెచ్ డాక్టర్ శోభారాణి, సిటి ప్లానర్ రాంబాబు, ఈఈలు, ఎంహెచ్‌ఓలు, డిసిపి, ఏసిపి, ఆర్‌ఓలు, ఇంజనీరింగ్, ప్రజారోగ్య, రెవిన్యూ, పట్టణ ప్రణాళిక అధికారులు పాల్గొన్నారు.

## బాణాసంచా విక్రయదారులు నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి : పల్నాడు ఎస్పీ, జేసి

**నరసరావుపేట క్రైం, అక్టోబరు 25 ప్రభాతవార్త :** అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా టపాసుల విక్రయం జరిగితే కఠినచర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు, జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే లు హెచ్చరించారు. శుక్రవారం బాణాసంచా భద్రతా నిర్వహణపై జిల్లా అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ, జేసిలు మాట్లాడారు. దీపావళి పండుగను ఆహ్లాదకరంగా జరుపుకోవాలన్నారు. ప్రత్యేక బాణాసంచా విక్రయాలకు లైసెన్స్‌లు ఇస్తామన్నారు. అనుమతులు లేకుండా ఏ ఒక్కరూ బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేయవద్దన్నారు. టపాసులు కాల్చే సమయంలోనూ తగిన జా గ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంటుందన్నారు. పేలుడు పదార్థాల చట్టం ఖచ్చితంగా అమలవుతుందన్నారు. అధికారులు సూచించిన బహిరంగ ప్రాంతాలలో దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. చిన్నారులను బాణాసంచా దుకాణాలలో ఉంచవద్దని ఈ సందర్భంగా ఎస్పీ కె.శ్రీనివాసరావు, జేసి సూరజ్ గనోరేలు తెలియజేశారు.



## సమాజానికి మేలుచేసే వ్యక్తులను ఎన్నుకోవాలి : ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు క్రైమ్,అక్టోబర్ 25,ప్రభాతవార్త :** మంచి పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి పట్టభద్రులు అండగా ఉండాలని,సమాజానికి మేలు చేసే వ్యక్తులను ఎన్నుకోవాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు.స్థాని టిజేపిఎస్ కళాశాల కాన్ఫరెన ్స హాల్లో శుక్రవారం పట్టభద్రుల ఓటునయోదు కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవి,ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్ ్థి ఆలపాటి రాజా పాల్ ్గన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెలే ్య మాధవి మాట్లాడుతూ సమాజంలో మార్పు,మనతోనే మొదలు కావాలన్నారు.పట్టభద్రులు విధిగా ఓటుహక్కు కలిగి ఉండాలని,ఆ దిశగా ఓటరుగా నమోదు కావాలన్నారు.ఓటు ఒక ఆయుధమని,సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు అద్భుతమైన తీర్పుతో గొప్పవిజన్ ఉన్న నాయకుడ్ని ఎన్నుకున్నారన్నారు.గత వైసీపీ పాలనలో అన్ని వ్యవస్థలు కుప ్పకూలిపోయాయని ఆరోపించారు.ధ ్వంసమైన రాష్ట్రాన్ని చంద్రబాబు పునర్నిర్మాణం చేస్తున్నారని వివరించారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు కోవెలమూడి రవీంద్ర,స్థానిక కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్,కసుకుర్తి హనుమంతరాఉ,కళాశాల ప్రిన్సిపాల్ అనిత,కటకం విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి షార్ట్‌ఫిల్మ్ పోటీల్లో ఎస్‌ఆర్‌ఎంకు ద్వితీయ బహుమతి

### -రూ.1.50లక్షల నగదు బహుమతి గెలుచుకున్న విద్యార్థులు

**మంగళగిరి,అక్టోబర్ 25,ప్రభాతవార్త :** వర్సిటి విద్యార్థులు నిర్మించిన ఆఫ్టర్ షాక్ అనే కేంద్రప్రభుత్వ పరిధిలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ షార్ట్ ఫిల్మ్‌కు ద్వితీయ బహుమతిని ప్రకటించారు. భూకంపాల సమయంలో ఇద్దరు వ్యక్తులు ఎదుర్కొన్న ఇక్కట్లును చక్కగా వివరించడమే కాకుండా ప్రతికూల పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్త లను వివరించడంలో విద్యార్థులు సఫలీకృతులయ్యారు. న్యూఢిల్లీలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్లో ఈనెల 23న జరిగిన కార్యక్రమంలో కేంద్ర సాంస్కృతిక శాఖమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ చేతుల మీదుగా జ్ఞాపికతో పాటు ప్రశంసా పత్రాలను రూ.1.50లక్షల నగదు బహుమతిని అందుకున్నారు.




ఆఫ్ డిజాస్టర్‌మేనేజ్ ఎంట్ జాతీయస్థాయిలో నిర ్వహించిన షార్ట్ ఫిల్మ్ పోటీల్లో ఏపి ఎస్‌ఆర్‌ఎం విద్యార్థులు ద్వితీయ బహుమతిని గెల్చుకున్నారు. వర్సిటీకి చెందిన సిని మేట్స్ క్లబ్‌లో సభ్యులైన ఇంజనీరింగ్ విద్యార్థులు దుర్వాసుల షణ్ముఖ శివ దుర్గేష్,షేక్ తహీర్,ఆవుల శివలు ప్రకృతి విపత్తులు భవిష్యత్ తరాలకు కల్పించా ల్సిన రక్షణ అనే అంశంపై తయారు చేసిన షార్ట్ ఫిల్మ్ ను జాతీయ స్థాయి పోటీలకు పంపారు. దేశం నలుమూలల నుంచి అందిన మొత్తం 74ఎంట్రీలను పరిశీలించిన న్యాయ నిపుణులు ఏపి ఎస్‌ఆర్‌ఎం

VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ Syed sumaya D/o Shaik Basha Residing at H.No. 14 - 5 - 88/80, ward 31, Vijayalakshmi puram, Bapatla Town, AP. Have Changed My Name from Syed Sumaya to Shaik Sumaya Banu for all Purposes.
(Ro.No.28782)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# దీపావళి పండుగ కానుకగా ఉచిత గ్యాస్ సిలెండర్ : ఎమ్మెల్యే మాధవి



**గుంటూరు క్రైమ్,అక్టోబర్ 25,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం దీపావళి పండుగ కానుకగా ఉచిత గ్యాస్ సిలెండర్ ప్రకటనతో మహిళల నుంచి పెద్దఎత్తున హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.శుక్రవారం గుంటూరు పశ్చిమలోని టిడిపి కార్యాలయంలో ఉచిత గ్యాస్ సిలెండర్ ప్రకటన పై ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో తెలుగు మహిళలతో కలసి ముఖ్యమంత్రి చంద్రబాబు ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా అది నెరవేర్చే క్రమంలో మరో ముందడుగు వేశారని,సంక్షేమం,అభివృద్ధి సమపాళ్ళలో నడుపుతున్న ప్రభుత్వం ఎన్డీయే కూటమి ప్రభుత్వం అన్నారు.అర్హులైన ప్రతి మహిళకు ఈ ఉచిత గ్యాస్‌సిలెండర్ పథకం అమలవుతుందన్నారు.దీనిపట్ల మహిళల నుండే కాక ప్రజలనుండి పెద్దఎత్తున హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయన్నారు.దీన్ని చూసి తట్టుకోలేక జగనోమ్మోహనరెడ్డి లాంటి వారు ఎన్ని విష ప్రచారాలు చేసిన ప్రజలందరూ తమవైపే ఉంటారన్నారు.సూపర్ సిక్స్ పథకాలను ఖచ్చితంగా అమలుచేస్తామన్నారు.భారతదేశంలోనే ఏపిని నెంబర్ వన్‌గా తయారుచేసేందుకు ప్రభుత్వం,అధికారులు కృషిచేస్తున్నాయని,గడిచిన 5ఏళ్ళలో ఈ రాష్ట్రం ఏమై పోయిందో రాష్ట్ర ప్రజలందరూ చూశారని,కానీ నేడు రాష్ట్రాభివృద్ధి చూసి,జగన్‌రెడ్డి మతి భ్రమించి నట్లు ఉందని,ప్రతి దాన్ని రాజకీయం చేయాలని చూస్తున్న జగన్‌రెడ్డి గతం మరిచినట్లు ఉన్నాడు.జగన్‌రెడ్డి పాలనలో రేపల్లెలో తన అక్కని వేధిస్తున్నారని అడ్డుకోబోయిన అమర్‌నాత్ అనే బిసి గౌడ కులానికి చెందిన బాలుడిపై పెట్రోల్ పోసి కాల్చేస్తే ఆ విషయం మీద కూడా జగన్ కనీసం స్పందించకుండా నేడు ప్రతిదానికి ప్రభుత్వం మీద విషయం చిమ్ముతున్నాడు అన్నారు.జగన్‌రెడ్డి పాలనలో మంత్రులు,ఎమ్మెల్యేల నుండి ప్రతి వైసీపీ కార్యకర్త కూడా మహిళలను ఇష్టానుసారం బూతులు తిట్టిన ఎన్ని అఘాయిత్యాలు చేసినవారిని కట్టడి చేయకుండా జగన్‌రెడ్డి నేడు మొసలి కన్నీరు కారుస్తున్నారన్నారు. దళితులను తన రాజకీయ మనుగడ కోసం వాడుకునేవాడు జగన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దళితుల మీద దాడులు,హత్యలు,అత్యాచారాలు కల్పించలేదా అని ఎమ్మెల్యే మాధవి ఘాటుగా ప్రశ్నించారు.విజన్ ఉన్న నాయకుడు పాలన ఎలా ఉంటుంది అనేందుకు మొన్న విజయవాడలో జరిగిన జాతీయ డ్రోన్ సమ్మిట్ సాక్ష్యమని,యావత్ దేశం మొత్తం అమరావతి వైపు చూసే విధంగా చంద్రబాబు చేశారన్నారు.కేంద్రం నుండి వేలాది కోట్లు అభివృద్ధికోసం రైల్వే మరియు రోడ్డు ప్రాజెక్టులు సాధించటమన్నారు.నీ దిక్కుమాలిన నీచ రాజకీయాల చూసే జగన్‌రెడ్డిని ప్రజలు 11సీట్లకు పరిమితం చేశారని ప్రతిపక్ష నాయకుడ కూడా కాకుండా,ఎమ్మెల్యే గానే కూర్చో బెట్టారన్న విషయం జగన్‌రెడ్డి గుర్తుంచుకొని మాట్లాడితే బాగుంటుంది అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హితవు పలికారు. కార్యక్రమంలో దాసరి జ్యోతి,డాక్టర్ కల్పన,నేపాక పద్మ,కార్పొరేటర్ శ్రీవల్లి,లాం నవమి, విజయలక్ష్మి, వకుల దేవి,మీనాక్షి,కరిమూన్,శోభారాణి,పాల్గొన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న శాసనసభ్యులు



**దుర్గి, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** అడిగొప్పల శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీఅమ్మ వారిని మాచర్ల, గురజాల, నర్సరావుపేట శాసనసభ్యులు దర్శించుకున్నారు. శుక్రవారం అమ్మవారి సన్నిధిలో వ్యాపారవేత్త వెన్న శ్రీనివాసరెడ్డి మొక్కుబడి వేడుకలకు హాజరైన శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి,యరపతినేని శ్రీనివాసరావు, డాక్టర్ చదవలవాడ అరవింద్‌బాబులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి వచ్చిన శాసనసభ్యులను ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త యాగంటి వెంకటేశ్వర్లు, కార్యనిర్వహణాధికారి సహాయకమీషనర్ సైదమ్మభాయిలు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనానికి తీసుకెళ్లారు. ప్రత్యేక పూజల అనంతరం శాసనసభ్యులను ఘనంగా సత్కరించారు.

# గ్రామాలలో ప్రజలను అప్రమత్తం చేయండి



దుర్గి, అక్టోబర్ 25, ప్రభాతవార్త : ప్రస్తుత సీజన్‌లో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని గ్రామాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు ఏచూరి సునీతా సాయిశంకర్ సూచించారు. మించాలపాడులో రెండు డయేరియా కేసులు గుర్తించిన నేపథ్యంలో పంచాయితీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి శుక్రవారం పలు సూచనలు చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రామాల్లో దండోరా వేయించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని తీసుకోవాలని, ఎద్దైనా అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే అందేవిధంగా చర్యలు తీసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపిడిఒ శివ ప్రసాద్, పిఆర్ ఎఈ హనుమంతరావు, ఎపివో గంగనబోయిన చిన్నవెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు లింగా రమేష్, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 28న శావల్యాపురంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రజాదర్బార్



**శావల్యాపురం,అక్టోబర్25,ప్రభాతవార్త:** ఈ నెల 28వ తేదీ మండలకేంద్రమైన శావల్యాపురం ఎంపిడివో కార్యాలయం వద్ద ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించు న్నారు. ప్రజా సమస్యలు సత్వర పరిష్కారమే లక్ష్యంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్ని శాఖల అధికారులు పాల్గొంటారని మండల ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

# సిపియం సీనియర్ నాయకుడు బొల్లు శంకరరావుమృతి

## - నివాళులర్పించిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, పార్టీ నాయకులు



**చిలకలూరిపేటరూరల్,అక్టోబర్25,ప్రభాతవార్త:** సిపియం సీనియర్‌నాయకుడు బొల్లు శంకరరావు (73) ఆకస్మికంగా మృతిచెందారు. మండలంలోని బొప్పూడి గ్రామంలో నివసిస్తున్నశంకరరావుకు గురువారం రాత్రి గుండెనొప్పి రావడంతో పట్టణంలోని ఆసుపత్రికి కుటుంబసభ్యులు తీసుకువచ్చారు. వైద్యం అందిస్తుండగా అర్ధరాత్రి శంకరరావు మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. అనంతరం ఆయన భౌతిక కాయాన్ని స్వగ్రామమైన బొప్పూడికి తీసుకొని వెళ్లారు. ఆయనకు భార్య ఇరువురు కుమార్తెలు ఉన్నారు. కాగా శుక్రవారం బొప్పూడి గ్రామంలో శంకరరావు భౌతికకాయాన్ని శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్, అప్పాపురం మస్తాన్, షేక్ బుజ్జి, బొల్లు రాంబాబు, బండనేని రాధా, హరి భాస్కరరావులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సాను భూతిని తెలియచేశారు. యంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ శంకరరావు భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా సిపియం జిల్లా కార్యదర్శి పాశం రామారావు శంకరరావు భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయనమాట్లా డుతూ శంకరరావు చిలకలూరిపేట పట్టణ సిపియం కార్యదర్శిగా,పల్నాడుజిల్లా రైతుసంఘం నాయకులుగా పనిచేశారని అన్నారు. శంకరరావు కు నివాళులు అర్పించిన వారిలో పార్టీ నాయకు లు గుంటూరు విజయ్ కుమార్, రాధాకృష్ణ, తాళ్లూరి బాబూరావు, పేరుబోయిన వెంకటేశ్వర్లు, నూతలపాటి కాళిదాస్, డి శివ కుమారి, జి మల్లేశ్వరి, లక్ష్మీశ్వరరెడ్డి, ఆంజనేయ నాయక్, నళినికాంత్, ఎస్ బాబు, పి భారతి, ఎ దుర్గా బాయి, ఫైరోజ్, ఎ సుబ్బారావు, తులసయ్య, హరిబాబు, నాగేశ్వరరావు, జరుగుల శంకరరావు, దొప్పలపూడి రమేష్‌బాబు, మాను కొండ రామారావు, ప్రజా సంఘాల నాయకులు ఎస్‌కె గౌస్, రావు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొని శంకరరావు భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరా మర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.

# 11మంది పేకాట రాయుళ్ళు అరెస్టు



**యడ్లపాడు, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కారుచోలా గ్రామంలో పేకాట ఆడుతున్న సమాచారంతో దాడులు నిర్వహించటం జరిగిందని ఎస్సై వి బాలకృష్ణ తెలిపారు. గురువారం రాత్రి ముందస్తు సమాచారంతో దాడులు చేయగా ఇందులో 11మందిని అదుపులోకి తీసుకోవటం జరిగిందని, వీరి వద్ద నుండి 32,590రూపాయలు నగదు స్వాధీనం చేసుకోవటం జరిగిందన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినచో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# సైబర్ నేరాలపై వ్యాసరచనా పోటీలు



**వేమూరు అక్టోబరు 25 (ప్రభాతవార్త) :** పాఠశాల విద్యార్థులకు సైబర్ నేరాల అరికట్టే విధానంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వేమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేమూరు ఎస్సై రవికిరణ్ మాట్లాడుతూ సమాజంలో పోలీసులు పాత్ర అమరులైన విధానాలు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసుల అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా

# జిల్లా పరిషత్ పాఠశాలకు కంప్యూటర్ బహుకరణ



**గురజాల, అక్టోబరు 25 ప్రభాతవార్త:** దాచేపల్లి జిల్లా పరిషత్ పాఠశాలకు శుక్రవారం ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు మాశెట్టి సాత్విక్ రామ్ ఆధ్వర్యాన జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘ ప్రధాన కార్యదర్శి చీదెళ్ల రాము చొరవతో సైదరాబాద్ రోటరీ క్లబ్ సభ్యుడు ఏలూరి పూర్ణచంద్రరావు సౌజన్యంతో కంప్యూటర్‌ను బహుకరించారు. ఈ సందర్భంగా సాత్విక్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులందరూ కంప్యూటర్‌ను సక్రమ పద్ధతిలో ఉపయోగించుకోవాలన్నారు. గతంలో మాదిరిగానే భవిష్యత్తులో కూడా విద్యార్థులకు ఉపయోగపడే కెరీర్ గైడెన్స్ లాంటి పలు కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దాచేపల్లి మండల ఆర్యవైశ్య సంగం అధ్యక్షుడు దేవరశెట్టి రమేష్, హెచ్ఎం రత్నం, బీజేపీ దాచేపల్లి మండల అధ్యక్షుడు మువ్వల మనోజ్, దేవరశెట్టి చంద్రశేఖర్, బాలు, గుర్రం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కెనరా బ్యాంకు నూతన బ్రాంచి ప్రారంభం

**గురజాల, అక్టోబరు 25 ప్రభాతవార్త:** పట్టణంలో శుక్రవారం నూతనంగా కెనరా బ్యాంకు ప్రారంభించారు. బ్యాంకు మేనేజర్ విజయలక్ష్మి దీప ప్రజ్వలన చేసి బ్యాంకును ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కెనరా బ్యాంకు ప్రభుత్వం గుర్తింపు పొందిన బ్యాంకు అని, భారత బ్యాంకు వ్యవస్థలో ఐదో స్థానంలో ఉందని చెప్పారు. ఈ బ్యాంకులో సేవింగ్ వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. హెల్త్ స్కీం కూడా ఉందని, రైతులకు ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ రామ్మోహనరావు, గురజాల బ్రాంచ్ మేనేజర్ జాన్సన్, మండల కన్వీనర్ సిద్దారపు గాంధీ, శివాని పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ రవికుమార్, లింగేశ్వరరావు, ఉడిపి రవి, రమణ తదితరులు పాల్గొన్నారు.

# మాతృ మరణాలు అరికట్టడానికి అధికారులంతా కృషి చేయాలి



**బాపట్ల,అక్టోబర్25,ప్రభాతవార్త:** మాతృ మరణాలు అరికట్టడానికి అధికారులంతా చర్యలు తీసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు.శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో మాతృ మరణాలపై సంబందిత వైద్య,ఆరోగ్యశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు నెలలుగా ఏడు మాతృ మరణాలు నమోదు కావడంపై క్షుణంగా ఆరా తీశారు.మరణాలకు కారణాలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. రక్తహీనత నివారణతోనే మాతృ మరణాలు పూర్తిస్థాయిలో అరికట్టవచ్చున్నారు. మహిళలు గర్భిణీలు కాగానే దస్త్రాలలో నమోదు చేయాలన్నారు.గర్భిణులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.గర్భిణీలకు రక్తహీనత ఉంటే ముందుగానే గుర్తించి మెరుగైన వైద్యం అందించాలన్నారు.అలాంటి వారికి ప్రణాళికబద్దంగా ముందస్తుగానే పౌష్టికాహారాన్ని అందించాలన్నారు.మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులకు ఆయన పలు సూచనలు చేశారు.వైద్యం అందించడంలో లోపాలను సవరించుకోవాలని ఆయన అన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, డిసిహెచ్ ఎస్ కో ఆర్డినేటర్ శేషుబాబు, డాక్టర్లు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం

**వేమూరు అక్టోబరు 25 (ప్రభాతవార్త) :** తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం వేమూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు చేతుల మీదుగా ప్రారంభం అవుతుందని వేమూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రకటనలు తెలియజేసింది. పార్టీ కార్యాలయంలో ఉదయం తొమ్మిది గంటలకు ఎమ్మెల్యే ఆనందబాబు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

# దోనేపూడి గ్రామంలో రీ సర్వేపై గ్రామసభ



**కొల్లూరు,అక్టోబరు 25 (ప్రభాతవార్త) :** మండల పరిధిలోని దోనేపూడి గ్రామంలో శుక్రవారం మండల తహశీల్దార్ బి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన రీ సర్వేపై గ్రామసభ నిర్వహించారు. సమావేశంలో 64అర్జీలు అందాయి. ఈ సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ ఎస్.శ్రీనివాసరావు, మండల సర్వేయర్ హర్షవర్ధన్, రైతులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సుకు 13 అర్జీలు



**యడ్లపాడు, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మర్రిపాలెం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదుస్సులో రైతులు 13 అర్జీలను అందజేయటం జరిగిందని తహశీల్దార్ విజయశ్రీ తెలిపారు. ఇందులో ప్రధానంగా భూములకు సంబంధించిన కొలతల వ్యత్యాసాలు, మ్యూటేషన్‌కు సంబంధించిన అర్జీలు రావటం జరిగిందన్నారు. శనివారం ఉదయం వంకాయలపాడు గ్రామంలో సదస్సు నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ అనురాధ, మండల సర్వేయర్ సురేంద్రనాథ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రహరీ గోడ బాగుచేయండి సారూ...



**తాడేపల్లి,అక్టోబర్ 25,ప్రభాతవార్త :** ప్రకాశం బ్యారేజి నుండి సీతానగరం వెళ్ళు రహదారి వెంబడి ఉన్న కృష్ణానది ఒడ్డున పుష్కరఘాట్ రోడ్డు ప్రహరీ గోడ (రైలింగ్‌వాల్) శిధిలావస్థకు చేరింది.ముఖ్యంగా ఈ సీతానగరం రోడ్డులో నిత్యం వందలాది వాహనాలు ప్రయాణిస్తూ ఉంటాయి. సాయంత్రం అయితే పర్యాటకంగా ఆహ్లాదకరంగా ఉండడం వల్ల ఈ రైలింగ్ వాల్ మీద నుండి కృష్ణాబ్యారేజ్ చూస్తూ అనేకమంది ఇక్కడకు వస్తూంటారు.ఎన్నో సంవత్సరాల నుంచి ఈ ప్రహరీ గోడ మరమ్మత్తులకు నోచుకోలేదు.ఇక్కడ చినజీయర్ స్వామి ఆశ్రమం,ప్రముఖ హైస్కూల్,ఎంతో ప్రసిద్ధి చెందిన దేవాలయాలు ఉండడం వల్ల అధికసంఖ్యలో ప్రజలు ఇక్కడకి వచ్చి పోతుంటారు.గోడకూలి ప్రమాదం జరగక ముందే అధికారులు స్పందించి తగు జాగ్రత్తలు తీసుకుంటారని స్థానికులు ఆశిస్తున్నారు.ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఇక్కడి పర్యాటక ప్రజలు కోరుకుంటున్నారు.

# పిట్టలవానిపాలెంలో పట్టభద్రల ఎమ్మెల్సీ ఓటర్లు నమోదు కేంద్రం ప్రారంభం



**పిట్టలవానిపాలెం,అక్టోబర్25,ప్రభాతవార్త:** పిట్టలవానిపాలెం మండల కేంద్రంలో ఉమ్మడి గుంటూరు - కృష్ణ జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు మరియు సలహా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని పట్టభద్రులు అందరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి తెలిపారు. శుక్రవారం పిట్టలవానిపాలెం మండల కేంద్రంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాల మేరకు గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కేంద్రం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న ఉమ్మడి గుంటూరు - కృష్ణా జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో 2021 నవంబర్ ఒకటో తేదికి ముందుగా డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రులు అందరూ తమ ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు.అందుకు సంబంధించిన ఫారం18 ఈ సలహా కేంద్రం వద్ద అందుబాటులో ఉన్నాయని ఈ ఫారం ని పూర్తి చేసి జతపరచవలసిన డాక్యుమెంట్స్‌ను జతపరిచి ఇక్కడే సమర్పించవచ్చని ఈ అవకాశాన్ని పట్టభద్రులందరూ ఉపయోగించుకొని తమ ఓటును నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులందరూ పాల్గొని డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకునే విధంగా కృషి చేయాలని మరి ముఖ్యంగా రేపటి నుంచి ప్రారంభమయ్యే టిడిపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రికార్డు స్థాయిలో నమోదు చేసుకునే విధంగా మనమందరమూ కలసి పనిచేద్దామని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు వెంకటపతిరాజు,గ్రామ పార్టీ అధ్యక్షులు నాయకులు,కార్యకర్తలు మండల పార్టీ కార్యాలయ సిబ్బంది ఎన్ గోపి మరియు పట్టభద్రులు పాల్గొన్నారు.

# పోలియో డే పై అవగాహన ర్యాలీ



**బొల్లాపల్లి,అక్టోబర్25,ప్రభాతవార్త:** రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ ఆధ్వర్యంలో మండలకేంద్రమైన బొల్లాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులచే ప్రపంచ పోలియో డే అవగాహన ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో కె. పార్వతి, క్లబ్ ప్రెసిడెంట్ గుమ్మా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. పుట్టిన ప్రతి బిడ్డకు వెంటనే పోలియో డ్రాప్స్ వేయించాలని చెప్పారు. కార్యక్రమంలో డైవర్సిటిఅండ్ఈక్విటీ జోనల్ ఛైర్మన్ ఆలా శ్రీనివాసరావు, కోశాధికారి షేక్ మస్తాన్, క్లబ్ సభ్యులు రాజారెడ్డి, ఎం. రమేష్, బి. వెంకటేశ్వరరెడ్డి, 108 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో శిక్షణ



**వినుకొండ,అక్టోబర్25,ప్రభాతవార్త:** వినుకొండ సబ్ డివిజన్ రైతుసేవా కేంద్రం సిబ్బందికి నైపుణ్య పెంపుదలపై శిక్షణా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా శిక్షణా కో ఆర్డినేటర్ ఎం. శివకుమారి పాల్గొని వరిలో చీడపీడల యాజమాన్యం గురించి వివరించారు. అలాగే ఉద్యాన శాఖాధికారి రసూల్ మిరపలో యాజమాన్య పద్ధతులు, ప్రభుత్వం అందిస్తున్న పథకాలు తెలియజేశారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారులు, రైతు సేవా సిబ్బంది పాల్గొన్నారు.

# పశుగణనే కాదు కుల జన గణన కూడా జరగాలి

**గుంటూరు విద్య,అక్టోబర్ 25,ప్రభాతవార్త :** రాష్ట్రప్రభుత్వం నేటి నుండి రాష్ట్రంలో పశు గణన,గేదెలు,గొర్రెలు,కుక్కలు,మేకలు,పందులు కోళ్ళు,పెంపుడు జంతువుల గణన చేసే కార్యక్రమం మొదలు పెట్టడం జరిగిందని,పశుగణనే కాదు కులజన గణన కూడా జరగాలని సోషల్ యాక్టివిస్తు చింతా రాంప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు.సిటీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో చింతా రాంప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను ఎన్నోసార్లు ఎన్నో విధాలుగా జన గణన,కుల గణన చేయాలని ఉద్యమాలు చేస్తున్నా పట్టించుకోలేదని విమర్శించారు.పశుగణనతో పాటు కుల జన గణన కూడా ముఖ్యమన్నారు.జనగణన వలన బిసి,ఎస్సీ,ఎస్టీ మైనార్టీల ప్రజలకు వారి వారి జనాభా ను బట్టి విద్య,ఉద్యోగ,రాజకీయ,ఆర్థిక రంగాల్లో రిజర్వేషన్లను అమలు జరపటం వలన దేశం సమూలంగా అభివృద్ధి జరగటానికి అవకాశం ఉంటుందని వెల్లడించారు.కాబట్టి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే జనగణన దానిలో భాగంగా కుల గణన చేయాలని సోషల్ యాక్టివిస్ట్ చింతా రాంప్రసాద్ బహుజన మహాసేన రాష్ట్ర అధ్యక్షుడు వర్ధన్ యాదవ్‌లు డిమాండ్ చేశారు.

# రూరల్ సిఐకు అవార్డు అందజేత



**చిలకలూరిపేట,అక్టోబర్25,ప్రభాతవార్త:** మండలంలోని జాతీయ రహదారిపై గొర్రెలమండీ ప్రాంతంలో వ్యాపారం ముగించుకొని ఆటోలో వెళుతున్న గొర్రెల వ్యాపారి వద్దనుంచి గుర్తు తెలియని వ్యక్తులు ఆటోలో ప్రయాణిస్తూ ఆ వ్యాపారి వద్ద నుంచి గొర్రెలు అమ్ముకున్న సొమ్మును లాక్కొని ఆటో ఆపి వారు దిగి వెళ్లారు. ఈ విషయంపై రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఆ వ్యాపారి పిర్యాదు చేశారు. వెంటనే రూరల్ సిఐ బి సుబ్బనాయుడు ఆధ్వర్యంలో రూరల్ ఎస్ఐ అనిల్‌కుమార్ తన బృందంతో డబ్బు దోపిడిచేసిన ఆరుగురు ముఠాను 24గంటలలో పట్టుకొని వారి వద్దనుంచి ఆ మొత్తాన్ని రికవరీ చేశారు. కాగా జిల్లా ఎస్పి కె శ్రీనివాసరావు, అడిషనల్ ఎస్పి సంతోష్‌లు రూరల్ సిఐ సుబ్బనాయుడుని అభినందించి అవార్డు అందచేశారు.

# వంద రోజులు పని కల్పించేలా పనులు గుర్తించాలి : ఎంపిపి



**నూజెండ్ల,అక్టోబర్25,ప్రభాతవార్త:** గ్రామాల్లో ప్రజలందరికీ వంద రోజులు పని కల్పించే విధంగా పనులు గుర్తించాలని ఎంపిపి మేడం జయరామిరెడ్డి అన్నారు. మండలకేంద్రమైన నూజెండ్ల ఎంపిడివో కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లుకు శిక్షణా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు ఆయా గ్రామాల్లో 7 రిజిస్టర్స్ అప్డేట్ చేయాలలని, ప్రతి గ్రామంలో 40 సోక్‌పిట్స్ గుర్తించాలని ఎంపిడివో ఉమాదేవి ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో పిఆర్ ఏఈ అల్లా భక్షు, ఏపీవో ఆంజనేయరాజు, టెక్నికల్ అసిస్టెంట్ భాస్కర్‌రెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కాపునాడు సేవా సమితి మండల అధ్యక్షునిగా మనోజ్‌కుమార్ నియామాంకం



**పెదకాకాని, అక్టోబర్25,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రకాపునాడు సేవాసమతి తరుపున గుంటూరుజిల్లా పెదకాకాని గ్రామానికి చెందిన కాపునాయకులు తిరుమలశెట్టి మనోజ్‌కుమార్ ని రాష్ట్ర కాపునాడు సేవాసమితి పెదకాకాని మండల అధ్యక్షులుగా నియమించటం జరిగింది.శుక్రవారం ఉదయం నీమంక పత్రాన్ని రాష్ట్ర కాపునాడు సేవాసమతి జాతీయ అధ్యక్షులు మల్లెల శివనాగేశ్వరరావు. మనోజ్ కుమారికి అందజేశారు.ఈసందర్భంగా మనోజ్‌కుమార్ మాట్లాడుతూ కాపునాడు సేవాసమితి సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని, కాపునాడు సంఘం యొక్క నియమా,నిబంధనలతో నడుచుకుంటానని తెలిపారు.కాపుకులం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ఈకార్యక్రమంలో కాపునాడు సేవా సమితి నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



**శావల్యాపురం,అక్టోబర్25,ప్రభాతవార్త:** ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఎంపిడివో సీతారామయ్య అన్నారు. మండలంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, వెలుగు కార్యాలయం, సచివాలయాలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఆయా కార్యాలయ రికార్డులు తనిఖీ చేశారు. ఆయన వెంట పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

# గురుకుల విద్యార్ధులకు వ్యాసరచన పోటీలు



**యడ్లపాడు, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బోయపాలెం గ్రామ సమీపంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులకు శుక్రవారం వ్యాసరచన పోటీలునిర్వహించటం జరిగిందని ఎస్సై వంకాయలపాటి బాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు సైబర్ నేరాల నివారణలో యువత యొక్క ముఖ్య పాత్ర మరియు పరిసరాల సంరక్షణలో పోలీసులకు ఎదురయ్యే సమస్యలు గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించటం జరిగిందన్నారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వీధిలైట్లకు మరమ్మత్తులు



**వినుకొండ,అక్టోబర్25,ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రధాన రహదారులు వెంట వెలగని వీధిలైట్లను తొలగించి మరమ్మత్తు పనులు ప్రారంభించినట్లు మున్సిపల్ కమీషనర్ సుభాష్‌చంద్రబోస్ తెలిపారు. పుర ప్రజల భద్రత, సౌకర్యార్థం పని చేయని లైట్లను తొలగించి మరమ్మత్తులు చేపట్టమని ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ఆదేశాల మేరకు వీధి దీపాల మరమ్మత్తు పనులు చేపట్టడం జరిగినట్లు కమీషనర్ పేర్కొన్నారు.

# పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీఠ

## - ఎమ్మెల్యే అరవింద్‌బాబు

**నరసరావుపేట, అక్టోబరు 25 ప్రభాతవార్త :** రాష్ట్రంలో పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పెద్దపీఠ వేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే అరవింద్‌బాబు అందజేశారు.



మొత్తం 12 మంది బాధితులకు రూ.10.65 లక్షలు విలువ కలిగిన చెక్కులను అందజేశారు. లబ్దిదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పేద ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం అనేక చర్యలను తీసుకుంటుందన్నారు. 108, 104 వాహనాలను మరింత అధునాతన పరికరాలతో రూపొందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ వైద్యశాలలోనూ ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలోకి రానటువంటి అనేక జబ్బులకు వైద్యసేవలు పొందినవారు అప్పులపాలు కాకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వారిని ఆదుకునేందుకు సిఎంఆర్‌ఎఫ్ నిధులను అందిస్తున్నారని తెలిపారు. త్వరగా కోలుకొని ఆరోగ్యంగా లబ్దిదారులు వారి కుటుంబాలతో గడపాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆకాంక్షించారు.

# ఉపాధిహామీ పథకం పనులపై సామాజిక తనిఖీ

**ఈపూరు, అక్టోబర్25, ప్రభాతవార్త:** మండలం లోని ఆయా పంచాయితీ పరిధిలో జరిగిన ఉపాధిహామీ పథకం పనులపై సామాజిక తనిఖీ అనంతరం ప్రజావేదిక ఎంపిడివో కార్యాలయం నందు శుక్రవారం నిర్వహించారు. ఈ ప్రజావేదికలో రూ. 95,790లు రికవరీకి ఆదేశించినట్లు పీడి సిద్ది లింగమూర్తి పేర్కొన్నారు.



# మక్కెన అంజయ్య మృతి



నూజెండ్ల, అక్టోబర్25, ప్రభాతవార్త: నూజెండ్ల గ్రామానికి చెందిన మక్కెన అంజయ్య అనారోగ్య కారణంగా శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు అంజయ్య పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలతో నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆర్డీ డాక్టర్ సుచిత్ర

**రాజుపాలెం, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని



గుంటూరు వైద్య ఆరోగ్యశాఖ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ సుచిత్ర ఆకస్మికంగా సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో అందుతున్న వైద్యసేవలను డాక్టర్ రవితేజ నాయక్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్యను పెంచాలన్నారు. వ్యాధి నిరోధక టీకాల లక్ష్యాలు నూరుశాతం పూర్తి చేయాలన్నారు. ఓపి గురించి అడిగి తెలుసుకున్నారు. గర్భిణీలు పిల్లలకు సరైన సమయంలో టీకాలు వేసేలా అవగాహన కల్పించాలన్నారు. అంటువ్యాధులు పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ నరసింహారావు, మహేష్‌బాబు, ఆరోగ్య పర్యవేక్షకులు జీవన్‌రావు, ఉషారాణి పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన తేళ్ల సుబ్బారావును పరామర్శించిన ఎమ్మెల్సీ

**చిలకలూరిపేటటౌన్, అక్టోబర్25, ప్రభాతవార్త:** చిలకలూరిపేట మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్ తేళ్ల సుబ్బారావు రోడ్డు ప్రమాదంలో గాయపడిన సంగతి విదితమే. కాగా శుక్రవారంశాసనమండలి సభ్యుడు మర్రి రాజశేఖర్, మురికిపూడి సొసైటీ అధ్యక్షుడు సోమేపల్లి వెంకటసుబ్బయ్యలు సుబ్బారావు నివాసానికి వెళ్లి పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని మర్రి రాజశేఖర్ సుబ్బారావుకు సూచించారు.



# ఇంటిని,పార్టీని చక్కదిద్దుకోలేని వైసిపి అధినేత జగన్

## -జనసేన రాష్ట్ర నాయకుడు పెంటేల బాలాజీ

చిలకలూరిపేట, అక్టోబర్25, ప్రభాతవార్త: కన్న తల్లికి, తోడబుట్టిన చెల్లికి న్యాయం చేయలేని వైసిపి అధినేత జగన్ రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టటానికి ప్రయత్నిస్తున్నారని, నీతి వాక్యాలు వల్లెవేస్తున్నారని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ విమర్శించారు. శుక్రవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మాట తప్పను, మడెం తిప్పను అని పదేపదే చెప్పే వైసిపి అధినేత జగన్ తన స్వంత కుటుంబంలోని తల్లి, చెల్లి విషయంలోనే మాటతప్పి మడెం తిప్పారన్నారు. ప్రేమతో చెల్లికి ఆస్తులు ఇస్తానని అవగాహన ఒప్పందం కుదుర్చుకొని ఇప్పుడు మాట తప్పారని అన్నారు. తల్లికి, చెల్లికి కూడా న్యాయం చేయలేని వ్యక్తి జగన్‌అని, అందుకే ఆయన ముఖ్యమంత్రిగా పనికిరాడని ప్రజలు గత ఎన్నికల్లో స్పష్టమైన తీర్పును ఇచ్చారని, అయినా ఆయన ప్రవ ర్తనలో మార్పురాలేదని అన్నారు. రాష్ట్రంలో ఏ సంఘటన జరిగినా రాజకీయ లబ్దిపొందేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తల్లిని, చెల్లిని ఇంట్లోనుంచి బయటకుపంపి కేసులు పెట్టి కోర్టులకెక్కించిన మాజీ ముఖ్యమంత్రి జగన్ మహిళల రక్షణ గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇది ఇలాగే కొనసాగితే రానున్న రోజులలో వైసిపి ఖాళీ కావడం ఖాయమని అన్నారు. తన ఇంటిని, పార్టీని చక్కబెట్టుకోలేని జగన్ ప్రజాభీష్టం మేరకు జనరంజక పాలన కొనసాగిస్తున్న కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు.



# ఆర్టీసి ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తాం

## -ఆర్టీసి ఈడి జి వెంకటేశ్వర్లు

చిలకలూరిపేట, అక్టోబర్25, ప్రభాతవార్త: ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడానికి ఎపియస్‌ఆర్‌టిసి సంసిద్ధంగా ఉందని ఆ సంస్థ



ఈడి జి వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం ఆయన చిలకలూరిపేటలో విస్తృతంగా పర్యటించారు. చిలకలూరిపేట నుంచి విజయవాడ వెళ్లే బస్‌లో ప్రయాణించి ప్రయాణికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బస్టాండ్ ప్రాంగణంలో సౌకర్యాలు, ప్రయాణికుల సమస్యల గురించి ఆరా తీసారు. కళామందిర్ సెంటర్ ప్రాంతంలో పర్యటించి స్దానిక ఆర్‌టిసి ప్రయాణికుల నుంచి సూచనలు, సలహాలు అడిగి తెలుసుకున్నారు. డిపో ఆవరణలో కార్మికులు, సిబ్బందిని అడిగి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిరంతరం ప్రయాణీకులు భద్రత, సౌకర్యాలకు ఆర్‌టిసి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. అత్యధికమంది ప్రయాణికులు కళామందిర్ సెంటర్‌నుంచి ప్రయాణిస్తున్నారని, వారికి విజయవాడకు వెళ్లేందుకు మరిన్ని సర్వీసులు పెంచాలని కోరినట్లు వెల్లడించారు. ప్రయాణీకుల రద్దీల వేళల్లో మరిన్ని సర్వీసులు పెంచడానికి అధికారులతో చర్చించి పెంచుతానని ఈ సందర్భంగా వివరించారు. ఆర్‌టిసి ప్రవేశపెట్టిన కార్గో సర్వీసులకు విస్త్రతంగా ప్రజలలోకి తీసుకువెళ్లాలని, సేవలు మరింతగా పెంచాలని సూచించారు. సమయపాలన పాటించాలని, ప్రయాణికుల సూచనలు, సలహాలు స్వీకరించి మెరుగైన సేవలను అందించాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ప్రయాణికులు తమ సమస్యలను టోల్‌ఫ్రీ నెంబర్ 149కు తెలియచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో నరసరావుపేట ఆర్‌టిసి ఉన్నతాధికారి ఎన్‌వి శ్రీనివాసరావు, స్దానిక డిపో మేనేజర్ సింహాద్రి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలను పరిరక్షించేందుకు పోలీసులు అహర్నిశలు కృషి చేయాలి : బాపట్ల జిల్లా ఎస్పీ

**బాపట్ల, అక్టోబర్25, ప్రభాతవార్త:** సమాజంలో శాంతి భద్రతలను పరిరక్షించేందుకు పోలీసులు అహర్నిశలు కృషి చేయాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అన్నారు. శుక్రవారం జిల్లాలలోని పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీస్ సిబ్బందికి ప్రస్తుత సమాజంలో పోలీసులు ఎదుర్కొంటున్న సవాళ్లు అను అంశంపై వ్యాసరచన పోటీలను పోలీస్ అధికారులు నిర్వహించారు. ఈ పోటీలలో పోలీస్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఒక కుటుంబం ఉంటుంది కాని పోలీస్ మాత్రం తన కుటుంబంతో పాటు సమాజాన్ని కూడ తన కుటుంబంలో భాగంగా భావిస్తాడన్నారు. అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకున్నప్పుడు ప్రజల ప్రాణాలను రక్షించేందుకు తమ ప్రాణత్యాగా



లకు కూడా వెనుకాడరని తెలిపారు. పోలీస్ సిబ్బందిలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ప్రస్తుత సమాజంలో ప్రజల భద్రత, రక్షణ కోసన పోలీసులు పాటు పడుతున్న తీరును ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో ప్రస్తుత సమాజంలో పోలీసులు ఎదుర్కోంటున్న సవాళ్లు అను అంశంపై పోలీస్ సిబ్బందికి వ్యాసరచన పోటీలలో మంచి ప్రతిభ కనబర్చిన సిబ్బందికి ప్రశంసాపత్రాలు బహుమతులు అందజేస్తామని తెలిపారు.

# ప్రజలు ఆర్టీసీ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే జూలకంటి

**మాచర్ల, అక్టోబరు 25 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ కల్పిస్తున్న సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శుక్రవారం మాచర్ల ఆర్టీసీ బస్టాండ్ నుంచి నూతనంగా ఎనిమిది బస్సు సర్వీసులను ఆయన ప్రారంభించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రయాణికుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని మాచర్ల డిపోకు ఎనిమిది నూతన బస్సులను కేటాయించడం హర్షణీయమన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి తర్వాత బెంగళూరు, చెన్నైలతోపాటు మంగళగిరిలోని ఎయిమ్స్‌కు ఆర్టీసీ సేవలు పల్నాడు ప్రాంత ప్రజలు పొందేందుకు బస్సు సర్వీసులను ఏర్పాటు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొమెర దుర్గారావు, ఎనుముల కేశవరెడ్డి, మద్దిగపు వెంకటరామిరెడ్డి, సంభోజి వేణు, కొమెర శివ, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రతి నలుగురిలో ఒకరు తెదేపా సభ్యుడై ఉండాలి

## -ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**మాచర్ల, అక్టోబరు 25 ప్రభాతవార్త:** నియోజక వర్గంలో ప్రతి నలుగురిలో ఒకరు తెలుగుదేశం పార్టీ ప్రాథమిక సభ్యత్వం తీసుకునేలా లక్ష్యాలను ఏర్పరచుకొని ప్రతి కార్యకర్త పని చేయాలని మాచర్ల శాసనసభ్యులు జూల కంటి బ్రహ్మానందారెడ్డి అన్నారు. శుక్రవారం మాచర్ల పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ నుంచి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. వెల్దుర్తి మండల కేంద్రంతోపాటు, మాచర్ల పట్టణం, ఒప్పిచర్ల గ్రామాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాలు జరుగుతాయన్నారు. గతంలో పార్టీ సభ్యత్వ నమోదు చేసుకున్న వారికి ప్రమాదబీమా రూ.2 లక్షలుగా ఉందని, దానిని రూ.5 లక్షలకు పెంచినట్లు పేర్కొన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని విధంగా సభ్యులు తెలుగుదేశం పార్టీకి ఉన్నారన్నారు. కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పలు కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గ్రామస్థాయి నుంచి ప్రతి ఒక్క కార్యకర్త ఒక యజ్ఞంలా అకుంఠిత దీక్షతో పని చేయాలన్నారు.



# బయటి ఆహారం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఏఈ గౌతమి

## -పలు రెస్టారెంట్లు తనిఖీ చేసిన మున్సిపల్ అధికారులు

**మాచర్ల, అక్టోబరు 25 ప్రభాతవార్త:** మార్కెట్లోని దుకాణాల్లో అమ్మే బయటి ఆహారం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎన్విరాన్‌మెంట్ శానిటేషన్ ఏఈ గౌతమి అన్నారు. సీజనల్ వ్యాధులు, డయేరియా ప్రబలుతుండటంతో శుక్రవారం పట్టణంలోని పలు దుకాణాలను, రెస్టారెంట్లను మున్సిపల్ అధికారులు తనిఖీలు చేపట్టారు. పట్టణంలోని రింగురోడ్డు సెంటర్లోని బేకరి రెస్టారెంట్లో తనిఖీలు నిర్వహించగా బూజు పట్టిన ఆహార పదార్థాలు వెలుగు చూశాయి. దీంతో నిర్వాహకులపై మున్సిపల్ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బూజు పట్టిన ఆహార పదార్థాలపై బ్లీచింగ్ చల్లి వాటిని పడేశారు. బేకరీ యాజమాన్యంపై రూ.15 వేలు జరిమానా విధించినట్లు అధికారులు పేర్కొన్నారు. అపరిశుభ్ర వాతావరణంలో నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను తినడం వల్ల వ్యాధులు వస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ తనిఖీల్లో ఎన్విరాన్‌మెంట్ శానిటేషన్ ఏఈ గౌతమి, సచివాలయ కార్యదర్శి బోస్ తదితర మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# సచివాలయ సిబ్బంది కార్యాలయానికి అందుబాటులో ఉండాలి

## -డ్వామా పీడీ, మండల ప్రత్యేక అధికారి: సిద్ధలింగమూర్తి

**కారంపూడి, అక్టోబరు 25 ప్రభాతవార్త:** సచివాలయ సిబ్బంది కార్యాలయానికి



అందుబాటులో ఉంటూ ప్రజలు సేవలు అందించాలని డ్వామా పీడీ, మండల ప్రత్యేక అధికారి సిద్ధలింగమూర్తి అన్నారు. శుక్రవారం కారంపూడి సచివాలయం-1ని తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది ఎవరి విధులు వారు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. సచివాలయాలకు కొంత సిబ్బంది కొరత ఉందని, కొరత భర్తీ చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి రోగుల వివరాలు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. వ్యాధులు ప్రబలుతున్నాయని వైద్యసిబ్బంది గ్రామాలకు అందుబాటులో ఉంటూ వైద్యసేవలు అందించాలని వైద్యాధికారులకు సూచించారు. అతిసార, విషజ్వరాలు విజృంభించకుండా వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. కారంపూడిలోని జిల్లా పరిషత్ హైస్కూల్, మండల పరిషత్ మెయిన్ పాఠశాలలో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఘంటా శ్రీనివాసరెడ్డి, మండల విస్తరణాధికారి సత్యప్రసాద్, ఎంఈఓ రవికుమార్, ఏపీఓ కోటిరెడ్డి, కార్యదర్శి కసిన్యానాయక్ పాల్గొన్నారు.


# ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం

**కారంపూడి, అక్టోబరు 25 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కారంపూడిలోని సచివాలయం-2లో ఉచిత ఆయుర్వేదిక్ వైద్య శిబిరం శుక్రవారం జరిగింది. వైద్యాధికారి కె.ఉదయలక్ష్మి ఆధ్వర్యంలో 9వ ఆయుర్వేదిక్ డే సందర్భంగా క్యాంపును నిర్వహించారు. వైద్యశిబిరంలో రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యం ప్రాచీన వైద్యమని అన్నారు. ప్రస్తుతం ఆయుర్వేద వైద్యం దీర్ఘకాలిక వ్యాధులకు మంచి ఔషధాలు తయారు చేసి అందించడం జరుగుతుందని తెలిపారు. వైద్యశిబిరంలో సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వామి పడిపూజ

**తెనాలి, అక్టోబరు 25 (ప్రభాతవార్త) :** హరిహరసుతుడు పంబా బాలుడు పదునెట్టాం బడిపై చిన్ముద్ర దారిగా కొలువై నియమ నిష్టలతో ఇరుముడిదారులై సన్నిధానమునకు చేరుకునే స్వాములకు అత్యంత ప్రీతి పాత్రుడు అయ్యప్ప స్వామి అని, ఆ స్వామిని నమ్ముకుని, మాలధరించే స్వాములకు నిత్య సద్ది నైవేద్యం నిరంతరాయంగా ఏర్పాటు చేస్తున్నామని దుర్గా హరిబాబు గురుస్వామి పేర్కొన్నారు. స్థానిక బాలాజీరావుపేట కొలివరం శివారులోని అయ్యప్పపురంలో సకల దేవతా సమాహారమై వేంచేసియున్న ప్రధాన అయ్యప్ప దేవాలయంలో మాలదారులైన స్వాములకు, పలాపేక్ష రహితంగా నిత్యము సద్దినైవేద్యం ఏర్పాటు చేయడం జరిగిందని, శుక్రవారం దుర్గా హరిబాబు శాస్త్రి మీడియాకు వివరించారు. ఈనెల 8 వేతది నుండి ప్రారంభమైన నిత్య సద్ది సేవలు జనవరి 17వరకు ప్రతి నిత్యం మధ్యాహ్నం ఒంటి గంటకు ప్రారంభమై మూడు గంటల వరకు కొనసాగుతాయి అన్నారు. ప్రతి బుధవారం రాత్రి ఆలయ ప్రాంగణంలో పడిపూజ, స్వాములకు బిక్ష ఉంటాయన్నారు. మండల దీక్ష చేసే స్వాములకు అనుకూలంగా నిత్య సద్ది సేవలు దాతలైన భక్తుల ప్రోత్సాహంతో కొనసాగిస్తున్నామన్నారు.



# ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా నిర్వహించండి

## -స్పెషల్ బ్రాంచి సిఐ రాంబాబు

**పొన్నూరు, అక్టోబరు 25, ప్రభాతవార్త:** మాల మహాసభ ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీ సాయంత్రం 4గంటలకు నిర్వహించే మాలల యుద్ధభేరి సభను ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం లేకుండా నిర్వహించుకోవాలని స్పెషల్ బ్రాంచి సిఐ సిహెచ్ రాంబాబు నాయకులకు విజ్ఞప్తి చేశారు. స్థానిక రేపల్లె బస్టాండ్ సెంటర్‌లో నిర్వహించే సభా ప్రాంగణాన్ని శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా సభ ఎక్కడ నిర్వహిస్తారు. సభ పొడవు, వెడల్పు ఎంత ఉంటుంది. ఎంత మంది జనాభా వచ్చే అవకాశం ఉంది తదితర విషయాలను అడిగి తెలుసుకొన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా వాహనాలు వెళ్ళేందుకు దారి వదిలిపెట్టి స్టేజి నిర్మాణం చేసుకోవాలని పోలీసులు సూచించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సిఐ కేశన రవి కిరణ్, అర్బన్, రూరల్ ఎస్సైలు వాగాల శ్రీహరి, గండు కిరణ్‌బాబు, నాయకులు అక్కిదాసు జోసఫ్, ఎడ్ల వందనం తదితరులున్నారు.



# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోండి : మునిసిపల్ కమిషనర్

**పొన్నూరు, అక్టోబరు 25, ప్రభాతవార్త:** పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే



వ్యాధుల బారి నుంచి తప్పుకోవచ్చని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు సూచించారు. మునిసిపాలిటి నుంచి సరఫరా చేసే తాగునీరు కూడా క్లోరినేషన్ చేసి, నాణ్యమైన నీటిని అందిస్తున్నామన్నారు. నీటి వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని సూచించారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. వార్డుల్లో పిచ్చిమొక్కలు, ముళ్ళపొదలను తొలగించారు. బ్లీచింగ్, సున్నం పిచికారి చేశారు. దోమల నివారణకు మునిసిపాలిటీ ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కాలువల్లో ఉన్న సిల్ట్‌ను తొలగించామన్నారు. అయితే కొంతమంది చెత్తా చెదారాలను ఇప్పటికీ కాలువల్లో వేస్తున్నారు. దీనితో దోమల వృద్ధికి కారణంగా మారుతున్నాయన్నారు. ఇప్పటికైనా చెత్తా చెదారాలను కాలువల్లో పడేయకుండా మునిసిపల్ ట్రాక్టర్లు, పుష్‌కార్టులకు అందజేయాలన్నారు.

# పల్లె పండుగ పనులు పరిశీలించిన ప్రాజెక్టు డైరెక్టర్

**పొన్నూరు, అక్టోబరు 25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాచవరం, పెదపాలెం, పచ్చలతాడిపర్రు గ్రామాలను జిల్లా నీటి యాజమాన్య ప్రాజెక్టు డైరెక్టర్ శివశంకర్ శుక్రవారం సందర్శించారు. ఆయా గ్రామాల్లో ఇటీవల పల్లె పండుగ కార్యక్రమంలో ప్రారంభించిన సీసీ రోడ్లను, పలు కార్యక్రమాలకు చేసిన శంఖుస్థాపనలను ఆయన పరిశీలించాఉ. వాటి నాణ్యతను తనిఖీ చేశారు. మాచవరం, పెదపాలెం గ్రామాల్లో ప్రారంభించిన సీసి రోడ్లను, పెదపాలెంలోని అమృత సరోవర్ ట్యాంక్‌ను, పచ్చలతాడిపర్రు గ్రామంలో హార్టికల్చర్ ప్లాంటేషన్‌ను పరిశీలించారు. వీటి వినియోగం గురించి అడిగి తెలుసుకొన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం సిబ్బందికి పలు సూచనలు చేశారు.



# ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే డయేరియా మృతులు

## -మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

**నరసరావుపేట క్రైం, అక్టోబరు 25 ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే డయేరియా



మృతులు పెరుగుతున్నారని, కనీసం త్రాగునీరు ఇవ్వలేని చేతకాని ప్రభుత్వం పాలనలో ఉండటం ప్రజల దురదృష్టకరమని మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తన క్యాంప్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. దాచేపల్లి లోని అంజనాపురంలో డయేరియాతో ఇద్దరు చనిపోవడం బాధాకరమన్నారు. ఇందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. కొద్ది రోజుల క్రితమే పిడుగురాళ్ళ లెనిన్‌నగర్‌లో డయేరియాతో ఐదుగురు చనిపోవడం జరిగిందన్నారు. కాలుషిత నీటిని సరఫరా చేయడం వలనే ఇటువంటి పరిస్థితి నెలకొంద న్నారు. మంచినీటిని కూడా సక్రమంగా ఇవ్వలేని పాలకులు ప్రజలకు ఏం చేస్తారని ప్రశ్నించారు. స్థానిక ప్రజలు కౌన్సిలర్లు, అధికారులు, ప్రభుత్వానికి మంచినీరు కలుషితం అవుతుందని మొరపెట్టుకున్నా వినలేదన్నారు. కలుషిత నీరు త్రాగి చివరకు చనిపోతే ఇప్పుడు పరామర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. వైన్స్‌లలో, మైనింగ్‌లలో, ఇసుక సరఫరాలో ఎంత దోచు కున్నాం...ఎలా పంచుకున్నాం. ..పేకాట క్లబ్‌లు ఎలా పెడదాం...బెల్టుషాపులు ఎక్కడా పెట్టాలి అనే విషయాలపై ఉన్న శ్రద్ధ ప్రజల ఆరోగ్యంపై, వారికి అందే మంచినీటిపై లేకపోవడం దారుణమన్నారు. వైద్య కళాశాలను, ప్రభుత్వ హాస్పటల్స్‌ను గత వైకాపా ప్రభుత్వం తీసుకువచ్చిందని, వాటిని ప్రజలకు వినియో గంలోకి తీసుకురావాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో వేసిన బోరు నుండి నీటిని ఆపి కలుషిత బోరింగ్ నుండి కేవలం అక్కస్సుతో మంచినీటిని సరఫరా చేయడం వలన రెండు నిండు ప్రాణాలు పోయాయన్నారు. ఇప్పటికైనా కళ్ళు తెరవాలని, ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి కోరారు.

# నిరుపేద మహిళకు అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో10కేజీల బియ్యం అందజేత

**కర్లపాలెం, అక్టోబర్25, ప్రభాతవార్త:** అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషన్ అధ్యక్షులు గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు. కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం తెలగపాలెంలోని నిరుపేద మహిళకు 10కేజీల బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం నిత్యవసర సరుకులు, దుప్పట్లు అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని అన్నారు. జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు చిలకల సురేంద్ర మాట్లాడుతూ క్రమం తప్పకుండ ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు చేస్తున్న అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సుభాని, షేక్ ఇబ్రహీం, షేక్ హబీబ్, షేక్ జిలాని, షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.



# 27నుండి రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలు

**రొంపిచర్ల, అక్టోబరు 25 ప్రభాతవార్త :** రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలను గుంటూరులో ఈ నెల 27వ తేదీన నిర్వహిస్తున్నట్లు పల్నాడు జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ కార్యదర్శి వై.వి.సుబ్బారెడ్డి శుక్రవారం తెలియజేశారు. ఈ పోటీలకు సంబంధించిన వివరాలను వారు తెలిపారు. 5వ మాస్టర్ స్టేట్ స్విమ్మింగ్ పోటీలు ఆదివారం జరుగుతాయన్నారు. 25-29 సంవత్సరాలు, 30-34 సంవత్సరాలు, 35-39 సంవత్సరాలు, 40-44 సంవత్సరాలు, 45-49 సంవత్సరాలు, 50-54 సంవత్సరాలు, 65-69 సంవత్సరాలు, 70-74 సంవత్సరాలు, 75-80 సంవత్సరాల విభాగాలలో పోటీలు జరుగుతాయన్నారు. పురుషులు, మహిళలకు సంబంధించి వేర్వేరుగా జరిగే ఈ పోటీలలో పాల్గొనేవారు 8296374963 సెల్ నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

# వాసవీసేవాసంఘ ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష పూజలు



**చిలకలూరిపేట, అక్టోబర్25,ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీవాసవీ జ్ఞానమందిరంలో గురువారం రాత్రి శ్రీ వాసవీ సేవాసంఘ్ ఆధ్వర్యంలో అమ్మవారి జన్మనక్షత్రమైన పునర్వసునక్షత్రం సందర్భంగా అమ్మవారికి విశేషపూజలు నిర్వహించారు. అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు కొత్త కోటేశ్వరరావు, కార్యదర్శి కొప్పురావూరి కుమార్, కోశాధికారి గ్రంధి సుబ్బారావు, సహయ కార్యదర్శి పొట్టి శ్రీనివాసరావు, ఆర్యవైశ్య సంఘనాయకులు చిలకల రామలింగేశ్వరరావు, కొప్పురావూరి నాగేశ్వరరావు, దామిశెట్టి నాగేంద్రం, పసుమర్తి సూర్యం, చేవూరి కృష్ణమూర్తి, కనమర్లపూడి రమేష్, రాచుమల్లు సూర్యారావు, తవ్వా నాగమల్లేశ్వరరావు పలువురు ఆర్యవైశ్య సంఘ నాయకులు పాల్గొన్నారు.

# విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు భూలక్ష్మికి సత్కారం

**చిలకలూరిపేట, అక్టోబర్25,ప్రభాతవార్త:** పట్టణంలో వివిధ మున్సిపల్ పాఠశాలలో 33



సంవత్సరాలపాటు ఉపాధ్యాయురాలిగా, ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేసి వేలాదిమంది విద్యార్థులను తీర్చిదిద్దిన తంగెళ్ల భూలక్ష్మి(83)ను శుక్రవారం సాదినేని చౌదరయ్య పబ్లిక్ స్కూల్ ఆవరణలో పాఠశాల డైరక్టర్ సి ప్రభాకరరెడ్డి, ధనలక్ష్మి గ్రూప్ డైరక్టర్ లింగయ్య చౌదరి, ప్రిన్సిపల్ బాషా తదితరులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు వచ్చే ఫించన్‌లో ప్రతినెలా30నుంచి40శాతం వరకు పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తున్నానని వివరించారు. గత ఐదు సంవత్సరాలనుంచి పండరీపురం రోటరిక్లబ్‌లో సభ్యురాలిగా చేరి వివిధ సేవా కార్యక్రమాలలో పాలు పంచుకుంటున్నట్లు వివరించారు. ఆమె చేస్తున్న సేవలను డైరక్టర్ సి ప్రభాకరరెడ్డి కొనియాడారు.

# సిఆర్ కళాశాలలో విద్యార్థులకు మెడికల్ క్యాంపు



**నాదెండ్ల, అక్టోబర్25,ప్రభాతవార్త:** మండలంలోని గణపవరంలో ఉన్న చుండి రంగనాయకులు కళాశాలలో శుక్రవారం ప్రముఖ చర్మవ్యాధి నిపుణులు రాకేష్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాకేష్ చర్మ సంబంధిత, జుట్టు సంబంధిత వ్యాధుల గురించి, వాటి నివారణ గురించి అవగాహన కల్పించారు. వారికి ఉన్న వివిధ సమస్యల గురించి తెలుసుకొని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వ్యవస్థాపకులు చుండి రంగానాయకులు మనవడు రంగనాయకులు, కళాశాల ప్రిన్సిపల్ మానం శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ సిహెచ్ చైతన్య, లైబ్రేరియన్ డి నిరంజన్, వ్యాయామోపాధ్యాయులు ఐ నాగేంద్ర, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ రాకేష్‌ను కళాశాల యాజమాన్య బృందం సత్కరించింది.

# విద్యార్థిని కె పద్మసుధ మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**చిలకలూరిపేట, అక్టోబర్25,ప్రభాతవార్త:** గుంటూరు పట్టణంలో చైతన్య పాఠశాలలో 8వ



తరగతి చదువుతున్న చిలకలూరిపేట పట్టణానికి చెందిన కరణం పద్మసుధ అనే విద్యార్థిని బుధవారం రాత్రి అనుమానస్పద స్థితిలో మృతి చెందింది. కాగా ఆ విద్యార్థిని భౌతిక కాయాన్ని గురువారం సాయంత్రం వారి తల్లిదండ్రులు చిలకలూరిపేటకు తీసుకువచ్చి ఖననం చేశారు. అయితే శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆ విద్యార్థిని మృతికి కారణమైన చైతన్య పాఠశాల భాద్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాల ని, పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని కోరుతూ తహసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. అనంత ్రం కార్యాలయం సీనియర్ అసి స్టెంట్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు యం నాగేశ్వరరావు, యం సాయినాయక్, మధు, షేక్ యాసిన్, హేమంత్, నాయుడు, సాయి, నియోజకవర్గ ఇన్‌చార్జి బొంతా భగత్‌సింగ్, సిపిఐ నాయకులు ఆరాధ్యుల రామకృష్ణ, తన్నీరు వెంకటేశ్వర్లు, వివిధ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాలలో వార్షిక తనిఖీ



**పెదకూరపాడు, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** మండలంలోని 75 తాళ్ళూరు పాఠశాలలో వార్షిక తనిఖీని మండల విద్యాశాఖాధికారి తాడిశెట్టి సత్యనారాయణ శుక్రవారం నిర్వహించారు. పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం, మనబడి – మన భవిష్యత్తు, విద్యార్థుల గ్రేడ్స్, విద్యార్థుల విద్యాస్థాయి, స్టూడెంట్ కిట్స్ వివరాలను పరిశీలించారు. తరగతికి తగిన విధంగా విద్యార్థులలో నాలెడ్జ్ ఉందో లేదో అడిగి తెలుసుకున్నారు. పాఠశాల తరగతి గదులు, పరిసర ప్రాంతాలు, గ్రీనరీ వంటి వాటిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కె.గాయత్రి, ఉపాధ్యాయులు ఏ.వి.సతీష్‌కుమార్, ఎ.రమేష్, సి.హెచ్.సునీత, క్లస్టర్ మొబైల్ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# జీవాలకు నట్టలనివారణ మందులు పంపిణీ



**సత్తెనపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** సత్తెనపల్లి మండలం నందిగామ, గుడిపూడి గ్రామాలలో జీవాలు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం జరిగింది. పల్నాడు జిల్లా పశు సంవర్ధకశాఖ ఉప సంచాలకులు డాక్టర్ రామారావు ఈ సందర్భంగా మాట్లాడారు. గ్రామాలలో పశుగణన పారదర్శకంగా ఉండాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. పశుగణన పూర్తైతే సీజనల్ వ్యాధులు ప్రభలకుండా పశువులకు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడం సులభమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసరావు, పశు వైద్యాధికారి డాక్టర్ శిరీష, రైతులు పాల్గొన్నారు.

# క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎస్ఐ సంధ్యారాణి

**సత్తెనపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** క్రికెట్



పోటీలను ఎస్.ఐ.సంధ్యారాణి శుక్రవారం ప్రారంభించారు. పట్టణంలోని శరభయ్య హైస్కూల్ ఆవరణలో క్రికెట్ ప్రీమియర్ లీగ్‌ను నిర్వహిస్తున్న నిర్వాహకులను వారు అభినందించారు. క్రీడలు విద్యార్థులకు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కలుగజేస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ సుందరరావు, పిఈటి రాజేష్, కిరణ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జెడ్పీ పాఠశాలల్లో ఖాళీల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

**నరసరావుపేట, అక్టోబరు 25 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలోని ప్రభుత్వ, జెడ్పీ ఉన్నత పాఠశాలలు ఖాళీలను భర్తీ చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శుక్రవారం తెలిపారు. అర్హులైన స్కూల్ అసిస్టెంట్‌ల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. అసిస్టెంట్ ఏఎంఓ, అసిస్టెంట్ ఐఈ కోఆర్డినేటర్ పోస్టులకు సంబంధించి ఈ నెల 25వతేదీ నుండి నవంబర్ 2వతేదీ వరకు సమగ్ర శిక్షా కార్యాలయంలో దరఖాస్తులు అందించాలన్నారు. 1 కంటే ఎక్కువ పోస్టులకు దరఖాస్తు చేసే వారు తప్పనిసరిగా విడివిడిగా దరఖాస్తులు కార్యాలయం పని చేసే సమయాలలో ఇవ్వాలని కోరారు.

# వరద బాధితులకు దుస్తులు పంపిణీ

**పొన్నూరు, అక్టోబరు 25,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం, కొటికలపూడి గ్రామంలోని వరద బాధితులకు రూ.40లక్షలు విలువ చేసే దుస్తుల కిట్లను పంపిణీ చేసినట్లు వర్సిటీ వీసి ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ మాట్లాడుతూ ఇటీవల వరద ప్రాంతాల్లో ముంపుకు గురైన ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం, కొటికలపూడి గ్రామంలోని మూడు వేల కుటుంబాలకు దుస్తులు పంపిణీ చేశామన్నారు. బాధితులకు అందజేసిన కిట్లలో చీర, పంచ, రెండు టవళ్ళు, దుప్పట్లు ఉన్నట్లు చెప్పారు. ఈ పంపిణీ కార్యక్రమంలో యూనివర్సిటీకి చెందిన 500మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారన్నారు. కష్ట సమయంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా స్పందించాలన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల ప్రజలు పడుతున్న కష్టాలు ఎవరికీ రాకూడదన్నారు. ప్రజలంతా మానవ సేవే మాధవ సేవ అనే సిద్ధాంతంతో ముందుకు రావాలన్నారు. వరద సహాయక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులను విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు అభినందించారు.



# ఎన్జీవో హోం నిర్మాణానికి రూ. లక్ష విరాళం అందజేసిన ఎమ్మెల్యే చదలవాడ

**రొంపిచర్ల, అక్టోబరు 25 ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రకాష్‌నగర్‌లో నిర్మించనున్న ఎన్జీవో



హోంకు శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రామకృష్ణ, ఆనంద్, కోశాధికారి కోటిరెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు పి.వి.ఎస్.నాగేశ్వరరావు, నాయకులు ఎస్.వి. నాగేశ్వరరావులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ శంఖుస్థాపన కార్యక్రమంలో రూ.లక్ష విరాళం ప్రకటించినట్లు తెలియజేశారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ భవన నిర్మాణంతో పాటు అసోసియేషన్ అవసరాలకు తమవంతు చేయూతనిచ్చి అండగా ఉంటామని ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్ బాబు పేర్కొన్నారు. ఎన్జీవో అసోసియేషన్ నాయకులు ఎమ్మెల్యే అరవింద్‌బాబుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# షేక్ దాదా సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ గ్యార్మి విందులో పాల్గొన్న ప్రముఖులు

**నరసరావుపేట, అక్టోబరు 25 ప్రభాతవార్త :** షేక్ దాదా సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్యార్మి విందును ఘనంగానిర్వహించారు. కార్యక్రమానికి ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ షేక్ మీరావలి, డైరెక్టర్ షరీఫ్, కార్యదర్శి కరీంలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని ముస్లిం సోదరులకు విందు వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 37సంవత్సరాలుగా ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్న మీరావలి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. ప్రతి ఏడాది గ్యార్మి విందును ఘనంగా నిర్వహించి అన్ని తరగతుల ముస్లిం సోదరులతో పాటు ప్రముఖులు, హిందూ సోదరులకు ప్రేమ విందును ఏర్పాటు చేయటం సంతోషమన్నారు. గ్యార్మి పర్వదినం శుభకాంక్షలను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడఅరవిందబాబు తెలిపారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేను షేక్ మీరావలి కుటుంబసభ్యులు ఘనంగా సత్కారించారు. కార్యక్రమంలోయువ నాయకులు డాక్టర్ కోడెల శివరాం, పట్టణ ప్రముఖులు నాగసరపు సుబ్బరాయగుప్తా , టిడిపి రాష్ట్ర నాయకుల డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు సయ్యద్ జిలాని, సీనియర్ నాయకులు వేములపల్లి వెంకట నర్సయ్య, మాజీ కౌన్సిలర్‌లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పార్టీ కష్టకాలంలో విశేష సేవలందించిన నాగోతు శౌరయ్యకు నామినేటెడ్ పదవిపై సిఎం హామీ



**నకరికల్లు, అక్టోబరు 25 ప్రభాతవార్త :** పార్టీ కష్టకాలంలోనూ విశేష సేవలందించిన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపిపి నాగోతు శౌరయ్యకు ఖచ్చితంగా కార్పోరేషన్‌ల ఛైర్మన్ పదవిని ఇస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణతో కలిసి రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య శుక్రవారం సిఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు గత ఐదు సంవత్సరాల పాటు వారు అండగా నిలిచారని తెలిపారు. ముఖ్యంగా నకరికల్లు మండలంలోని వివిధ గ్రామాలలో పార్టీ కార్యకర్తలు, నాయకుల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సమయంలోనూ వ్యక్తిగతంగా నాయకులు శౌరయ్య చేయూతనిచ్చారని గుర్తు చేశారు. పార్టీ నుండి ఎటువంటి లబ్ది ఆశించకుండా అధికారంలో ఉన్నా లేకపోయినా ఆయన పార్టీ వెంట నడిచారన్నారు. ముఖ్యంగా ఎన్టీఆర్ ఆశయాల సాధన, సిఎం చంద్రబాబునాయుడు లక్ష్యాల మేరకు పని చేస్తూ ముందుకు వెళ్తున్నారని తెలిపారు. వివరాలను శ్రద్ధగా విని సిఎం చంద్రబాబు ఖచ్చితంగా పార్టీకి పని చేసిన వారికి మంచి స్థానాలను, అవకాశాలను కల్పిస్తామని స్పష్టంగా తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్యతో పాటు పార్టీ నాయకులు ఎల్లినేడి రామస్వామి, పూజల వెంకట కోటయ్య, చౌట శ్రీనివాసరావు, జి.కోటేశ్వరరావు, బొర్రా వెంకట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గ్యార్మీ పండుగ వేడుకలు

**పొన్నూరు, అక్టోబరు 25,ప్రభాతవార్త:** పట్టణంలోని ఐదవవార్డు, డప్పేటలో ముస్లీంయూత్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్యార్మీ పండుగ వేడుకలను ఘనంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. జెండా పండుగ సర్వమత సమ్మేళానికి ప్రతీకయని చెప్పారు. జెండాను గ్రామంలో ఊరేగించారు. అనంతరం పెద్ద ఎత్తున అన్న సంతర్పణ కార్యక్రమం జరిగింది. గ్యార్మీ నెలను పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు, అన్న సంతర్పణలు నిర్వహించడం ద్వారా అంతా మంచిజరుగుతుందని, సర్వసుఖాలు, సుభాలు కలుగుతాయనిభక్తుల విశ్వాసం. ఈ కార్యక్రమంలో పఠాన్ ఫిరోజ్‌ఖాన్, లాడెన్, మునీర్, మొల్లా కరీమ్ తదితరులు పాల్గొన్నారు.



# రెడ్‌క్రాస్ సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు చేద్దాం

## -తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్

**పొన్నూరు, అక్టోబరు 25,ప్రభాతవార్త:** ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో సేవా



కార్యక్రమాలు నిర్వహించి పలువురికి ఆదర్శంగా నిలుద్దామని తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఇండియన్ రెడ్ క్రాస్ సభ్యులు శుక్రవారం మర్యాదపూర్వకంగా తహశీల్దార్‌ను కలి శారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ప్రస్తుతం రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలు, ఇప్పటి వరకు నిర్వహించిన కార్యక్రమాలను అడిగి తెలుసుకొన్నారు. రెడ్‌క్రాస్ సంస్థ తరపున చేపట్టాల్సిన కార్యక్రమాలను తెలియజేస్తే తప్పని సరిగా సేవా కార్యక్రమాలు నిర్వహించుదామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కొల్లిపర ఆంజనేయులు, జీఎంఎస్ గుప్తా, తోట భానుప్రసాద్, పఠాన్ అహమ్మద్‌ఖాన్, బాలకృష్ణ తదితరులున్నారు.

# పోలీసు అమరవీరుల వారోత్సవాలు

**నకరికల్లు, అక్టోబరు 25 ప్రభాతవార్త :** పోలీస్ అమరవీరుల వారోత్సవాలను శుక్రవారం నకరికల్లు పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు ఓపెన్‌హౌస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీసుల విధులు, వారి పనితీరు గురించి తెలియజేశారు. అదే విధంగా ప్రజలకు పోలీస్‌స్టేషన్‌లో లభించే వివిధ సేవల గురించి వివరించారు. జెడ్పీహైస్కూల్‌లో విద్యార్థులకు కంప్యూటర్, సాంకేతిక నేరాలు నివారించడంలో యువత పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలైన వారికి బహుమతులను అందజేశారు.

# శాశ్వత సభ్యత్వం ద్వారా పార్టీని చిరకాలం బ్రతికించుకుందాం : మాజీ మంత్రి ఆలపాటి

**తెనాలి, అక్టోబరు 25 (ప్రభాతవార్త) :** శాశ్వత సభ్యత్వం స్వీకరించడం ద్వారా పార్టీని చిరకాలం బ్రతికించుకునే కార్యచరణ బలోపేతమవుతుందని ఆ దిశగా తన వంతుగా, తన కుటుంబ సభ్యులతో సహా శాశ్వత సభ్యత్వం తీసుకుంటున్నామని, నియోజకవర్గ సమన్వయకర్త మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొనాన్రు. బ్రతికించుకునే కార్యచరణకు మార్గం సుగమం అవుతుందని ఆ దిశగా అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ శాశ్వత సభ్యత్వాన్ని పొందాలని తన వంతుగా తన కుటుంబ సభ్యులందరూ తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వాన్ని స్వీకరించనున్నామని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక నాజరుపేటలోని ఎన్‌విఆర్ కన్వెన్షన్ హాల్లో తెనాలి





నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం ఆహ్లాదకరంగా కొనసాగింది. పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్ సమావేశానికి స్వాగతం పలుకగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ స్థానిక నాయకులతో కలసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తొలుత తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాల కార్యచరణపై కార్యకర్తల సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం విశేషంగా విచ్చేసిన కార్యకర్తలను ఉద్దేశించి మాజీ మంత్రి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో నియోజకవర్గ కార్యకర్తలకు నాయకులకు కొంత దూరంగా ఉండడం తనకు ఇబ్బందిగానే ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలను శిరసా వహిస్తూ తనకు కల్పించిన అవకాశానికి నూరు శాతం న్యాయం చేసేందుకు అవిశ్రాంతంగా పని చేయాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేసే ప్రక్రియ నవంబర్ 6వరకు మాత్రమే ఉంటుందని, ఎటువంటి సడలింపులు ఉండవన్నారు. సమయం తక్కువగా ఉన్నందున పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేసే కార్యచరణలో నిర్దేశించిన లక్ష్యాను చేరుకునేందుకు సమిష్టిగా పని చేయాలని కోరారు. అదే విధంగా ఈనెల 26వ తేది నుండి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఓ సవాల్‌గా తీసుకోవాలని సూచించారు. కార్యకర్తల ప్రయోజనాలకు పార్టీ పెద్దపీట వేస్తుందన్నారు. వంద రూపాయలతో సాధారణ సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు అనివార్య కారణాల వల్ల ప్రమాదం ఏర్పడి ప్రాణనష్టం ఏర్పడితే ఐదు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ లభిస్తుందని, సహజ మరణానికి పదివేల రూపాయలు తక్షణ సహాయం అందజేస్తారని వివరించారు. అంతే కాకుండా సమర్ధత కలిగి, సంపద ఉన్న వారు లక్ష రూపాయలు చెల్లించి శాశ్వత సభ్యత్వం తీసుకోవడం ద్వారా పార్టీకి చిరకాల మనుగడ ఏర్పడుతుందన్నారు. భవిష్యత్ తరాలకు తెలుగుదేశం పార్టీ ద్వారా మెరుగైన ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. అదే విధంగా పార్టీ ప్రతిపక్షంలో ఉన్నపుడు నియోజకవర్గంలో 40వేల సభ్యత్వం ఉందని, ఈ దఫా నియోజకవర్గం 80వేలు సభ్యత్వానికి ఎదగాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలుగా చిన్న చిన్న సమస్యలు ఉంటాయని, వాటిని త్వరలోనే పరిష్కరించుకుందామని అన్నారు. అదే విధంగా పార్టీలో వివిధ అంశాల్లో బాధ్యులుగా వ్యవహరిస్తున్న నాయకులకు, ఆలపాటి పలు సూచనలు చేశారు. ఇదే క్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా అవకాశం కల్పించిన పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు, కూటమి నాయకులు ఆలపాటి ధన్యవాదాలు తెలిపారు. తనముందన్న సవాల్‌ను అధిగమించే కార్యచరణలో కార్యకర్తల కృషి మరువలేనిదని వారి రుణం తీర్చుకోలేనిదని జీవితకాలం వారికి అండగా ఉంటానంటూ ఆలపాటి కొంత ఉద్వేగానికి లోనయ్యారు. విశేషంగా వచ్చిన నాయకులు, కార్యకర్తలతో సమావేశ ప్రాంగణంలో సందడి వాతావరణం చోటు చేసుకుంది.

# ప్రజల భాగస్వామ్యంతోనే పట్టణ సుందరీకరణ :కమీషనర్ బి.శేషన్న



**తెనాలి, అక్టోబరు 25 (ప్రభాతవార్త) :** పురపాలక సంఘం ద్వారా చేపట్టే పరిశుభ్రత, సుందరీకరణ అంశాల్లో పుర ప్రజలందరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ కమీషనర్ బి.శేషన్న కోరారు. శుక్రవారం పట్టణంలోని 27, 28వార్డుల్లో మున్సిపల్ అధికారులతో కలసి కమీషనర్ శేషన్న పర్యటంచి శానిటేషన్ పనులను పరిశీలించారు. వార్డుల్లో శానిటేషన్ సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోఆలని కమీషనర్ శేషన్న సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలక సంఘ పరిధిలోని ప్రతి వార్డులో శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజలు వ్యర్థాలను కాలవల్లో, రోడ్డుపై వేయకుండా మున్సిపాలిటీ శానిటేషన్ సిబ్బందికి అందజేసి పట్టణ పరిశుభ్రతకు సహకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ వి.యం.లక్ష్మీపతి, ఎంహెచ్ఓ డాక్టర్ కె.హెచ్.నిర్మల, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి పెట్టాలి : డాక్టర్ నాగభూషణం



**కొల్లిపర, అక్టోబరు 25 (ప్రభాతవార్త) :** రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి పెట్టి నూతన పరిజ్ఞానంతో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయాలని విజ్ఞాన్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి.నాగభూషణం అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వల్లభాపురం, కొల్లిపర గ్రామాల్లో ఆయన పర్యటించి పలు రకాల పంటలను పరిశీలించారు. రైతులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం కొల్లిపరలో శ్రేష్ఠ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి నమూనా పరీక్షా కేంద్రాన్ని పరిశీలించి రైతులతో ముఖాముఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ యూనివర్శిటీ డీన్ డాక్టర్ రమేష్‌బాబు, శాస్త్రవేత్తలు డాక్టర్ టి.నరేష్, డాక్టర్ హరీష్, డాక్టర్ అనూష, రైతులు నెర్ల కుటంబరెడ్డి, దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఉయ్యూరు సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెప్మా అర్బన్ మార్కెట్ ప్రారంభించిన ఛైర్‌పర్సన్ టి.రాధిక

**తెనాలి, అక్టోబరు 25 (ప్రభాతవార్త) :** స్థానిక



పురపాలక సంఘ కార్యాలయం ఎదురు మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెప్మా అర్బన్ మార్కెట్‌ను మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధికా రమేష్ శుక్రవారం ప్రారంభించారు. అర్బన్ మార్కెట్ నందు పురపాలక సంఘ పరిధిలోని మెప్మా, డ్వాక్రా పొదుపు సంఘాలు రూపొందించిన వస్తువులను స్టాల్స్‌లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధికా రమేష్ మెప్మా మార్కెట్ నందు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పలు సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ ప్రతి నెలా మెప్మా అర్బన్ మార్కెట్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలందరూ మెప్మా స్టాల్స్‌ను తిలకించి మెప్మా సంఘాలు చేస్తున్న వస్తువులను ఆదరంచి ప్రోత్సహించాల న్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బండి శేషన్న, మున్సిపల్ మేనేజర్ చండి, దేవసేన, మెప్మా సిఎంఎం విజయకుమారి, సిఓలు పాల్గొన్నారు.

# నీటి సంఘాల ఓటర్ల జాబితాను తయారు చేయాలి : తహశీల్దార్ సిద్దార్థ



**కొల్లిపర, అక్టోబరు 25 (ప్రభాతవార్త) :** నీటి సంఘాల ఎన్నికలు త్వరలో జరగనున్నాయని కాబట్టి ఓటర్ల జాబితాను తయారు చేయాలని తహశీల్దార్ గుమ్మడి సిద్దార్థ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం కొల్లిపర తహశీల్దార్ కార్యాలయంలో విఆర్ఓలు, విలేజ్ సర్వేయర్లతో ఆయన ఓటర్ల జాబితాపై సమీక్ష నిర్వహించి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా సిద్దార్థ మాట్లాడుతూ రైతుల సర్వే నెంబర్లు టిసిల వారీగా ఓటర్ల జాబితా తయారు చేయాలన్నారు. రైతులకు సంబంధించి ఎటువంటి దరఖాస్తులను పెండింగ్ లేకుండా చూడాలన్నారు. రైతులను కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని చెప్పారు.

# ఎన్‌బిటి అండ్ ఎన్‌విసి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డ్రగ్స్ పై అవగాహన సదస్సు

**నరసరావుపేట టౌన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** ఎన్‌బిటి అండ్ ఎన్‌విసి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డ్రగ్స్ పై అవగాహన సదస్సు సదస్సును శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి రూరల్ ఎస్.ఐ. ప్రియాంక ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రియాంక మాట్లాడుతూ మాదకద్రవ్య రహిత సమాజమే ధ్యేయమన్నారు. యువత తాము అనుకున్న లక్ష్యాలను వేగవంతంగా సాధించాలన్నారు. చిన్న వయస్సులో మత్తు పదార్థాలకు బానిసలైతే జీవితాన్ని నాశనం చేసుకుంటారని తెలిపారు. డ్రగ్స్ ఒకరితోనే కాదని కుటుంబాన్ని చీకట్లోకి నెడుతుందన్నారు. డ్రగ్స్ వినియోగించినా, సరఫరా చేసినా కఠిన శిక్షలు ఉన్నాయని ఎస్.ఐ.ప్రియాంక తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కాకాని సుధాకర్, అధ్యాపకులు ఎస్.శ్రీనివాసరావు, డాక్టర్ దీప, డాక్టర్ నయీమ్, పి.సునీల్ పాల్గొన్నారు.

26-10Pg5.qxd:26-10Pg5.qxd 01/01/01 9:07 AM Page 1



# మహారాష్ట్రలో బాలీవుడ్ పోరాటం

## శివసేన వర్సెస్ శివసేన

### షిండే వర్గం నుంచి మిలింద్ దేవ్‌రా, థాకరే గ్రూప్ నుంచి ఆదిత్యథాకరే





**ముంబయి, అక్టోబరు 25:** అవిభక్త శివసేనకు మంచి పట్టుగా ఉన్న ముంబయిలోని వొర్లిస్థానం ఇపుడు బాలివుడ్ సినిమాల పోటీని తలపిస్తోంది. థాకరే శివసేన చీఫ్ ఉద్ధవ్‌థాకరే కుమారుడు ఈస్థానంనుంచి పోటీచేస్తుంటే షిండే శివసేన ఈసారి ఎలాగైనా గెలుపు సాధించాలని కాంగ్రెస్ పార్టీకి రాజీనామాచేసి పార్టీలో చేరిన పారిశ్రామికవేత్త మిలింద్ దేవరాను పోటీకి దించుతోంది. గత జనవరిలోనే కాంగ్రెస్ ఎంపిగా కూడా పనిచేసిన మిలింగ్ దేవ్‌రారాజీనామాచేసి షిండే శివసేనలో చేరారు. అలాగే మహారాష్ట్ర నవ్‌నిర్మాణ్‌సేన నుంచి కూడా సందీప్‌దేశ్‌పాండే ఈసారి పోటీచేస్తున్నారు. 2019 ఎన్నికల్లో అయితే రాజ్‌థాకరే ఆదిత్యథాకరేకు మద్దతుగా తన అభ్యర్థిని పోటీకి దించలేదు. అయితే ఈసారి ఎన్నికలు పోటీ పెరుగుతుండటంతో ఆయన తన అభ్యర్థిని కూడా దించారు. దీనితో వొర్లిస్థానంలో ఇపుడు త్రిముఖపోటీ అనివార్యం అయింది. ఈస్థానానికి పోలింగ్ వచ్చేనెల 20వ తేదీనే జరుగుతుంది. ఇపుడు ముంబయి దక్షిణ లోక్‌సభ స్థానం అయితే దేవ్‌రా కుటుంబానికి పట్టున్న ప్రాంతం. మురళీ దేవ్‌రా ఈ స్థానం నుంచి నాలుగు పర్యాయాలు ఎన్నికయ్యారు. 1984నుంచి 1991వరకూ కూడా హ్యాట్రిక్ విజయం సాధించారు. ఆయన కుమారుడు మిలింద్ దేవరా కూడా రెండుపర్యాయాలు విజయం సాధించారు. 2004,2009 ఎన్నికల్లో ఆయనే పోటీచేసి గెలిచారు. ఈసారి ఆయన షిండే శివసేన అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీచేస్తున్నారు. అప్పటినుంచి కూడా సేనకు కూడా పట్టుపెరిగింది. అరవింద్ సావంత్ ఏప్రిల్, జూన్ సార్వత్రిక ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించాడు. మూడో పార్టీగా థాకరే సేన నిలిచింది. కాంగ్రెస్, శరద్‌పవార్ ఎన్సీపీ కూడా లోక్‌సభ ఎన్నికల్లో ఆధిపత్యం చూపించింది. ఆదిత్య థాకరేకు మద్దతుగా నిలిచారు. గత మార్చిలో షిండేశివసేన మిలింద్ దేవ్‌రాను పోటీకిదించింది. అరవింద్ సావంత్ మార్జిన్ కూడా 2019 ఎన్నికల్లో తగ్గింది1.28 లక్షల నుంచి లక్షకు పడిపోయింది. అయితే ఆదిత్య థాకరే మార్జిన్ గత ఎన్నికల్లో 65శాతం పెరిగింది. షిండేసేన, మిలింద్ దేవరా రాక ఇపుడు ఎంతమేర పనిచేస్తుందన్నది థాకరే శివసేన అధ్యయనంచేస్తోంది. ఇదిలా ఉంటే జూనియర్ థాకరే నామినేషన్ దాఖలు సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. బిజెపి కల్ల బొల్లి హామీలు ఇస్తోందని,ఏక్‌నాథ్‌షిండే ఈసారి ఎన్నికల్లో కనిపించకుండాపోతారంటూ సవాళ్లు విసిరారు. వొర్లిస్థానం పోటీపై ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులు మీకు కనిపిస్తున్నాయికదా నేనేం చెప్పనవసరం లేదని అన్నారు. మహారాష్ట్ర ఎన్నికలు ఈసారి దేశంలోనే కీలక ఎన్నికలుగా తెలుస్తోంది. నవంబరు 20వ తేదీ జార్ఖండ్ ఎన్నికలు ఒకే విడతలో జరుగుతుంటే మహారాష్ట్రలో కూడా అదే తేదీల్లో జరుగుతున్నాయి. 2019 ఎన్నికల్లో బిజెపి శివసేన కూటమిలో విజయం సాధించినా ఉద్ధవ్‌థాకరే తిరుగుబాటుతో కాంగ్రెస్, ఎన్సీపీలతో కలిసి ఎంవిఎ ప్రభుత్వం ఏర్పాటయింది. రెండేళ్ల తర్వాత ఏక్‌నాథ్‌షిండే తిరుగుబాటుతో ఎంవిఎ కూటమిని గద్దెదించి ముఖ్యమంత్రి అయ్యారు. గత ఏడాది జులైలో అజిత్‌పవార్ కూడా ఎన్సీపీపై తిరుగుబాటుచేసి శరద్‌పవార్ వర్గాన్ని చీల్చి బిజెపి మద్దతుపలకడంతో ఉప ముఖ్యమంత్రి పదవిని పొందారు.



## హర్యానా స్పీకర్‌గా హర్వీందర్ కల్యాణ్ ఏకగ్రీవం

**చండీఘర్, అక్టోబరు 25:** చండీఘర్ అసెంబ్లీ స్పీకర్‌గా బిజెపి ఎమ్మెల్యే హర్వీందర్ కల్యాణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ముఖ్యమంత్రి నాయబ్‌సింగ్ సైనీ ఇందుకు సంబంధించి చట్టసభలో తీర్మానం ప్రతిపాదించారు. కల్యాన్‌పేరునే ఆయన సూచించారు. బిజెపి ఎమ్మెల్యే రన్‌బీర్ గాంగ్వా ఈ ప్రతిపాదనను సమర్థించారు. మూడుసార్లు ఎమ్మెల్యే అయిన కల్యాన్ కర్నాల్ జిల్లాలోని ఘరౌండాస్థానంనుంచి గెలుస్తూ వస్తున్నారు.స్పీకర్‌గా ఆశీనులైన వెంటనే ముఖ్యమంత్రి సైనీ ఆయన పార్టీ ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు భూపీందర్ సింగ్ హుడా, ఐఎన్ఎల్‌డి ఎమ్మెల్యేలు ఆదిత్యదేవిలాల్, అర్జున్ చౌతాలా మరికొందరు ఎమ్మెల్యేలు స్పీకర్‌ను అభినందించారు. అంతకుముందు ముఖ్యమంత్రి నాయబ్‌సింగ్ సైనీ ఇతర కొత్తగా ఎన్నికయిన ఎమ్మెల్యేలు ప్రమాణస్వీకారంచేసారు. ప్రొటెమ్ స్పీకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రఘువీర్‌సింగ్ కడియాన్ ఎమ్మెల్యేలతోప్రమాణంచేయించారు. ఈనెల 17వ తేదీనే పంచ్‌కులలో నాయ్‌బ్‌సింగ్ సైనీ సీఎంగా ప్రమాణంచేసారు. సైనీతోపాటే ఆయన కేబినెట్‌సహచరులు ఏడుసార్లుఎమ్మెల్యేల అయిన అంబాలా కంటోన్మెంట్ ఎమ్మెల్యే అనిల్‌విజ్, ఇస్రానా ఎమ్మెల్యే కృషన్‌లాల్‌పన్వర్, బాద్‌షాపూర్‌ఎమ్మెల్యే రావ్ నర్‌బీర్‌సింగ్; పానిపట్ రూరల్ ఎమ్మెల్యే మహీపాల్ దండా, ఫరీదాబాద్ ఎమ్మెల్యే విపుల్‌గోయల్, గోహనా ఎమ్మెల్యే అరవింద్ శర్మ, రాదౌర్ ఎమ్మెల్యే శ్యాంసింగ్ రానాలతో ప్రొటెమ్‌స్పీకర్ ప్రమాణాలు చేయించారు. మంత్రులపరంగా బర్వాలా ఎమ్మెల్యే రణ్‌బీర్ గాంగ్వా, నర్వానా ఎమ్మెల్యేయ కృషన్‌కుమార్ బేడీ, తోషామ్ ఎమ్మెల్యే శృతిచౌదరి, ఆటేలి ఎమ్మెల్యే ఆర్తిసింగ్‌రావు, టిగోంవ్ ఎమ్మెల్యే రాజేష్‌నగర్, పల్వాల్ ఎమ్మెల్యే గౌరవ్‌గౌతమ్‌లు ప్రమాణస్వీకారం చేసారు. బేడీ తన ప్రమాణం సంస్కృతంలోచేస్తే చౌదరి తన ప్రమాణం ఆంగ్లంలో చేసారు. మంత్రుల తర్వాత మహిళా ఎమ్మెల్యేలు ప్రమాణాలు చేసారు. బిజెపి ఎమ్మెల్యే బిమ్లా చౌదరి, కాంగ్రెస్ ఎమ్మెల్యే మాజీ మంత్రి గీతా భుక్కల్, బిజెపి ఎమ్మెల్యేయ కృష్ణగహ్లావత్, కాంగ్రెస్ ఎమ్మెల్యే మంజు చౌదరి, కాంగ్రెస్ నుంచే పూజా, స్వతంత్ర ఎమ్మెల్యేసావిత్రి జిందాల్, బిజెపి ఎమ్మెల్యే శక్తిరాణి శర్మ, కాంగ్రెస్ ఎమ్మెల్యే శకుంతల ఖటక్, అదేపార్టీకి చెందిన ఒలింపియన్ రెజ్లర్ వినేష్ ఫొగట్‌లు గెలిచారు. ప్రమాణస్వీకారం తర్వాత వినేష్ ఫొగట్ ఒక క్రీడా జెర్సీని ధరించి మాట్లాడుతూ జైజవాన్, జైకిసాన్; జైఖిలాడీ, జైనౌజవాన్, జైహర్యానా అని నినాదాలు చేసారు.



## లుకౌట్ నోటీసులపై సిబిఐకి సుప్రీం వార్నింగ్

**న్యూఢిల్లీ, అక్టోబరు 25:** సుశాంత్‌సింగ్ రాజ్‌పుత్ మృతికేసులో సిబిఐకి సుప్రీంకోర్టు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. కేసులో నిందితురాలిగా ఉన్న రియాచక్రవర్తి ఆమె కుటుంబంపై సిబిఐ జారీచేసిన లుక్‌ఔట్ నోటీసును ఢిల్లీ హైకోర్టు స్తంభింపచేసింది. ఈ ఉత్తర్వును సవాల్‌చేస్తూ సిబిఐ సుప్రీంకోర్టులో అప్పీలుచేయడంతో పిటిషన్ విచారించిన సుప్రీంబెంచ్ సిబిఐని హెచ్చరించింది. జస్టిస్ బిఆర్ గవాయి, కెవివిశ్వనాథన్‌లతో ఉన్న బెంచ్‌పైకిఈ పిటిషన్ విచారణకు వచ్చింది. ఇదొక పనికిమాలిన పిటిషన్ అని మేం మిమ్మల్ని హెచ్చరిస్తున్నామని తీవ్రస్వరంతో ప్రశ్నించారు. ఇలాంటి నిష్ప్రయోజన పిటిషన్లు ఇకపై వేయవద్దని సూచించింది. నిందితులు హైప్రొఫైల్ కుటుంబానికి చెందిన వారేనని, అయినా కూడా వారికి సమాజంలో లోతైన సంబంధాలున్నాయని అలాగే లుకౌట్ నోటీసులు జారీచేయడం సముచితం కాదని చురకలువేసింది. రియాచక్రవర్తి ఆమె కుటుంబం సమాజంలో లోతైన సంబంధాలున్నావారని, అంతేకాకుడా విచారణలో దర్యాప్తు సంస్థలకు పూర్తిగా సహకరించారని కోర్టు గుర్తుచేసింది. సుశాంత్‌కేసులో సిబిఐ 2020లోనే రియా చక్రవర్తి, ఆమెఓ సోదరుడు షావిక్ చక్రవర్తి, తండ్రి లెప్టినెంట్ కల్నల్ ఇంద్రజిత్ చక్రవర్తి ఆమె తల్లి సంధ్యా చక్రవర్తిలపై లుకౌట్ నోటీసులు జారీచేసింది. సుశాంత్ కుటుంబం పాట్నాలో చేసిన ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్ నమోదయింది., సిబిఐ ఈకేసు దర్యాప్తుచేపట్టి ముందు లుకౌట్ నోటీసులు జారీచేసింది. అయితే బాంబే హైకోర్టు లుకౌట్ నోటీసులు కొట్టివేసింది. ఇందుకు సంబంధించి సరైన సమాచారం ఇవ్వలేదని హైకోర్టు వెల్లడించింది. అదే సంవత్సరంలో రియా చక్రవర్తి, ఆమె కుటుంబంకూడా సుశాంత్‌రాజ్‌పుత్ేసుకు సం బంధించి మనీలాండరింగ్‌కేసు నమోదు చేయడాన్ని అభ్యంతరం పెట్టింది. ఈడీ దర్యాప్తులో ఆమె ఆదాయవనరులు, పెట్టుబడులు, వృత్తిపరమైనడీల్స్‌పై దృష్టిసారించింది. రాజ్‌పుత్ కుటుంబం తమ ఫిర్యాదులో రియా 15 కోట్ల రూపాయలు విడతలవారీగా సుశాంత్ ఖాతా నుంచి తన ఖాతాకు బదిలీ చేసుకుందని ఆరోపించారు.

## ఇంకెంతకాలం ఉగ్రదాడులు, తక్షణమే ఆపండి

### జమ్ముకాశ్మీర్ పాక్‌లో అంతర్భాగమన్నది కేవలం అపోహలే

### నేషనల్ కాన్ఫరెన్స్ బాస్ ఫరూక్ అబ్దుల్లా




**న్యూఢిల్లీ, అక్టోబరు 25:** జమ్ముకాశ్మీర్‌లో పాకిస్థాన్ వైపునుంచి వస్తున్న ఉగ్రదాడులు నిలిపివేయాలని, ఆదేశం కట్టడిచేయాలని తరచూ జరుగుతున్న ఈ దాడులకుముగింపు చెప్పాలని నేషనల్ కాన్ఫరెన్స్ బాస్ ఫరూక్ అబ్దుల్లా హెచ్చరించారు. లేనిపక్షంలో సమస్యలు తప్పవని కూడా ఆయన అల్టిమేటమ్ ఇచ్చారు. స్నేహపూర్వకంగానే సమస్యలకు పరిష్కారం మంచిదని ఆయన సూచించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా ఉగ్రదాడులు జరుగుతుండటంపై ఆయన ఆందోళన వ్యక్తం చేసారు. ముందురోజు రాత్రి కూడా బారాముల్లాలో ఆర్మీ వాహనంపై దాడులుజరిపారు. నలుగురు చనిపోయారు. ఇద్దరు సైనికులు, ఇద్దరు పౌరులు మృతుల్లో ఉన్నట్లు ఆర్మీ ప్రకటించింది. మూడురోజుల క్రితం ఆరుగురు నిర్మాణరంగ కార్మికులు, ఒక వైద్యుడిని కూడా ఈ ఉగ్రమూకలు పొట్టనపెట్టుకున్నాయి. ఒక సముచిత పరిష్కారం అమలుకు వచ్చేంతవరకూ ఈ దాడులు కొనసాగుతూనే ఉంటాయని భావిస్తున్నట్లు ఆయన అన్నారు. 30 ఏళ్లుగా ఈ ప్రాంతంలో అమాయక పౌరులు చనిపోవడం కూడా చూసానని, పాకిస్థాన్ ఇలా ఎందుకు చేస్తోంది. వారి భవిష్యత్తుకు వారే ద్రోహంచేసుకుంటున్నారని అన్నారు. మా సహచరులు అనేకమంది చనిపోయారని, ప్రతి ఏటా కూడా ఇదే జరుగుతోందని, ఎవరు బాధ్యులో మీకు కూడా తెలుసని, ఇలాంటి దాడులు కాశ్మీర్‌ను పాకిస్థాన్‌తో కలుపుతాయని వారు అపోహపడుతున్నారని ఫరూక్ అబ్దుల్లా అన్నారు. వారిదేశానికి ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి ఫోకస్ పెట్టాలని,ఈ హింసాత్మక వాతావరణానికి ముగింపు చెప్పాలని, ఇరుగుపొరుగున స్నేహపూర్వక వాతావరణం ఉండాలని ఆయన సూచించారు. లేనిపక్షంలో సమస్యలు మళ్లీ పెరుగుతాయని అబ్దుల్లా మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. అంతకుముందే పాకిస్థాన్‌లోని అబొట్టాబాద్‌లో ఉగ్రవాదశిక్షణ స్థావరం కొనసాగుతోందని పాక్ ఆర్మీ బేస్‌కు సమీపంలోనే ఈ స్థావరం ఉందని భారత్ నిఘా సంస్థలు వెల్లడించాయి.

## పిక్నిక్ స్పాట్‌లో దారుణం: భర్తను కట్టేసి భార్యపై సామూహిక లైంగిక దాడి



**భోపాల్, అక్టోబరు 25:** స్వచ్ఛనగరంగా రికార్డు సాధించిన మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో జరిగిన రెండు అత్యాచారఘటనలు సభ్యసమాజాన్ని ఉలికిపాటుకు గురిచేసాయి. ఒకటి రేవాలో జరిగితే మరోటి ఇండోర్‌లో జరిగింది. కోల్‌కత్తాలోని ఆర్జికర్ ఆసుపత్రిలో ట్రైనీడాక్టర్ హత్యాచార సంఘటన తర్వాత కూడా కేంద్రం చెపుతున్న కఠిన చర్యలు ఎక్కడా కనిపించడంలేదు. ఘోరాలు యధావిధిగా కొనసాగుతూనే ఉన్నాయి. మహారాష్ట్రలోని బద్లాపూర్‌లో కూడా ఇద్దరు మైనర్లపై అత్యాచారానికి ఒడిగట్టారు. రేవా కేసులో అయితే మరింతదారుణంగా ఉంది. ఒక జంట దేవాలయం సమీపంలోని ఒక పిక్నిక్ స్పాట్‌కువెళ్లింది. దుండగులు వారిపై దాడి చేసారు. భర్తను చెట్టుకు కట్టేశారు. ఆతని భార్యపై సామూహిక అత్యాచారంచేసారు. అంతేకాకుండా ఈరేపిస్టులు పైశాచికంగా దాడిని చిత్రీకరించి విడియోను అన్‌లైన్‌లో పెడతామని, పోలీసులకు ఫిర్యాదులు చేస్తే కఠినంగా ఉంటుందని హెచ్చరించారు. ఈనెల 21వ తేదీ ఈసంఘటన జరిగినట్లు తెలుస్తోంది. ఆ తర్వాతరోజునే పోలీసులు కేసు నమోదుచేసి కొందరు అనుమానితులను అరెస్టు చేసారు. ఇక ఇండోర్‌లో అయితే మానసికంగా సతమతం అవుతున్న మహిళపై ఒక దినసరి కూలీ లైంగిక దాడికి పాల్పడ్డాడు. సిసిటివిఫుటేజిలో ఈమహిళ అర్థనగ్నంగా అక్కడ రక్తస్రావంతో తిరుగుతున్నట్లు కనిపించింది. నగరంలోని సదర్‌బజార్ ప్రాంతంలో ఈసంఘటన జరిగింది. సోను అనే వ్యక్తి ఈమెపై ఈ దాడి చేసాడు. ఈ మహిళను మురుగుశుద్ధి కేంద్రం సమీపంలోకి తీసుకెళ్లాడని కనిపించింది. ఆతడిని అదుపులోకి తీసుకోగా నేరం అంగీకరించాడని పోలీసులు తెలిపారు. ఈ సంఘటనలపై కాంగ్రెస్ రాష్ట్ర చీఫ్ జీతుపట్వారి అధికార బిజెపిపై మండిపడ్డారు. ఎంపి బిడ్డ నగ్నంగా రోడ్డుపై తిరుగుతుంటే సీఎం వేడుకల్లో బిజీగా ఉన్నారని ఎద్దేవా చేసారు. లాడ్లీబెహనా యోజనా అంటే ఇదేనా అని ఆయన ప్రశ్నించారు. ఇదే తరహాలో 2023లో ఉజ్జయినలో కూడా ఒక అత్యాచారం కేసునమోదయింది. ఒక మైనర్ బాలికను లైంగికంగా హింసించి రక్తస్రావం జరుగుతుండగా వీధుల్లో వదిలేసారు. సాయంచేయాలని ఇంటింటికీ వెళ్లి తలుపు తట్టినా ఎవ్వరూ కనికరించకపోవడం దారుణంగా మారింది. రెండు గంటలవద్ద ఆమె అలాగే ఇంటింటికీ వెళ్లి అభ్యర్థించడం కనిపించింది. సుమారు 500 ఇళ్లు, రెస్టారెంట్లు కూడా ఆమెను విస్మరించాయి. ఒక దేవాలయ పూజారి ఆమెను ఆసుపత్రిలో చేర్పించి పోలీసులకు ఫిర్యాదు చేసేంతవరకూ ఆబాలికకు న్యాయం జరగలేదు.

## ఎన్సీపీలో చేరిన బాబా సిద్ధిఖీ తనయుడు జిశాన్



**ముంబయి, అక్టోబరు 25:** మహారాష్ట్ర ఎన్సీపి పవార్ వర్గం నేత బాబా సిద్ధిఖీ కుమారుడు జిశాన్ సిద్ధిఖీ కూడా ఎన్సీపి కండువా కప్పు కున్నారు. కాంగ్రెస్‌లో టికెట్ దక్కకపోవడంతో అతడు అజిత్ పవార్ వర్గంలో చేరినట్లుగా సమా చారం. ఎన్సీపి తరఫున బాంద్రా ఈస్ట్ నుంచి జిశాన్‌ను బరిలో దింపుతున్నట్లుగా పార్టీ వెల్లడించింది. గతంలో జిశాన్ కాంగ్రెస్ టికెట్‌పై వంద్రే ఈస్ట్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. లెజిస్లేటివ్ కౌన్సిల్ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డారన్న ఆరోపణలతో పార్టీ ఆయన్ను బహి ష్కరించింది. దీంతో ప్రస్తుత ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి అతడికి టికెట్ దక్కలేదు. ఎన్సీపి పవార్ వర్గం నేత, జిశాన్ తండ్రి బాబా సిద్ధిఖీ కొద్దిరోజుల క్రితమే లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ చేతిలో హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన ఎన్సీపీలో చేరడంతో ప్రాధన్యం సంతరించుకుంది. పార్టీలో చేరిన అనంతరం జిశాన్ మాట్లాడుతూ నాకు, నా కుటుంబానికి ఇది ఎంతో ముఖ్యమైన రోజు. మేము కష్టంలో ఉన్నప్పుడు మా వెంట ఉండి ధైర్యం చెప్పిన అజిత్ పవార్, ప్రఫుల్‌పటేల్, సునీల్ తట్కరేలకు కృతజ్ఞతలు. బాంద్రా నుంచి ఎన్నికల బరిలోకి దిగుతున్నాను. ఇక్కడి ప్రజల ప్రేమ, మద్దతుతో మళ్లీ గెలుస్తానని నమ్ముతున్నాను అని అన్నారు. బాబా సిద్ధిఖీ 1999, 2004, 2009లో బాంద్రా వెస్ట్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2004, 2009లో రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. దాదాపు అయిదు దశాబ్దాలపాటు కాంగ్రెస్‌పార్టీలో ఉన్న సిద్ధిఖీ కొన్ని నెలల కిందట ఎన్సీపిలో చేరారు. ప్రజాసేవ చేయడంతోపాటు గ్రాండ్‌గా పార్టీలు నిర్వహిస్తుంటారని ఆయనకు పేరుంది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎన్సీపి పవార్ వర్గం అభ్యర్థుల రెండో జాబితాను ప్రకటించింది. ఇందులోను బాబా సిద్ధిఖీ కుమారుడు జిశాన్‌కు బాంద్రా స్థానం నుంచి టికెట్ కేటాయించనట్లుగా ప్రకటించింది. ఇటీవల ఈ పార్టీ మొదటి జాబితాను విడుదల చేసిన విషయం తెలిసిందే. పార్టీ అధినేత అజిత్ పవార్ అతడి కుటుంబానికి కంచుకోట అయిన బారామతి స్థానం నుంచి పోటీ చేయనున్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు నవంబర్ 20న ఒకే దశలో పోలింగ్ జరగనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. నవంబర్ 23న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు వెల్లడించింది. అయితే శివసేన, ఎన్సీపి చీలిక తర్వాత జరుగుతున్న తొలిఅసెంబ్లీ ఎన్నికలు కావడంతో మహారాష్ట్ర ఎన్నికలపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.

## డొనాల్డ్ ట్రంప్ ప్రచారానికి ఎలన్‌మస్క్ ఆర్థిక అండదండలు

### రూ. 470 కోట్లు అందజేత : అంతర్జాతీయ మీడియా



**వాషింగ్టన్, అక్టోబరు 25:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి ఆ దేశ మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రచారానికి టెస్లా అధినేత, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మద్దతివ్వడమే కాకుండా పెద్ద మొత్తంలో విరాళాలు అందజేస్తున్నారు. ట్రంప్ తరఫున ప్రచార కార్యక్రమాల నిర్వహణ కోసం తాజాగా మస్క్ మరో రూ.470 కోట్లు అందజేసినట్లుగా ఫెడరల్ ఎలక్షన్ కమిషన్ వెల్లడించినట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంది. అధ్యక్ష ఎన్నికల ప్రచారాల్లో ట్రంప్‌నకు గానీ, బైడెన్‌కు గానా తనవైపు నుంచి ఆర్థిక సహకారం అందబోదంటూ గతంలో ప్రకటించిన మస్క్ తాజాగా ట్రంప్ తరఫున ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్న పొలిటికల్ యాక్షన్ కమిటీ (పిఎసి)కి పెద్ద మొత్తంలో విరాళాలు కుమ్మరిస్తుండటం గమనార్హం.

విరాళాలు ఇవ్వడమే కాకుండా మస్క్ ట్రంప్ కోసం ముమ్మర ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఫిలడెల్ఫియాలో ట్రంప్‌నకు మద్దతుగా సోలో క్యాంపెయిన్ నిర్వహించారు. ట్రంప్ ప్రచార కార్యక్రమాల కోసం పొలిటికల్ యాక్షన్ కమిటీని ఏర్పాటు చేసి 75 మిలియన్ డాలర్ల విరాళాన్ని ఇచ్చారు. ముఖ్యంగా అధ్యక్ష ఎన్నికలను ప్రభావితం చేసే స్వింగ్ స్టేట్స్‌లో ట్రంప్‌నకు మద్దతుగా భారీగా ఖర్చు పెడుతున్నారు. ఓటర్లను ట్రంప్‌నకు అనుకూలంగా మార్చేందుకు మస్క్ తాయిలాలు ఇస్తున్నట్లుగా, వాక్ స్వాతంత్ర్యం, తుపాకీ హక్కులపై తాము రూపొందించిన పిటిషన్‌పై సంతకాలు చేసిన ఓటర్లకు ఆయన డబ్బులు పంచుతున్నట్లు సమాచారం.

ఇదిలా ఉంటే తాను అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైతే టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్‌కు కేబినెట్‌లో చోటిస్తానని అలా కానిపక్షంలో సలహాదారుడిగానైనా నియమించుకుంటానని ట్రంప్ ఇటీవల జరిగిన ఓ ర్యాలీలో ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిపై మస్క్ సానుకూలంగా స్పందిస్తూ 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ'కి నేతృత్వం వహించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు ఎక్స్ వేదికగా వెల్లడించారు. మరోవైపు మస్క్ తానే సృష్టించినట్లుగా చెబుతున్న పొలిటికల్ యాక్షన్ కమిటీపై మిషిగన్, నార్త్ కరోలినా ఎన్నికల బోర్డు అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. కమిటీ ఓటర్ల సమాచారాన్ని దుర్వినియోగం చేస్తోందని అనేక మందిపై నిఘా వేస్తోందనే ఆరోపణలు ఉన్నాయి.

## కెనడాలో ఘోర రోడ్డు ప్రమాదం

### టెస్లా కారులో చెలరేగిన మంటలు, నలుగురు భారతీయులు మృతి



**టొరంటో, అక్టోబరు 25:** కెనడాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. టొరంటో సమీపంలో అర్ధరాత్రి సమయంలో ఓ టెస్లా కారు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు భారతీయుల ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. మృతుల్లో ఇద్దరు గుజరాత్‌లోని గోద్రాకు చెందిన వారిగా గుర్తించారు. గోద్రాకు చెందిన కేతా గోహిల్ (30), నిల్ గోహిల్ (26), మరో ఇద్దరితో టెస్లా కారులో ప్రయాణిస్తున్నారు. అయితే, వీరు ప్రయాణిస్తున్న కారు టొరంటో సమీపంలోని డివైడర్‌ను ఢీకొట్టింది. తర్వాత కారులో మంటలు చెలరేగాయి. ప్రమాదం జరిగిన తర్వాత కారు బ్యాటరీకి మంటలు అంటుకున్నట్లు గుర్తించారు. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వారంతా ప్రాణాలు కోల్పోయారు. అటుగా వెళ్తున్న వాహనదారులు కారులోని వారిని రక్షించేందుకు ఎంత ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. మృతుల్లో ఇద్దరు ఇటీవలే కెనడా పౌరసత్వం పొందినట్లుగా తెలిసింది.

## బిష్ణోయ్ సోదరుడి ఆచూకీ చెపితే రూ.10 లక్షల రివార్డు

### ఎన్ఐఎ లుకౌట్ నోటీసులు కూడా జారీ



**న్యూఢిల్లీ, అక్టోబరు 25:** గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్‌సోదరుడు అన్మోల్‌బిష్ణోయ్ ఆచూకి చెప్పినవారికి పదిలక్షల రూపాయలు రివార్డు ఇస్తామని జాతీయ దర్యాప్తుసంస్థ ఎన్ఐఎ ప్రకటించింది. ప్రస్తుతం జైలులో ఉన్న గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్‌కు వరుసకు తమ్ముడవుతాడు. సల్మాన్‌ఖాన్ నివాసం ముందు జరిగిన కాల్పుల సంఘటనలో అన్మోల్ ప్రమేయం ఉందన్న సమాచారంతో ఎన్ఐఎ ఆతడిపై నిఘా పెంచింది. అన్మోల్ బిష్ణోయ్ అలియాస్ భాను ప్రస్తుతం కెనడాలో ఉంటున్నట్లు ఎన్ఐఎ అనుమానిస్తోంది. అంతేకాకుండా అమెరికాకు తరచూ ప్రయాణిస్తున్నట్లు కూడా గుర్తించింది. మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్దిఖీ హత్యకేసులో అన్మోల్ పాత్రకూడా ఉందని, తెరవెనుక కుట్ర అంతా ఆతడిదేనని ఎన్ఐఎ అనుమానిస్తోంది. ముంబయిలోని బాంద్రాలో ఈనెల 12వ తేదీ మాజీ మంత్రి సిద్ధికీని నలుగురు సాయుధ దుండగులు అతిసమీపంనుంచి కాల్చి చంపిన సంగతి తెలిసిందే. ఈకేసులో సల్మాన్ ఇంటివద్ద పేలుళ్లకేసులోని ఇద్దరు నిందితులకు కోర్టు బెయిల్ నిరాకరించింది. అన్మోల్ ఒత్తిడితోనే వారంతా ఖాన్‌ను హత్యచేసేందుకు కుట్రచేసారని పోలీసులు అభియోగాలునమోదుచేసారు. అన్మోల్, లారెన్స్ ఇద్దరూ కూడా పంజాబ్‌లోని ఫాజిల్కానుంచి వచ్చినవారే. లారెన్స్ ప్రస్తుతం గుజరాత్‌లోని సాబర్మతిజైలులో ఉన్నాడు. గత ఏప్రిల్‌లోనే అన్మోల్‌పై లుకౌట్‌నోటీస్ జారీ అయింది. తొమ్మిది మంది నిందితులపై ఎన్ఐఎ కేసులునమోదుచేసింది. వీరిలో బిష్ణోయ్ సోదరులు కూడా ఉన్నారు.ఢిల్లీ, దేశంలోని ఇతర ప్రాంతాల్లో ఉగ్రతరహా దాడులుచేసేందు నిధులు సేకరించడంలో నిమగ్నం అయ్యారని వీరిపై ఆరోపణలున్నాయి.

## సైనికదళాల ఉపసంహరణ నెలాఖరుకు పూర్తి

### తాత్కాలిక స్థావరాలు కూడా తొలగింపు



**న్యూఢిల్లీ, అక్టోబరు 25:** భారత్ చైనా సరిహద్దుల్లో రెండుదేశాల భద్రతా బలగాల ఉపసంహరణ ఈనెలాఖరుకు పూర్తికావచ్చని ఆర్మీ వర్గాలు పేర్కొంటున్నాయి. మంగళవారం నాటికి 2020 ఏప్రిల్ 20వ తేదీనాటికి ముందున్న స్థితికి వస్తుందని ఆర్మీవర్గాల సమాచారం. కొంతమేర తాత్కాలిక మౌలికవనరులు, షెడ్లు లేదా టెంట్లు వంటి వాటిని కూడా తొలగించడం జరుగుతుందని, క్షేత్రస్థాయి కమాండర్లు తమ నిరంతర సమీక్షలు, సమావేశాలు మాత్రం కొనసాగిస్తారని తెలుస్తోంది. ఒక్కోవైపున నిఘా వ్యవస్థలు ఉంటాయి. దేశ్‌పాంగ్, డెమ్‌చోక్ ప్రాంతాల్లో ఈ నిఘా మరింతగా ఉంటుందని, పెట్రోలింగ్‌కువెళ్లేముందుగా సమాచారం కూడా ఇచ్చిపుచ్చుకోవడం జరుగుతుందని తెలుస్తోంది. గతవారంలోనే రెండుదేశాలు ఎవరికివారు పెట్రోలింగ్ నిర్వహించుకునేందుకు ఒప్పందం జరిగింది. దీనితో ఏళ్లతరబడి కొనసాగుతున్న మిలిటరీ, దౌత్యపరమైన ఉద్రిక్తతలకు తెరపడనట్లయింది. ప్యాంగాంగ్ సరస్సు ప్రాంతంలో 2020 మేనెలనుంచి తరచూఈ ఘర్షణలు కొనసాగుతూనే ఉన్నాయి. లడక్‌లోని గాల్వాన్ లోయలో కూడా జూన్‌నెలలో జరిగిన ఘర్షణలో 20 మంది భారత సైనికులు చనిపోయిన సంగతి తెలిసిందే. వారాలు నెలల తరబడి గాల్వాన్ హింస రెండుదేశాలమధ్య కూడా కొనసాగింది. దీనితో ఈప్రాంతాల్లో మిలిటరీ మోహరింపు అనివార్యం అయింది. నిర్ధారణకాని అంతర్జాతీయ సరిహద్దు వెంటి ఎవరికి వారు కలుదువ్వుకుంటుండటం కనిపించింది. అయితే గత ఏడాది ఆగస్టులో 70 వేల మంది సైనికులు, 90 ట్యాంకులు ఈ ప్రాంతానికి రవాణా అయ్యాయి. వందలాదిగా యుద్ధవాహనాలు కూడా వచ్చాయి. సుఖోయ్ యుద్ధవిమానాలు, జాగ్వార్ యుద్ధవిమానాలు తూర్పులడక్‌లో మోహరించడంతో యుద్ధవాతావరణాన్ని తలపించింది. అదేస్థాయిలో చైనా కూడా సైనికులను మోహరించింది. తూర్పులడక్‌నుంచి ఉత్తరప్రాంతం వరకూ కూడా ఈ మోహరింపు జరిగింది. తూర్పు కమాండ్ వద్దకూడా ఆర్మీ ఇరువైపులా మోహరించాయి.

## బిన్‌లాడెన్ స్థావరంలో పాక్ మెగా ఉగ్ర ఫ్యాక్టరీ

### పసిగట్టిన భారత్ ఇంటెలిజెన్స్



**అబోటాబాద్ (పాకిస్థాన్), అక్టోబరు 25:** ప్రపంచం విస్తుపోయే విధంగా పాకిస్థాన్ ఓ మెగా ఉగ్ర ఫ్యాక్టరీని అబోటాబాద్‌లో నడుపుతోంది. ఈ విషయాన్ని భారత ఇంటెలిజెన్స్ వర్గాలు పసిగట్టాయి. ఈ ఉగ్ర శిబిరాన్ని ఏకంగా సైన్యంలోని కీలక జనరల్ పర్యవేక్షిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని ఆంగ్లపత్రిక ఎన్డీటివి కథనంలో పేర్కొంది. నిషేధిత ఉగ్ర సంస్థలు, లష్కరే తోయిబా, జైషే మహమ్మద్, హిజ్బుల్ ముజాహిద్దీన్లు ఏకంగా పాక్ సైనిక స్థావరం పక్కనే సంయుక్తంగా ఓ మెగా టెర్రర్ క్యాంప్‌ను ఏర్పాటు చేశాయి. ఇందులోకి అనుమతి లేకుండా బయటి వ్యక్తులు అడుగుపెట్టడం అసాధ్యం. పాక్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీకి చెందిన ఓ గుర్తుతెలియని జనరల్ దీనిని పర్యవేక్షిస్తున్నారు. ఇక్కడ యువకులు, యువతకు ఆయుధ వినియోగం, ఇతర టెర్రర్ కార్యకలాపాల్లోను శిక్షణ ఇస్తున్నారు. గతంలో అబోటాబాద్‌లోని ఓ సేఫ్‌హౌస్‌లోనే అల్‌ఖైదా ఉగ్ర సంస్థ నాయకుడు దాక్కొన్నాడు. 2011 మే నెలలో అమెరికా కమాండోలు రహస్యంగా హెలికాప్టర్లలో ఇక్కడికి వచ్చి లాడెన్‌ను మట్టుబెట్టడంతో ప్రపంచం మొత్తం అవాక్కయింది. ఆ తర్వాత పాకిస్థాన్ ఆ ఇంటిని పూర్తిగా ధ్వంసం చేసింది. అదే స్థలంలో ఇప్పుడు అక్కడి సైన్యం కొత్తగా ఉగ్రవాద శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు అనుమానిస్తున్నారు. ఈప్రదేశంపై మరింత స్పష్టత రావాల్సి ఉంది. టెర్రర్ చీఫ్‌లు హాఫీజ్ సయీద్, మసూద్ అజర్,సయ్యద్ సలావుద్దీన్‌లు ఈ శిబిరాన్ని సందర్శించినట్లు తెలుస్తోంది. ఇది పాకిస్థాన్‌లోనే అతిపెద్ద టెర్రర్ క్యాంప్‌గా ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి. లష్కరే, జైషే, హిజ్బుల్ సంస్థలు ఇక్కడే నియామకాలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. కొన్నాళ్లుగా జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రదాడులు తీవ్రం కావడంతో అబో టాబాద్‌లో ఉగ్రశిబిరం అంశం వెలుగులోకి రావడం గమనార్హం.

26-10Pg6exHMNWJQE.qxd:26-10Pg6exHMNWJQE.qxd 01/01/01 10:10 AM Page 1



# క్రీడారంగానికి పారిశ్రామికవేత్తల తోడ్పాటు అవసరం

## - పిపిపి విధానం అమలుకు ప్రభుత్వం కృషి
## - శాప్‌చైర్మన్ అనిమిని రవినాయుడు



**మంగళగిరి,అక్టోబర్ 25,ప్రభాతవార్త :** క్రీడారంగం అభివృద్ధికి పారిశ్రామికవేత్తల తోడ్పాటు అవసరమని ఆదిశగా ఏపిఐఐసీ కూడా సహకరించాలని ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ చైర్మన్ అనిమిని రవినాయుడు కోరారు,గుంటరు జిల్లా మంగళగిరి లోని ఏపిఐఐసి కార్యాలయంలో ఏపిఐఐసీ చైర్మణ మంతెన రామరాజును శాప్ చైర్మన్ మర్యాదపూర ్వకంగా కలిసి దుశా ్శలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్బగా రవినాయుడు మాట్లాడుతూ క్రీడారంగం అభివృద్ధిలో పరి శ్రమలు,కార్పొరేట్ కంపెనీల పాత్ర కీలకమని పారి శ్రామికవేత్తలు కూడా ఆర్థికంగా తోడా ్పటునందిస్తే క్రీడారంగంలో సత్ఫలితాలను సాధించవచ్చన్నారు.సీఎం చంద్రబాబు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కూడా క్రీడల పట్ల చిత్తశుద్ధితో ఉన్నారన్నారు.అలాగే క్రీడారంగం అభివృద్ధికి పిపిపి విధానం అమలుపైప్రత్యేక దృష్టిసారిస్తున్నామన్నారు.ఏపిని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే రాష్ట్రప్రభుత్వ ధ్యేయమని వివరించారు. దీనిలో భాగంగా ఏపిఐసిసి చైర్మన్‌గా తమరు కూడా పారిశ్రమికవేత్తలు క్రీడారంగాన్ని ప్రోత్సహించేలా ప్రభావతం చేయాలని కోరారు.దీనిపై మంతెన రామారాజు కూడా సానుకూలంగా స్పందించారు.ఈ సందర ్భంగా ఆయన మాట్లాఉతూ క్రీడారంగంలో పిపిపి విధానాన్ని అమలుచేయడం ఒక బృహత్తర కార్యక్రమమన్నారు.కీడ్రారంగాన్ని అభివృద్ధి చేయడంలో ఏపిఐఐసి నుంచి అందించాలి ్సన పూర్తి సహాయ సహకారాలను అందిస్తామని తనవంతు సాయశక్తుల కృషిచేస్తానని రామరాజు బదులిచ్చారు.

# ఉచిత ఇసుకపై జిల్లా నేతలు అధికారులతో సమీక్షించిన ఇన్‌చార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** ధవళేశ్వరం కాటన్ అతిథి గృహంలో శుక్రవారం రాత్రి ఉచిత ఇసుకపై జిల్లా నేతలు, అధికారులు, మైనింగ్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో తూర్పుగోదావరి జిల్లా ఇంచార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో పాలొ ్గన్న ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి శ్రీనివాస్, బత్తుల బలరామకృష్ణ, ముప్పిడి వెంకటేశ్వరరావు, కలెక్టర్ ప్రశాంతి, జేసి ఎస్ చిన్న రాముడు, ఆర్డీఓలు రాణి సుస్మిత, ఆర్. కృష్ణ నాయక్, పోలవరం సీఈ నరసింహమూర్తి, ఎస్ఈజీ శ్రీనివాసరావు ఇతర అధికారులు డిమాండ్‌కు అనుగుణంగా ప్రజలకు ఇసుక సరఫరా చేయడానికి ఉన్న అడ్డంకులపై సమీక్ష అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సులువుగా ఇసుక లభించేలా సమస్యను వెంటనే పరిష్కరించాలని మంత్రి అన్నారు.

# విదేశీ, అంతర్రాష్ట్ర డ్రగ్స్ సరఫరాదారులు అరెస్ట్

## వివరాలు వెల్లడించిన హైదరాబాద్ సిపి ఆనంద్



**హైదరాబాద్ (పంజగుట్ట), అక్టోబరు 25, ప్రభాత వార్త:** విదేశీ డ్రగ్‌పెడ్లర్‌ను నగర పోలీసులు అరెస్ట్ చేయడమే కాకుండా అతని వద్ద నుండి విలువైన మత్తు పదార్థా లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని నగర పోలీసు కమీషనర్ సీవీ ఆనంద్ వెల్లడించారు. శుక్రవారం నగర పోలీసు కమీషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పలు విషయాలను వెల్లడించారు.మహ్మద్ అబ్దుల్ రహ్మాన్ సౌత్‌డార్ఫన్, సూడాన్ దేశస్థుడు.2016 సంవత్సరంలో సంవత్సరం చెల్లబాటు అయ్యే స్టూడెంట్ వీసా పొంది హైదరాబాద్‌కు చేరుకున్నాడు. హైదరాబాద్‌లో డ్రగ్స్ సరఫరా చేయాలని నిర్ణయించుకున్నాడు. గురువారం సాయంత్రం విశ్వసనీయ సమాచారం మేరకు హుమయూన్‌నగర్ పోలీసులు, హెచ్‌న్యూటీం సంయుక్తంగా రహ్మాన్‌ను అదుపులోకి తీసుకన్నారు. అతని వద్ద నుంచి 50 గ్రాముల ఖరీదైన ఎండిఎం డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు రహ్మాన్ అరెస్ట్ చేసినట్లు కమిషనర్ అధికారికంగా వెల్లడించి తదుపరి చర్యలు తీసుకోనున్నామని తెలిపారు. కంచన్‌భాగ్ పోలీసులు,హెచ్‌న్యూ సంయు క్తంగా విశ్వసనీయ సమాచారం మేరకు జాయింట్ ఆపరేషన్ నిర్వహించి అంతరాష్ట్ర డ్రగ్ సరఫరాదారు, స్థానిక డ్రగ్‌పెడ్లర్లను అదుపులోకి తీసుకు న్నారు. కమీషనర్ సీవీ ఆనంద్ తెలిపిన వివరాల ప్రకారం..కేరళ రాష్ట్రానికి చెందిన ఇంటర్ స్టేట్ డ్రగ్ పెడ్లర్ మహ్మద్ ఇమ్రాన్, హైద రాబాద్‌కు చెందిన మహ్మద్ ఇమ్రాన్, చందానగర్‌కు చెందిన నవీన్ మత్తు పదార్థాల అమ్మకం సాగించసాగారు. కంచన్‌భాగ్ పోలీసులు, హెచ్‌న్యూ సిబ్బంది వీరిని అదుపులోకి తీసుకున్నారు. వీరివద్ద నుండి 80 గ్రాముల ఎండిఎంఎ డ్రగ్,10ఎల్ఎస్‌డిబ్లాస్ట్స్, మొబైల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.

# ఇండిగో విమానానికి బాంబు బెదరింపు

## తనిఖీలు నిర్వహించి బాంబు లేదన్న అధికారులు

**శంషాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** హైదరాబాద్ నుంచి జార్ఖండ్ వెళ్లా ల్సిన ఇండిగో విమానంలో బాంబు పెట్టినట్లు బెదిరించి అగాంతకులు కలకలం సృష్టించారు. శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానా శ్రయం నుంచి జార్ఖండ్ వెళ్లాల్సిన విమానానికి బాంబు బెదిరింపు కాల్ వచ్చింది. అందులో ఉన్న ప్రయాణికులను కిందికి దింపి సురక్షిత ప్రాంతానికి తరలించారు. దీంతో అప్రమత్తమైన అధికారులు సిఐఎస్ఎఫ్ సిబ్బంది వెంటనే అవిమానాన్ని నిలిపివేసి తనిఖీలు నిర్వహించారు. పేలుడు పదార్థాలను పసిగట్టే వస్తువులతోపాటు మెటల్ డిటెక్టర్ శునకాలను రంగంలోకి దింపి విమానంలో అణువణువునా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వ హించారు. అందులో ఎలాంటి పేలుడు పదార్థం లభించకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయంలోని విమానాలకు ఈ నెలలో వచ్చిన ఐదవ ఫేక్ బాంబు బెదిరింపుగా అధికారులు పేర్కొన్నారు.

# తప్పుడు ధ్రువీకరణపత్రాల కేసులో శ్రీకాంత్‌గౌడ్ లొంగుబాటు

## తన వాహనంలో విడిచిపెట్టిన మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 25, ప్రభాతవార్త:** మాజీమంత్రి శ్రీని వాస్‌గౌడ్ సోదరుడు శ్రీకాంత్‌గౌడ్ పోలీసుల ఎదుట లొంగిపోవడం సంచ లనంగా మారింది. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని క్రిస్టియన్ పల్లి శివారులోని 523 సర్వే నంబర్‌లోని ప్రభుత్వం భూమిని తప్పుడు ధ్రువీకరణ పత్రాలు.. సంతకాలతో ప్లాట్లుగా చేసి విక్రయాలు చేసిన వ్యవహా రంలో నలుగురిపై ఎఫ్ఐఆర్ నమోదు అయిన సంగతి తెలిసిందే. మహ బూబ్‌నగర్ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో పరిధిలోన కేసు నమోదు విచారణ చేపట్టిన పోలీసులు ముగ్గురిని రిమాండ్ చేశారు. ఎ4గా ఉన్న శ్రీకాంత్‌గౌడ్ కొన్నిరోజులుగా బెయిల్ కోసం కోర్టులను ఆశ్రయించినప్పటికీ ఫలితం లేకపోవడంతో లొంగిపోయారు. మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్ తన సోదరుడిని స్వయంగా వాహనంలో తీసుకొచ్చి మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ లో వదిలిపెట్టారు. కాగా శ్రీకాంత్‌గౌడ్ లొంగిపోతున్న విషయం తెలు సుకు న్న పలువురు బిఆర్ఎస్ నాయకులు పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు.

# డబుల్‌బెడ్ ఇళ్ల కోసం ప్రజావాణికి భారీగా తరలివచ్చిన మహిళలు

**హైదరాబాద్ (బేగంపేట) అక్టోబరు 25, ప్రభాతవార్త :** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 509దరఖాస్తులు అందాయి.వీటిలో మైనార్టీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 200దరఖాస్తులు,రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 76దరఖాస్తులు, విద్యుత్ శాఖకు సంబంధించి 57దరఖాస్తులు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 35దరఖాస్తులు, ప్రవాసీ ప్రజావాణీ ద్వారా 5దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 136 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలియజేసారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా.జి.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు.

# నదీ ప్రవాహం తగ్గిన వెంటనే అందుబాటులోకి ఓపెన్ రీచ్‌లు

## బోట్స్‌మ్యాన్ సొసైటీ సభ్యులతో సమస్యలపై చర్చించిన మంత్రి రామానాయుడు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** ప్రకృతిలో సహజ సిద్ధంగా లభించే ఇసుకను ఉచితంగా ప్రజలకు అందించే విధంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తూర్పుగోదావరి జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం జిల్లా ఇంచార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, శాసనసభ్యులు, మైనింగ్, ఇరిగేషన్ అధికారులతో కలిసి వాడపల్లి, ఔరంగాబాద్ ఇసుక ర్యాంపులను క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, బోట్స్ మ్యాన్ సొసైటీ సభ్యులతో ముఖాముఖి సంభాషించి, వారి ఇబ్బందులు తెలుసుకుని, అనంతరం విలేఖరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడారు. ప్రకృతిలో సహజ సిద్ధంగా లభించే ఇసుకను ఉచితంగా ప్రజలకు మరింత సరళీకృత విధానంలో వినియోగదారులకి అందించే విధంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అందులో భాగంగా నేడు క్షేత్రస్థాయిలో ఇసుక ర్యాంపులు పరిశీలన నిమిత్తం రావడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం హయాంలో ఇష్టానుసారం ఇసుక దోపిడీ చేసిందన్నారు. నేషనల్ ట్రిబ్యునల్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అభ్యంతరాలు ఉండటం వలన కొన్ని ఇసుక ర్యాంపులను ప్రారంభించలేకపోయామని, దీంతో ప్రారంభించిన ఇసుక ర్యాంపులు పైనే ఒత్తిడి ఉండటం క్షేత్రస్థాయి పరిశీలన చేసిన సందర్భంలో గమనించడం జరిగిందని పేర్కొన్నారు. బోట్స్ మ్యాన్ సొసైటీ సభ్యులతో తీసుకువచ్చే ఇసుకను ఆన్లైన్, ఆఫ్‌లైన్ విధానంలో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండే విధంగా, సమస్యను పరిష్కరించి వినియోగదారులకు అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇంకా గోదావరిలో అటు కృష్ణానదిలో వరద ప్రభావం ఉందని దీనిని అధిగమించి వినియోగదారులకు పూర్తిస్థాయిలో ఇసుకను అందజేస్తామన్నారు. ఓపెన్ రీచ్‌లు కూడా ప్రారంభమైతే వినియోగదారుల డిమాండ్ తగ్గట్టుగా అందరికీ అందుబాటులో ఇసుక ఉంటుందనే విషయాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. వినియోగదారులకు డిమాండ్‌కు అనుసరించి ఇసుకను అందుబాటులో ఉండేలా రెవెన్యూ, ఇరిగేషన్, మైన్స్ అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని ఆదేశించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం 30 నుంచి 40 వేల కోట్లు రూపాయలను ఇసుకపై అక్రమ ఆదాయాన్ని సమకూర్చుకుందన్నారు. నేడు కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక పథకం ద్వారా ప్రజలకు ఉచితంగానే ఇసుకను అందించాలని ప్రభుత్వ నిర్ణయానికి అందరూ సహకరించాలని మంత్రి కోరారు. వినియోగదారులు వారి అవసరాలకు అనుగుణంగా ట్రాక్టర్లు, ఎడ్ల బండ్లపై ఇసుకను ఉచితంగా తీసుకుని వెళ్లవచ్చు అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే స్పష్టం చేశారన్నారు. ఈ విధానానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో అమలు చేసేందుకు అధికారులు పని చెయ్యాల్సి ఉంటుందని, ఆ మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వరదనీరు తగ్గిన తరావ్త మరో వారం, పది రోజుల్లో ఓపెన్‌రీచ్‌లను పూర్తి స్థాయిలో ఇసుకను అందుబాటులోకి తీసుకుని రావడం జరుగుతుందన్నారు. సముద్ర తీర ప్రాంతంలో 50 కిలోమీటర్ల దూరంలో ఇసుకను త్రవ్వేందుకు అనుమతులు లేదని ఎన్జీటీ వారి ఉత్తర్వులు మేరకు తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలకు అవసరమైన ఇసుక కొవ్వూరు రాజమండ్రి నుంచి వినియోగదారులకు అందుబాటులో అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. ఇసుకరీచ్‌ను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెచ్చే విధంగా కలెక్టర్‌కు, మైన్స్ డిపార్ట్‌మెంట్‌కు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని మంత్రి స్పష్టం చేశారు. జిల్లా ఇంచార్జ్ మంత్రిగా ప్రజలకు పూర్తిస్థాయిలో ఉచిత ఇసుకను ఆన్లైన్ ఆఫ్‌లైన్ విధానంలో అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆ దిశగా ప్రతీరోజూ ఇసుక ర్యాంపులను పరిశీలించడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో త్రవ్విన ఇసుకకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బిల్లులను ప్రభుత్వంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఆ మేరకు జిల్లా కలెక్టర్‌కు, అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. బోట్స్ మ్యాన్ సొసైటీలకు అక్టోబర్ 13 నుంచి రావాల్సిన పెండింగ్ బిల్లులను చెలి ్లంపులు జరుపుతామని ఆ మేరకు అధికారులకి స్పష్టంగా ఆదేశించడం జరిగిందన్నారు. ఇసుకను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకునే వారు రాకపోతే ఆఫ్ లైన్‌లో వచ్చిన వారికి ఇసుకను అందించే విధంగా అధికారులు సహకరించాలన్నారు.

వాడపల్లి ఇసుక ర్యాంపు ద్వారా ప్రతీరోజూ 5వేల టన్నులు బయటకి వెళ్లే పరిస్థితులు ఉన్నాయన్నారు. ఈ ప్రక్రియను కొనసాగించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. దీనివలన డిమాండ్ తగ్గి సప్లై పెరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. అదేవిధంగా అన్ని రీచ్‌లలో ఇసుక లభ్యత ఉంటుందో అంతా మార్కెట్‌లోనికి పంపించడం వలన ఇసుక డిమాండ్ తగ్గి సప్లై పెరుగుతుందని తద్వారా బ్లాక్ మార్ట్ మార్కెటింగ్ కూడా నిరోధించ వచ్చునని మంత్రి పేర్కొన్నారు. మంత్రి నిమ్మల రామానాయుడు వెంట శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, బత్తుల బలరామకృష్ణ, కలెక్టర్ పి.ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు, ఆర్డీఓ ఆర్.కృష్ణనాయక్, రాణి సుస్మిత, ఏడి మైన్స్ డి ఫణి బూషణ్ రెడ్డి, పోలవరం సిఈ నరసింహమూర్తి, ఇరిగేషన్ ఎస్ఈ జి.శ్రీనివాసరావు, కొవ్వూరు డిఎస్పి దేవకుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మఆలయంలో 30న శ్రీ మహాలక్ష్మి యాగం

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 25, ప్రభాత'వార్త' :** ఈనెల 30న ధనత్రయోదశి సందర్భంగా దుర్గమ్మవారి ఆలయంలో శ్రీ మహాలక్ష్మి యాగం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. రు.1000ల రుసుము గల ఈటికెట్లతో ఉదయం 8గంటలకు దంపతులు నూతన యాగశాలలో జరిగే ఈ యాగంలో పాల్గొనాలని తెలిపారు. - దుర్గమ్మ సేవలో మంత్రి నారాయణ: దుర్గమ్మను శుక్రవారం రాష్ట్ర మున్సిపల్, అర్బన్ డెవలెప్‌మెంట్ శాఖ మంత్రి పి నారాయణ, కేంద్ర హడ్కో అధికారులతో కలిసి దుర్గమ్మను దర్శించుకున్నారు.

వారికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను ఇఓ కెఎస్ రామారావు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. - దుర్గమ్మవారి సేవలో హైకోర్టున్యాయమూర్తి: దుర్గమ్మవారిని శుక్రవారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జె సుమతి దంపతులు తమ కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేశారు. న్యాయమూర్తి దుర్గమ్మ వారి పంచ హారతుల కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేద పండితులు వేదాశీర్వచనాలు పలికారు. - సౌందర్య లహరి, శివానందలహరి పారాయణం : దుర్గమ్మ ఆలయంలో శుక్రవారం కళావేదికపై వి ప్రసన్న కుమార్ బృందం సౌందర్యలహరి, శివానందలహరి లను తమ శిష్యులతో కలిసి పారాయణం చేసి భక్తులను రంజింపచేశారు.



మంత్రి నారాయణ, హడ్కో అధికారులకు దుర్గమ్మవారిచిత్రపటం అందిస్తున్న ఇఓ కెఎస్ రామారావు

# చంచల్‌గూడ జైలు నుంచి విడుదలైన జానీమాస్టర్

**హైదరాబాద్ (సైదాబాద్), అక్టోబరు 25, ప్రభాతవార్త:** అసిస్టెంట్ మహిళా కొరియోగ్రాఫర్‌పై లైంగికదాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీబాషా అలియాస్ జానీమాస్టర్‌కు హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో శుక్రవారం చంచల్‌గూడ జైలు నుంచి విడుద లయ్యారు. లైంగిక వేధింపులు, పోక్సో కేసులో జానీమాస్టర్‌ను రాజేం ద్రనగర్ ఎస్ఒటి పోలీసులు గోవాలో అదుపులోకి తీసుకున్నారు. అనంతరం గోవా కోర్టులో ప్రవేశపెట్టి పిటి వారెంట్ తీసుకుని హైదరాబాద్ తీసుకువచ్చి చంచల్‌గూడజైలుకు తరలించారు. న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ మంజూరుచేయడంతో ఆయన జైలునుంచి విడుదలయ్యారు. జానీ కుటుంబ సభ్యులు, అభిమానులు జైలు వద్దకు చేరుకుని ఆయనకు స్వాగతం పలి కారు. పోక్సో చట్టం కింద కేసు నమోదవడంతో ఆయనకు ప్రకటించిన నేష నల్ అవార్డును నిలిపివేస్తున్నట్లు అవార్డుల కమిటీ ప్రకటించిన విషయం తెలిసిందే.

# రేపటితో ముగియనున్న గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు

## నాలుగోరోజు 67 శాతం హాజరు
## నేడు పేపర్-5 సైన్స్ అండ్ టెక్నాలజీ అండ్ డాటా ఇంటర్‌ప్రిటేషన్ పరీక్ష

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** ఈ నెల 21 నుంచి తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభమైన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు రేపటి (ఆదివారం)తో ముగియనున్నాయి. నాలుగు రోజులుగా మెయిన్స్ పరీ క్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. సోమవారం క్వాలిఫైయింగ్ టెస్ట్ జనరల్ ఇంగ్లీష్ జరుగగా.. మంగళవారం పేపర్-1 జనరల్ ఎస్సే పరీక్ష జరగింది, బుధవారం పేపర్-2 హిస్టరీ, కల్చర్ అండ్ జియోగ్రఫీ పరీక్ష జరిగింది. గురువారం పేపర్-3 ఇండియన్ సొసైటీ, కాన్‌స్టిట్యూషన్ అండ్ గవర్నెన్స్ పరీక్ష జరగగా.. శుక్రవారం పేపర్-4 ఎకానమీ అండ్ డెవలప్‌మెంట్ పరీక్ష జరిగింది. మంగళవారం నుంచి సబ్జెక్టు పరీక్షలు ప్రారంభం అయ్యాయి. సోమవారం జరిగిన క్వాలిఫైయింగ్ పరీక్ష జనరల్ ఇంగ్లీష్‌కి 31,383 మందికి గానూ 22,744 మంది(72.40 శాతం) మంది హాజరు కాగా.. ఆ తరువాత నుంచి జరిగే సబ్జెక్ట్ల వారీ పరీక్షలకి 70 శాతం లోపు హాజరు ఉంటుంది. శుక్రవారం జరిగిన పేపర్-4 ఎకానమీ అండ్ డెవలప్ మెంట్ పరీక్షకు 31,383 మందికి గానూ 21,759 మంది హాజర య్యారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటిసారిగా నిర్వహి స్తున్న గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖల్లోని 563 గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వం నోటిఫికేషన్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రిలిమ్స్ పరీక్ష అనంతరం మెయిన్స్‌కి 31,383 మందిని ఎంపిక చేశారు. వారికి హైదరాబాద్ జిల్లాలో 8, రంగారెడ్డి జిల్లాలో 11, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో 27 కలిపి ... మొత్తం 46 కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షల నిర్వహణ కోసం పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. రేపటి(అక్టోబర్ 27)తో పరీక్షలు ముగియనున్నాయి. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు జరుగుతున్నాయి. మధ్యాహ్నం 2 గంటలకు పరీక్ష కావడంతో.. మధ్యాహ్నం 1.30 గంటలకే పరీక్షా కేంద్రం గేట్లను మూసివేస్తున్నారు. 1.30 లోపుగా వచ్చిన అభ్యర్థులను మాత్రమే పరీక్షా కేంద్రాల్లోనికి పోలీసులు అనుమతిస్తున్నారు. నేడు(అక్టోబర్ 26న) పేపర్-5 సైన్స్ అండ్ టెక్నాలజీ అండ్ డాటా ఇంటర్‌ప్రిటేషన్ పరీక్ష జరగనుండగా.. రేపు(అక్టోబర్ 27న) చివరి పరీక్ష పేపర్-6 తెలంగాణ మూవ్‌మెంట్ అండ్ స్టేట్ ఫార్మేషన్ పరీక్ష జరగనుంది. దీంతో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు ముగియనున్నాయి.

# భవనం పైనుంచి దూకి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ బలవన్మరణం

**హైదరాబాద్ (నార్సింగి), అక్టోబరు 25, ప్రభాతవార్త :** పని ఒత్తిడిని తట్టుకోలేని ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఏడంతస్థుల భవనం పైనుంచి దూకి బలవన్మరణం చెందాడు. ఈ దుర్ఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీ సుల కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తణుకు ప్రాంతానికి చెందిన నాగ ప్రభాకర్ రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం కోకాపేట్‌లోని ఓ వసతి గృహంలో ఉంటూ గచ్చిబౌలిలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేస్తున్నాడు. ఇటీవల తను పని చేస్తున్న కంపెనీలో పనిఒత్తిడి పెరిగింది. దీన్ని తట్టుకోలేక తరుచూ స్నేహితులతో తన బాధను చెప్పుకొనేవాడు. ఈ నేపథ్యంలోనే శుక్రవారం కోకాపేట్‌లో తానుంటున్న వసతిగృహం ఏడో అంతస్థు పైనుంచి కిందకు దూకి దుర్మరణం చెందాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ప్రాంతానికి తరలించారు.

# ఎప్‌సెట్(బైపిసి) కౌన్సెలింగ్‌కు ముగిసిన వెబ్‌ఆప్షన్లు


## 10,354 మంది వెబ్‌ఆప్షన్లు.. 28న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** ఇంటర్మీ డియట్‌లో బైపీసీ గ్రూపునకు సంబంధించిన విద్యార్థుల కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా ఎప్‌సెట్-2024లో (బైపీసీ) విభాగంలో కౌన్సె లింగ్‌కు సంబంధించిన వెబ్ ఆప్షన్ల ప్రక్రియ గురు వారం(అక్టోబర్ 25)తో ముగిసింది. ఎప్‌సెట్ (బైపీపీ) కౌన్సెలింగ్ ముగిసే సరికి 16,913 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో సుమారు 9786 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి హాజర య్యారు. ఈ నెల 19 నుంచి కౌన్సెలింగ్ ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ నెల 21 నుంచి విద్యా ర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రారంభమైంది. బుధవారంతో సర్టిఫికెట్ వెరిఫికేషన్ ముగిసింది. వెబ్ ఆప్షన్ల ప్రక్రియ కూడా గురువారంతో ముగి సింది. 10354 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. ఎప్‌సెట్(బైపీపీ) కౌన్సెలింగ్‌లో భాగంగా.. బీఫార్మ సీతోపాటు, ఫార్మా డీ, బయోటెక్నాలజీ, బయో మెడికల్ ఇంజనీరింగ్, ఫార్మాస్యూటికల్ ఇంజి నీరింగ్ కోర్సుల్లో అడ్మిషన్లను చేపట్టను న్నారు. ఈ నెల 21 నుంచే ప్రారంభమైన వెబ్ ఆప్షన్లకి 10354మంది విద్యార్థులు వెబ్‌ఆప్షన్లను ఇచ్చా రు. అన్ని కోర్సుల్లో కలిపి 9531 సీట్ల కోసం కౌన్సెలింగ్ ప్రక్రియను కొనసాగిస్తున్నారు. ఈ నెల 28న మొదటివిడత సీట్ల కేటాయింపు చేయనున్నారు. సీటు పొందిన విద్యార్థులు ఈ నెల 28 నుంచి 30 వరకు ట్యూషన్ ఫీజు చెల్లిం చి సెల్ఫ్ రిపోర్టింగ్‌న చేయాల్సి ఉంటుంది. 212 బీ ఫార్మసీ కాలేజీల్లో 7,835 సీట్లు... 72 ఫార్మా డీ కాలేజీల్లో 1449 సీట్లు అందుబాటులో ఉన్నా యి. రెండు కాలేజీల్లో 51 బయో మెడికల్ ఇంజనీరింగ్ సీట్లు.. 4 కాలేజీల్లో 166 బయో టెక్నాలజీ సీట్లతోపాటు ఒక కాలేజీలో 30 ఫార్మాస్యూటికల్ సీట్లు అందు బాటులో ఉన్నాయి.

## గుజరాత్‌లో పవర్‌గ్రిడ్ కార్పొరేషన్‌కు రూ.24,819 కోట్ల

# సాంప్రదాయేతర విద్యుత్ ట్రాన్స్‌మిషన్

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త :** గుజరాత్‌లో పవర్ గ్రిడ్ కార్పొరేషన్ సాంప్రదాయేతర విద్యుత్ ట్రాన్స్‌మిషన్ రూ. 24819 కోట్లతో ఏర్పాటు చేయడానికి లెటర్ ఆఫ్ ఇంటెంట్ అందుకొంది. టిబిసిబి ద్వారా మొదటి హెచ్‌విడిసి ప్రాజెక్టు ఖవ్డా లో 30జిడబ్ల్యు సాంప్రదాయేతర ఇందన పార్క్ అత్యంత కీలకమైన ప్రదేశాలకు విద్యుత్ ట్రాన్స్‌మిషన్ చేయడానికి లోడ్ సామర్థ్యం పెంచుకోవడానికి ఏర్పాటు చేయబోతున్నారు. కేంద్రప్రభుత్వ మంత్రిత్వశాఖ పరిధిలోని మహారత్న పవర్ గ్రిడ్ కంపెనీ 2024 సెప్టెంబర్ 30 నుంచి తనకున్న ట్రాన్స్‌మీషన్ సిస్టమ్‌తో 99.8శాతం మేరకు విద్యుత్ ప్రసారం చేస్తున్నది. 279 సబ్‌స్టేషన్లు, 178195 సికెఎం ట్రాన్స్ మిషన్ లైన్లతో 537,276 ఎంవిఎ ట్రాన్స్‌ఫార్మర్లతో మానవ రహిత డిజిటల్ సొల్యూషన్‌తో మెరుగైన రీతిలో విద్యుత్ ప్రసారాలు గరిష్ఠ ప్రయోజనాలు అందేలా ఏలాంటినష్టాలు దొర్లకుండాచేస్తున్నది. ట్రాన్స్‌మీషన్ లాస్ చాలా తక్కువ మొత్తంలో ఉందని ఆ సంస్థ ప్రకటించుకొంది. భారత ప్రభుత్వం ఆధ్వర్యంలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ మహా రత్న ఎంటర్‌ప్రైజ్ గుజరాత్‌లో 6000 ఎండబ్ల్యు, 800 కెవి హెచ్‌విడిసి టెర్మినల్ మహా రాష్ట్రలో నాగరపూర్ కెపిఎస్2 800కెవి హెచ్‌విడిసి బైపోల్ లైన్ కపిఎస్2నాగపూర్ 1200కిమి మధ్య గుజరదాత్ మరియు వార్ధా ఎల్ఐఎల్ఓ ఆఫ్ వార్ధ మధ్య లైన్లు వివిధ ఈక్విప్‌మెంట్ లతో విద్యుత్ ట్రాన్సిమిషన్ చేస్తున్నాయి. మహారాష్ట్రలోని నాగపూర్‌లో 765కెవిడి/సి లైన్ సరఫరా అసోసియేటెడ్ ఈక్విప్‌మెంట్ ఇంటరక్షన్‌ఆఫన్ టెర్మినల్ వివిధ అనుబంధ పరికాలతో సమర్థవంతంగాజరగుతున్నది.



## బిఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై హైకోర్టులో కెఎ పాల్ వాదనలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 25:** బిఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు శుక్రవారం(అక్టోబర్ 25) మరోసారి విచా రించింది. బిఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కెఎ పాల్ హై కోర్టులో తాజాగా పిటిషన్ దాఖలు చేశారు.

ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు ప్రతి వాదులకు నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో పాల్ పార్టీ ఇన్ పర్సన్ (స్వయంగా) కెఎ పాల్ వాదనలు వినిపించారు.


# పిఎం విశ్వకర్మ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చు

## గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ

**గుంటూరు కలెక్టరేట్,అక్టోబర్ 25,ప్రభాతవార్త :** పిఎం విశ్వకర్మ పథకానికి దరఖాస్తు చేసుకోని వారు దరఖాస్తు చేసుకోవచ్చుని యువతలో నైపుణ్యాభివృద్ధి పెంపొందించి స్వయం ఉపాధి రంగల్లో మెరుగైన అవకాశాలు పొందేలా శిక్షణ అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్ర అధికారులకు



సూచించారు.శుక్రవారం కలెక్టరేట్‌లోని విసి సమావేశం మందిరంలో సి ్కల్ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు,స్కిల్ శిక్షణ ఒదించే సంస ్థల అధికారులతో ఉపాధి అవకాశాలు అందించే అంశాలపై జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి సమీక్షనిర్వహించారు.ఈ సందర ్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిఎం విశ్వకర్మ పథకానికి సంబంధించి బ్యాంకర్లకు ఎన్ని దరఖాస్తులు అందాయి వాటిలో ఆమోదించనివి తిరస్కరించినవి,పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలతో పాటు ఎంతమందికి రుణాలు మంజూరు చేశారు.తదితర వివరాలు అందజేయాలని సూచించారు.బ్యాంకర్ల సమావేశంలో కూడా విశ్వకర్మ పథకం గురించి వివరించడం జరిగిదని,అయిన లోన్‌ఇవ్వడానికి స్యూరిటీలు అడుగుతున్నారని లీడ్ బ్యాంక్ మేనేజర్ ఈ విషయంలో శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర సూచించారు. జిపియుఎల్‌బి క్రింది 63,689 దరఖాస్తులు వచ్చాయని,వీటిలోస్టేజ్ 1లో 52,286,స్టేజ 2 లో 4928,స్టేజ్ 3లో 3,885దరఖాస్తులకు రికమండ్ చేయడం జరిగిందన్నారు.అలాగే మండలస్థాయిలో పియంనికే పథకం క్రింద 29,200దరఖాస్తులు అందాయని వీటినలో స్టేజ్ 1 కింద 28,195రికమండ్ ,నాన్‌రికమండ్ కింద 289దరఖాస్తులు,పెండింగ్ దరఖాస్తులు 716ఉన్నాయన్నారు సచివాలయంలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తదారులకు శిక్షణకు ఎంపికైన వారికి ఫోన్‌చేసి మాట్లాడినా వస్తున్నామంటునా న్నరే కానీ శిక్షణకు రావడం లేదని ట్రైనింగ్ అధికారులు కలెక్టర్‌కు తెలిపారు.ట్రైనింగ్ కేంద్రాలకు బ్యాంకర్లు వచ్చి లక్ష రూపాయల లోన్ అందించడానికి ష్యూరిటి



అడుగుతున్నారన్నా రు.అలాగే జిల్లాస్థాయి కమిటీలో దరఖాస్తు చేసుకున్నవారి కాంటాక్ట్ నెంబర్లు ఇవ్వడం లేదని తెలిపారు.ఉచితంగా అందించాల్సిన దరఖాస్తులను రూ.150నుంఇ 300ల వరకు తీసుకుంటున్నారని కలెక్టర్ కు తెలిపారు.పంచాయతీ స్టేజ్‌లో ఉన్నవాటికి వెరిఫికేషన్ చేయకుండా తిరస్కరిస్తున్నారని కలెక్టర్‌కు తెలియజేశారు.ట్రైనింగ్ పొందేవారికి స్టైఫండ్ఇవ్వడం లేదని,గతంలో ట్రైనింగ్ తీసుకున్న వార మాకే స్టైఫండ్ అందలేదని,లోన్ రాలేదని,కొత్తగా ట్రైనింగ్ కు వచ్చే వారికి చెబుతునా న్నరని అందువల కొత్తవారు శిక్షణకు రావడం లేదని కలెక్టరుకు తెలియజేశారు.సమావేశంలో జిల్లా విశ్వకర్మ పథకం కమిటీ సభ్యులు టి.రామకృష్ణ,కుమార్ గౌడ్‌చక్ర,జిఎంసి డిప్యూటీ కమీషనర్ డి.శ్రీనివాస్,ఎల్ఎడిఎం మహిపాల్‌రెడ్డి,డిఎస్‌డిఓ సంజీవరావు ,ప్రత్యేక ఆహ్వానితులు రవికాంత్,పాలెం రవీంద్ర,ఈఎస్ శ్యామ్‌బాబు, ఎం.రమేష్,టివిఎస్ సతీష్,శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## 27నుండి దూరవిద్య పరీక్షలు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబర్ 25,ప్రభాతవార్త :** వర్సిటీలోని దూరవిద్యా కేంద్రంన నిర్వహిస్తున్న పిజి,యుజి పరీక్షలు ఈనెల 27నుంచి ప్రారంభమవుతాయని దూరవిద్య పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య డి.రామచంద్రన్ తెలిపారు.ఈసందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ డిగ్రీ కోర్సులకు 44వేల మంది,పిజి ,డిప్లొమా కోర్సులకు 15,300మంది మొత్తం 59,300మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నారని వివరించారు.పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని పరీక్షా కేంద్రాలకు పరిశీలకులను,ప్రత్యేక స్క్వాడ్ బృందాలను,రీజనల్ కోఆర్డినేటర్లు నియిమించినట్లు రామచంద్రన్ తెలిపారు.ఈ పరీక్షల కోసం 114పరీక్షాకేంద్రాలను ఎంపికచేసినట్లు వివరించారు.

## 27న అఖిల భారత యాదవ మహాసభ

**గుంటూరు విద్య,అక్టోబర్ 25,ప్రభాతవార్త :** ఈనెల 27న ఉదయం 10గంటలు వైన్ డీలర్స్ కళ్యాణ మండపం 2/4అరండల్‌పేటలో అఖిల భారత యాదవ మహాసభ గుంటూరు జోనల్ సభ జరగనుందని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నాగ మల్లేశ్వరీ యాదవ్ తెలిపారు.సభకు కేంద్ర,రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని గుంటూరు జోనల్లో ఉన్న యాదవులను ఐక్యత పరిచి అభివృద్ధి పథంలో నడపడమే అఖిల భారత యాదవ్ మహాసభ ముఖ్యలక్ష్యమన్నారు.స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు దాటినా యాదవుల అభివృద్ధి అగమ్మ



గోచరంగా ఉందని,అందుకే రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రాష్ట్రంలోని ఆరు జోన్లలో 26జిల్లాలు పర్యటించి యాదవ మహిళలను చైతన్న పరుస్తూ గుంటూరు జోనల్ అధ్యక్షురాలిగి ఈ సభను ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు.అందరూ కలసి వచ్చి ఈ సభను జయప్రదం చేయాలని కోరారు.కార్యక్రమంలో అఖిల భారత యాదవ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యాక్షులుగా నియమితులైన ఆవుల వీర శేఖర్ యాదవ్,మాట్లాడుతూ అఖిల భారత యాదవ్ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ సొంప్రకాష్ యాదవ్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు నాగమల్లేశ్వరీ యాదవ్‌లు నాకు ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని తెలిపారు.విలేకరుల సమావేశంలో బాపట్ల జిల్లా అధ్యక్షులు తాడిపోయిన లక్ష్మిప్రసాద్,గుంటూరు జిల్లా అధ్యక్షుడు కొల్లికొండ శంకరరావు,పొన్నూరు అధ్యక్షుడు ఆలా సాంబశివరావు,అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర నాయకురాలు చాముండేశ్వరీ,రాదాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మస్థైర్యం-అవయవదానం-పర్యావరణం స్విమ్మర్లకు శిరోధార్యం

### జాతీయ,అంతర్జాతీయ స్థాయి పోటీల్లో జగ్గయ్యపేట స్విమ్మర్ల ఖ్యాతి : డిఎస్పీ కిషోర్‌బాబు

**జగ్గయ్యపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరికి ఆరోగ్యం, ఆనందం అవసరమని యోగా, సూర్యనమస్కారాలు, ధ్యానం ద్వారా సాధించే శక్తి, ప్రజలను ఈత ద్వారా మరింతగా



సాధించుకోవచ్చునని కృష్ణా స్విమ్మర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు, డిఎస్పి మోటు పోతుల కిషోర్‌బాబు అన్నారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 24వ తేదీన కృష్ణా స్విమ్మర్స్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవంగా గత పుష్కరకాలంగా నిర్వహిస్తున్న స్విమ్మర్స్ జగ్గయ్యపేటలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశానికి డిఎస్పి కిషోర్‌బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సభలో అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ ఏర్పడిన తర్వాత తొలి అధ్యక్షులు డాక్టర్ జూటూరి అప్పారావు నుండి గత రెండు సంవత్సరాల కాలంగా అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వర్తించిన పిన్నెల్లి పాండురంగారావు వరకు వారు చేసిన సేవలను సభలో వక్తలు కొని యాడారు. ముఖ్యఅతిధి కిషోర్‌బాబు మాట్లాడు తూ సమాజానికి ఉపయోగపడే పనులు చేయటం పౌరులుగా ప్రతిఒక్కరి కర్తవ్యం కావాలని, అందుకు స్ఫూర్తినందిస్తూ కృష్ణా స్విమ్మర్స్ అసోసియేషన్ సభ్యులు ఒక కుటుంబంగా సత్కార్యాలు నిర్వర్తిస్తున్నారని అభినందించారు. ఆత్మస్థైర్యం-అవయవదానం- పర్యావరణం శిరోధార్యంగా స్వీకరించటం అభినందనీయమని పలువురు వక్తలు ప్రశంసించారు. తెలంగాణాలోని మధిర, వైరా స్విమ్మర్స్ అసోసియేషన్ సభ్యులు కూడా విశేషమైన సామాజిక సేవా కార్యక్రమాలను స్ఫూర్తితో నిర్వహిస్తున్నారని శ్లాఘించారు. క్రమశిక్షణ, ఆరోగ్యం, సామాజిక సేవా స్ఫూర్తిని కలిగిఉన్న స్విమ్మర్లు సమాజానికి అవసరమన్నారు. ఆరోగ్యవంతులు స్వశక్తితో ఎంతటి కష్టతరమైన పనులైనా అవలీలగా నిర్వర్తిస్తారని వారిలో ఆత్మవిశ్వాసం బలపడుతుందన్నారు. ప్రాతఃకాలంలో ఈత, యోగా, సూర్య నమస్కారాలు, క్రీడలు మనలో దాగివున్న శక్తియుక్తులను వెలికితీస్తాయన్నారు. సభలో నూతన అసోసియేషన్ కార్యవర్గంతో కిషోర్‌బాబు ప్రమాణస్వీకారం నిర్వహించారు. అధ్యక్షునిగా సీనియర్ స్విమ్మర్ కొమ్మవరపు కరుణాకర్, ప్రధాన కార్యదర్శిగా చింతలచెరువు హుస్సేన్, కోశాధికారిగా గునుగు భాస్కరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం స్విమ్మర్లు కిషోర్‌బాబు జన్మదినోత్సవ సందర్భంగా ఘనంగా సత్కరించా రు. కార్యక్రమంలో అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు రాటకొండ శ్రీనివాసరావు, గోగుశెట్టి వెంకటమహేష్, చెరుకూరి రమేష్, పిన్నెల్లి పాండురంగారావు, స్విమ్మర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక ప్రతినిధి, పిఆర్ఓ యలదండి శ్రీనివాసరావు, కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు-లక్ష్మి, ప్రతినిధులు శ్రీరాం రామ్మూర్తి, కొల్లిమార్షల్ స్టాలిన్, కొత్తమాసు మల్లిఖార్జునరావు, నీలకంఠ కృష్ణమోహన్, పచ్చిపాల నాగేశ్వరరావు, రాయపూడి ఆరో, మందాటి శ్రీనివాసరావు, పసుపులేటి సత్యశ్రీనివాసరావు, గద్దే సుధీర్, అగ్రహారం ఆర్‌కె, వజ్రాల హరికృష్ణ, విఎస్‌పి లక్ష్మీనారాయణ, తుపాలకుల పిచ్చయ్య, సలాది సూరిబాబు, కొఠారి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## 28న డయల్‌యువర్ కమిషనర్

**గుంటూరు సిటీ, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** గుంటూరు నగర ప్రజల సమస్యల పరిష్కారానికి 28వ తేదీ సోమవారం డయల్‌యువర్ కమిషనర్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరునగర పాలక సంస్థ పరిధిలోని ప్రజలు తమ స్థానిక సమస్యలైన త్రాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, సచివాలయ సేవలు, మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి 0863-2224202 నెంబరుకు కాల్ చేసి నేరుగా కమిషనర్ దృష్టికి సమస్యలను తెలియజేయవచ్చన్నారు. కావున నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## ఎస్సీఎస్టీలకు డిఎస్సీ రెసిడెన్షియల్ ఉచిత కోచింగ్ కొరకు ధరఖాస్తు గడువు పెంపు

**గుంటూరు విద్య,అక్టోబర్ 25,ప్రభాతవార్త :** ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు ఉచిత రెసిడెన్షియల్ డిఎస్సీ కోచింగ్ కోసం దరఖాస్తు గడువును ఈనెల 27వరకు పొడిగించినట్లు గుంటూరు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి.మధుసూధనరావు తెలిపారు.ఆయా అభ్యర్థులు జ్ఞానభూమి వెబ్ పోర్టల్ ద్వారా దరఖాస్తులు సమర్పించుకోవాలని పేర్కొన్నారు.డిఎస్సీ కోచింగ్ ఇన్స్టిట్యూషన్లలో ఎంప్లానెల్‌మెంట్ రిజిస్ట్రేషన్ ఇప్పటికే ముగిసివేయబడిందని,ఇక పొడిగింపులు లేవని డిప్యూటీ డైరెక్టర్ పేర్కొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అమలు జరపాలి

**గుంటూరు విద్య,అక్టోబర్ 25,ప్రభాతవార్త :** ఎన్డీఏ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై దృష్టి సారించి వర్గీకరణ బిల్లును సీతాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదించేలాగా కృషిచేయాలని స్వరాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏసుబాబు మాదిగ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.శుక్రవారం ఎమ్మార్పిఎస్ సిటీ కార్యాయంలో జరిగిన కార్యకర్తల,నాయకుల సమావేశంలో ఏసుబాబు మాట్లాడుతూ దళితుల్లో అత్యధికంగా వెనుకబడిన కులాలకు న్యాయం చేయాలని డిమాండ్‌తో దండోరా ఉద్యమం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ముందుకు వచ్చిందన్నారు.1994జూలై 7న ఈదుమూడి గ్రామం ప్రకాశం జిల్లాలో 20మంది యువకులతో దండోరా ఉద్యమం ఏర్పడిందన్నారు.ఎస్సీ రిజర్వేషన్స్ ఎస్సీ కులాల జనాభా నిష్పత్తి ప్రకారం విభజించి అణగారిన కులాల ఆత్మగౌరవం,సమన్యాయం,పంపిణీ విలువల కేంద్రంగా మొదలైన దండోరా ఉద్యమం,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బలమైన ఉద్యమ సంస్థగా ఎదిగి,కులాల ఉద్యమంగా నిలిచిందన్నారు.దళిత బహుజన కులాల ఆత్మగౌరవం హక్కుల పోరాటాలు దండోరా స్ఫూర్తితో వచ్చాయన్నారు.ఎమ్మార్పిఎస్ అజెండా కొరకు ఎంతోమంది వీరుల ప్రాణత్యాగం చేశారన్నారు.సుప్రీంకోర్టు వెలువరించిన చారిత్రాత్మక తీర్పు ఈ పోరాటానికి ఒక నాందిగా మారిందన్నారు.శాసనసభ ఎన్నికల్లో ఎమార్పిఎస్,కూటమి ప్రభుత్వానికి ఎంతో సహకరించిందని విస్తృత ప్రచారం గావించిందని స్వయంగా చంద్రబాబు చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా ఏసుబాబు గుర్తుచేశారు.సాధ్యమైనంత త్వరగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని ఎస్సీ వర్గీకరణ అమలు జరిగేలా చర్యలు చేపట్టాలని ఏసుబాబు మాదిగ కోరారు.సమావేశంలో పార్టీ నగర అధ్యక్షులు సుబ్బయ్య మాదిగ,ఉమ్మడి గుంటూరు జిల్లా పార్టీ ఇన్‌చార్జి మక్కెన ప్రభాకర్ మాదిగ,ప్రసాద్,రమణ తదితరులు పాల్గొన్నారు.

## రూ.5.50కోట్ల విలువైన అక్రమ రవాణా విదేశీ సిగరెట్లు ధ్వంసం

### -కస్టమ్స్ కమీషనర్ సాదు నరసింహారెడ్డి

**గుంటూరు విద్య,అక్టోబర్ 25,ప్రభాతవార్త :** నిబంధనలకు విరుద్దంగా అక్రమ రవాణా చేస్తూ సుంకం చెల్లించకుండా వేర్వేరు కేసుల్లో పట్టుబడిన 5.50కోట్ల విలువచేసే విదేశీ సిగరెట్లను ధ్వంసం చేసినట్లు ఏపి కస్టమ్స్ కమిషనర్‌సాదు నరసింహారెడ్డి తెలిపారు.గుంటూరు విశాఖపట్నం లలో గల జిందాల్ వేస్ట్ ఎనర్జీ ప్లాంట్‌లో స్వాధీనం చేసుకున్న సిగరెట్లను శుక్రవారం కాల్చి బూడిద చేసే కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా కమిషనర్‌మాట్లాడుతూ కాకినాడ,విజయవాడ ,నెల్లూరు,తిరుపతిల్లో తమ అధికారులు పట్టుకున్న 82,71,836విదేశీ సిగరెట్ల స్టిక్కులను స్వచ్ఛతాహి సేవ 4.0కార్యక్రమంలో భాగంగా నాశనం చేసినట్లు తెలిపారు.గుంటూరుజిందాల్ ప్లాంట్‌లో సహకారంతో 73.71లక్షల సిగరెట్లను విశాఖ జిందాల్ ప్లాంట్ వారి సహకారంతో 9లక్షల సిగరెట్ల స్టిక్‌లను ధ్వంసంచేశామన్నారు.ఈ స్మగ్లింగ్ సిగరెట్లు మార్కెట్‌లో విక్రయించడం చట్టరీత్యా నేరమని కమిషనర్ వెల్లడించారు.ప్రజారోగ్యానికి హాని కలిగించే నాసిరకంతో కూడుకున్న ఇలాంటి సిగరెట్లను అక్రమ రవాణాపై చర్యలు చేపడతామన్నారు.సిగరెట్లు ధ్వంసం కార్యక్రమంలో డిఆర్‌ఓ,డిసి సాహిన సూర్య,కస్టమ్స్ ఎసిఅబ్దుల్ అజీమ్ కస్టమ్స్ ,సూపరింటెండెంట్లు కిషోర్,వివేక్, వేణుగోపాల్,నందిపాటి శ్రీనివాస్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఓటర్ నమోదు గడువు నవంబర్ 6 వరకు మాత్రమే : మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి

**నరసరావుపేట, అక్టోబరు 25 ప్రభాతవార్త :** కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ నమోదును సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. సమయం ఎక్కువగా లేనందున తప్పనిసరిగా గ్రాడ్యుయేట్స్ తమ ఓటు నమోదు పట్ల జాగ్రత్త తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రస్తుత కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో నూతనంగా ఓటు హక్కును పొందాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో తమకు ఓటు నమోదు ఉందని నిర్లక్ష్యం చేసే పొరపాటు చేయవద్దన్నారు. నియోజకవర్గంలో పెద్ద ఎత్తున్నపార్టీ గ్రామ, వార్డు స్థాయి నాయకులు ఓటు హక్కు సంబంధించి ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తు న్నారని తెలిపారు. గుంటూరు రోడ్డులోని పార్టీ కార్యాలయంలోనూ ఓటర్ నమోదు ప్రతి రోజు జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు.



## లింగాల గ్రామ మున్నేరు ఒడ్డున ఇసుక త్రవ్వకాలు నిషిద్ధం

**వత్సవాయి అక్టోబరు 25 ప్రభాతవార్త:** వత్సవాయి మండలం లింగాల గ్రామ మున్నేరు నదీ పరివాహక ప్రాంతంలో గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి సరఫరా పథకం ద్వారావత్సవాయి మండలం లోని అన్ని గ్రామాలకు త్రాగునీరు సరఫరా చేయబడుతున్నది. ఆంధ్రప్రదేశ్ వాల్టా చట్టం 2002 నిబంధనలు అనుసరించి గ్రామీణప్రాంతాలలో తాగునీటి సరఫరా పరిధిలో ఇసుక త్రవ్వకాలు నిషిద్ధం అని తాసిల్దార్ నరసింహారావు తెలిపారు. అక్కడ ఉచిత ఇసుక పథకంలో భాగంగా కొంతమంది వ్యక్తులు ఇసుక తరలించుచున్నారని ఆ ప్రాంతంలో ఇసుక త్రవ్వకం వలన గ్రామీణ మంచినీటి సరఫరాకు అంతరాయం



కలుగునని, గ్రామీణ మంచినీటీ సరఫరా వ్యవస్థ సంబంధిత అధికారులు ఆందోళన చెందుతున్నారని అక్కడ త్రవ్వకాలు ఆపించవలసినదిగా కోరియున్నారు అని అన్నారు. కావున వత్సవాయి మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా వాల్టచట్ట పరిధిలోకి వచ్చే ఆ ప్రాంతంలో ఇసుక త్రవ్వటం చట్ట విరుద్ధం అని తెలియజేయటమైనది అని తెలిపారు.

## ప్రజలందరూ ఆధార్ కార్డు కలిగిఉండుట కనీస బాధ్యత

**కర్లపాలెం,అక్టోబర్25,ప్రభాతవార్త:** ప్రజలందరూ ఆధార్ కార్డు కలిగిన ఉండుట కనీస బాధ్యత అని కర్లపాలెం ఎంపిడివో అద్దురి శ్రీనివాసరావు అన్నారు.శుక్రవారం కర్లపాలెం మండలం పాత నందాయపాలెం,దమ్మనవారిపలెం గ్రామాలలో ఆధార్ నమోదు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మరియు టిడిపి రాష్ట్ర నాయకులు అడ్వకేట్ తిరువీధుల శంకర్ ప్రసాద్,బిజెపి మైనార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు షేక్ కరిముల్లా కలిసి ఆధార్



నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆధార్ కార్డు లేని ఎస్టి, యానాదులకు నాన్ అవబుల్ సర్టిఫికేట్,పుట్టినరోజు సర్టిఫికేట్,ఆర్డివో దొర ఎస్టీలకు ఇప్పించి ఏ సర్టిఫికెట్స్ లేని యానాదులకు మరియు ఎస్టిలకు ఆధార్ కార్డులు అందజేశారు.ఈ సందర్భంగా తిరువీధుల శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ కర్లపాలెం మండలంలోని యానాదులకు గతంలో ఆధార్ కార్డు లేని వారిని గుర్తించి ఈ కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాయంలో అందరికి ఆధార్ కార్డు,రేషన్ కార్డు,ఇల్లస్థలం,ఇల్లు ,50సంవత్సరాలు దాటిన ఎస్టిల వారికి పెన్షన్లు లాంటి ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని సియం చంద్రబాబు హాయంలో గిరిజనుల అభివృద్ధి,ప్రభుత్వ పథకాలు అందాలంటే ప్రతి ఒక్కరికి ఆధార్,రేషన్ కార్డులు అందరికి అందజేయాలని అన్నారు.

## అపార్ ఐడి ప్రతి విద్యార్థికి తప్పని సరి

### -మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసరెడ్డి

**పొన్నూరు, అక్టోబరు 25,ప్రభాతవార్త:** అపార్ ఐడి అనేది ప్రతి విద్యార్థికి తప్పని సరి అని మండల విద్యాశాఖాధికారి కె.శ్రీనివాసరెడ్డి చెప్పారు. పట్టణంలోని శ్రీరామా మునిసిపల్ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించి అపార్ ఐడి, ఎండిఎం రికార్డులను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ద్వారా అందించే ఆహారాన్ని నాణ్యతగా తయారు చేసి రుచి, శుచిగా ఉండేవిధంగా వడ్డించాలన్నారు. ఉపాధ్యాయులు భోజనంపై ప్రత్యేక దృష్టి పెట్టి నాణ్యంగా తయారు



చేయించే విధంగా చూడాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు వడ్డన చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి ఛైర్‌పర్సన్ విమలకుమారి, ప్రధానోపాధ్యాయుడు లాజర్‌బాబు, ఉపాధ్యాయుడు మన్నవ గౌతమ్ తదితరులున్నారు.

## సహన మృతికి కారణమైన నవీన్‌ను శిక్షించాలి

### -సిఐటియు నాయకుల డిమాండ్

**పొన్నూరు, అక్టోబరు 25,ప్రభాతవార్త:** తెనాలికి చెందిన సహన మృతికి కారణమైన నవీన్‌ను కఠినంగా శిక్షించాలని సిఐటియు నాయకులు




డిమాండ్ చేశారు. అందుకు సంబంధించిన దాడి ఘటనపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి నిమ్మకూరి రమేష్‌బాబు మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెనాలి ఘటనపై ఇప్పటి వరకు ఎందుకు స్పందించాలేదని ప్రశ్నించారు. ప్రభుత్వం తరపున రూ.10లక్షలు ఇచ్చి చేతులు దులుపుకోవడం కాదని, ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సహన కుటుంబానికి న్యాయం జరగకపోతే సిఐటియు, అంగన్‌వాడీ, ఆశ తదితర సంఘాలు ఉద్యమిస్తాయని సిఐటియుగా హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యకర్తల రాంబ్రహ్మాచారి, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైల్వే లైన్ కింద భూములు పోయి రైతులకు నష్ట పరిహారం

### తక్షణమే చెల్లించాలి : సిపిఎంనాయకులు

**వీరులపాడు అక్టోబరు 25 ప్రభాతవార్త:** ఎర్రుపాలెం అమరావతి రైల్వే క్రింద భూములు పోయే రైతులకు 2013 భూసేకరణ చట్టప్రకారం నష్టపరిహారం ఇవ్వాలి అని వీరులపాడు సీపిఎం నాయకుడు డిమాండ్ చేశారు. సిపిఎం వీరులపాడు మండల ఎనిమిదవ మహాసభలు కామ్రేడ్ కోడూరు పిచ్చేశ్వరరావు అద్దంకి స్వామి అధ్యక్షతన సభా కార్యక్రమం నిర్వహించారు. ఈసభ కార్యక్రమం అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవటం జరిగినది. మండల కార్యదర్శిగా చాట్ల రవి, మండల కమిటీ సభ్యులుగా పల్లె కంటి బాబు షేక్ లాల్ అహ్మద్ గడ్డం ప్రభాకర్ అద్దంకి స్వామి మారపాక శీను బాబు, గుంజి వీరయ్య మరియు చాంద్ బేగం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు ఆంజనేయులు నిలబడి పనిచేస్తుందని స్తోత్ర బద్ధ రాజకీయాలతో దేశంలో రాష్ట్రంలో నడుస్తుందని ఈ నేపథ్యంలోనే రైతాంగ కార్మిక వ్యవసాయ కార్మిక సమస్యల పైన సిపిఎం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని ఆయన అన్నారు. ఈ మద్యకాలంలో రైల్వే జోన్ పేరుతో అమరావతి ఎర్రుపాలెం రైల్వే లైన్ కింద




భూములు సేకరించిరైతులకు 2013 భూసేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని వారికి న్యాయంజరిగిన తర్వాతనే రైల్వే జోన్ పనులు ప్రారంభించాలనేఇ ఆయన అన్నారు. అదేవిధంగా కూడలి దాములూరు మద్య కట్టలేరు. లైన బ్రిడ్జి నిర్మించినదని దానికి రోడ్డు నిర్మించాలని వరదలకు కొట్టుకుపోయిన రోడ్లను మరమ్మత్తులు చేసి బాగు చేయాలని వరదల్లో నష్టమైన రైతులు కవులు రైతులు ఆదుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా సెక్రెటరీ సభ్యులు కోట కళ్యాణ్ జిల్లా కమిటీ సభ్యులు చనుమోలు సైదుల పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు వట్టికొండ పార్థసారథి రమేషు, మంగళపూడి సుందర్రావు షేక్ చాంద్ బేగం వివిధ గ్రామాల నుంచి సీపిఎం సభ్యులు సానుభూతిపరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి సమృద్ధిగా మంచినీటి సరఫరా చేయాలి

### -చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

**జగ్గయ్యపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** జగ్గయ్యపేట పట్టణంలో ప్రతి ఇంటికి కుళాయి పంపు అందివ్వాలని, సమృద్ధిగా మంచినీటి సరఫరా చెయ్యాలనేది తమ సంకల్పమని, ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ సహకారంతో ఈలక్ష్యాన్ని సాధించే దిశగా కృషి జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి చైర్మన్ రాఘవేంద్ర అధ్యక్షత వహించారు. పలు సమస్యలపై స్వపక్ష, విపక్ష కౌన్సిలర్లు ప్రశ్నల వర్షం కురిపించారు. డ్రైనేజీ, రోడ్లు, కుక్కలు, దోమలు, వీధి దీపాలు, మంచినీటి సరఫరాలపై ప్రధానంగా కౌన్సిలర్లు అసంతృప్తి వ్యక్తంచేశారు. సభలో చైర్మన్ రాఘవేంద్ర అన్ని విషయాలు, ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. బాధ్యులైన సంబంధిత మున్సిపల్ శాఖల అధికారులకు పలు సూచనలిచ్చారు. పట్టణవాసులకు నేడు సరిపడ మంచినీరు అందివ్వలేకపోతున్నామన్నారు. రోజుకు 80 లక్షల లీటర్ల నీటిని పట్టణంలో సరఫరా చేస్తున్నామన్నారు. అయితే పైపులైన్ లీకులు, వాల్వ్‌పిట్స్ మరమ్మతులు వంటి సమస్యల వలన నీటి సరఫరాలో అవాంతరాలు వస్తున్నాయని, వాటిని కూడా పరిష్కరించేస్తామని అన్నారు. కరెంటు బిల్లులు చెల్లించటం కష్టతరంగా ఉందన్నారు. నీటిపన్ను ఆదాయం కంటే కరెంటు బిల్లులు నాలుగురెట్లు ఎక్కువగా వస్తుందన్నారు. ఒక్క మున్సిపల్ కార్యాలయం లోనే నెలకు 3 వేల యూనిట్ల కరెంటుకు రూ.30 వేల బిల్లు చెల్లించాల్సి వస్తుందని, ఇప్పటికే కోటి రూపాయలకు పైగా బిల్లు బకాయిలున్నాయన్నారు. కార్యాలయానికి సోలార్ విద్యుత్ ఏర్పాటుకు రూ.19.50 లక్షల వ్యయం అవుతుందని అధికారులు అంచనా వేశారని, ఎంఎల్ఏ సహకారంతో సోలార్ విద్యుత్ ఏర్పాటుకు కృషిచేస్తున్నామన్నారు. కాగా ప్రస్తుతం కృష్ణా జలాల ప్రాజెక్టును నిర్మాణ సంస్థ కోయా అండ్ కోయా నిర్వహిస్తుందని, డిసెంబర్‌తో వారి గడువు పూర్తి కానుండగా అక్కడ పనిచేసే పది మంది



నిర్వహణ సిబ్బంది కూడా వెళ్ళిపోతారని, ప్రత్యామ్నాయాన్ని మనం ఏర్పాటుచేసు కోవాల్సి వుందని అన్నారు. పాత మున్సిపల్ కార్యాలయాన్ని తొలగించే దిశగా, అలాడే ఐడిఎస్ఎంటి షాపింగ్‌కాంప్లెక్స్‌లో శిధిలావస్థలో వున్న పై అంతస్థులను మరమత్తు చేయటం లేదా పూర్తిగా తొలగించటం అవసరమైవుందన్నారు. కార్యాలయంలో కమిషనర్ సీటులో లేకుంటే ఆరోజు సిబ్బంది సక్రమంగా విధులు నిర్వర్తించటంలేదని, ఇక అలా సాగనివ్వమని హెచ్చరించారు. సమావేశంలో తుమ్మల ప్రభాకర్, కన్నెబోయిన రామలక్ష్మి, కంచేటి గీతారాణి, గింజుపల్లి వెంకట్రావు, వెంకట్, సైదేశ్వరరావు, పి రోశయ్య, వి అలేఖ్యతదితరులు పలు సమస్యలపై ప్రశ్నించారు.

## చంద్రబాబునాయుడును కలిసిన జనసేన నాయకులు బొర్రా

**సత్తెనపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును శుక్రవారం జనసేన నాయకులు బొర్రా వెంకట అప్పారావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను బొర్రా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని తెలియజేశారు. సంక్షేమ పథకాలతో పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో అభివృద్ధితో పాటు సంక్షేమం ముందుకు వెళ్తుందని బొర్రా వెంకట అప్పారావు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు తెలియజేశారు.



## పోస్టింగ్స్ దొరకని డిఈఓలు ప్రభుత్వానికి రిపోర్టు

**గుంటూరు విద్య,అక్టోబర్ 25,ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా జిల్లా విద్యాశాఖాధికారుల బదిలీల్లో భాగంగా బదిలీ అయిన అదికారులకు పోస్టింగులు దొరకని అంశాల్లో ఆయా జిల్లా విద్యాశాఖాధికారులు గవర్నమెంట్‌కు రిపోర్టు చేయాలని ఉత్తర్వులు వెలువడినట్లు విశ్వాసంగా సమాచారం,బదిలీ అయినప్పటికి పోస్టింగులు దొరకని అధికారుల్లో ఏలూరు డిఈఓ ఎస్.అబ్రహాం,కృష్ణాజిల్లా డిఈవో తెహరా సులా్తనా,గుంటూరు డిఈఓ పి.శైలజ,ప్రకాశం జిల్లా డిఈవో డి.సుభద్ర ,చితూ్తరు జిల్లా డీఈవో సి.దేవరాజు,వైఎస్సార్ కడప జిల్లా డీఈవో ఎం.అనురాధ,కరూ్నలు జిల్లా డిఈఓ కె.శామ్యూల్ లు ఉన్నారు.

26-10pg10exH.qxd:26-10pg10exH.qxd 01/01/01 9:11 AM Page 1



# ఎదురు లేని టీమిండియా



**న్యూఢిల్లీ:** భారత్ వేదికగా టీమిండియాతో సిరీస్ అంటేనే ఇతర దేశాల జట్లు భయపడే పరిస్థితి ఏర్పడుతోంది. గతంలో స్పిన్‌తో దెబ్బకొట్టిన టీమిండియా, ఇప్పుడు పేస్ అస్త్రాన్ని ప్రయోగించి ఫలితం రాబట్టడంలో పట్టు బిగిస్తోంది. ఇలాంటి ఫిట్‌ను సాధించిన ఏకైక జట్టుగా భారత్ నిలిచింది. ఒకటి రెండు టెస్టు మ్యాచ్‌ల్లో మినహా టీమిండియా గత 12 ఏళ్లుగా సిరీస్ ఓటమే లేకుండా జైత్ర యాత్రను కొనసాగిస్తోంది. దీంతో ఎంతటి ప్రత్యర్థి అయినా సొంత గడ్డమీద భారత్ జట్టును ఓడించాలంటే భయపడే పరిస్థితి వచ్చింది. తాజాగా స్వదేశంలో తమకు తిరుగులేదని టీమిండియా మరోసారి నిరూపించింది. పాకిస్థాన్‌ను ఓడించి జోష్ మీదున్న బంగ్లాదేశ్‌ను రెండు టెస్టుల సిరీస్‌లో టీమిండియా మట్టి కరిపించింది.
బంగ్లాదేశ్‌తో తొలుత చెన్నై మైదానంలో జరిగిన మ్యాచ్‌లో భారీ తేడాతో గెలిచిన భారత్, వర్షం కారణంగా ఫలితం వస్తుందో లేదోనన్న సందేహాల మధ్య సాగిన రెండో టెస్టులోనూ ఎలాంటి ఇబ్బంది లేకుండా విజయం సాధించింది. ఇప్పటికే ఓటముల కంటే విజయాలే ఎక్కువగా సాధించిన జట్టుగా టీమిండియా చరిత్ర సృష్టిస్తోంది. ఇప్పటి వరకూ

## పేస్ అస్త్రంతో సత్ఫలితాలు

## సొంత గడ్డపై టెస్టుల్లో జెట్ స్పీడ్

581 టెస్టులు ఆడిన టీమిండియా 180 మ్యాచ్‌ల్లో విజయం సాధించగా, 178 టెస్టుల్లో ఓటమి పాలైంది. అయితే గత 12 ఏళ్లుగా భారత్ ఒక్క సిరీస్‌ను కూడా కోల్పోలేదు. ధోనీ కెప్టెన్సీలో టీమిండియా 2012/13 సీజనులో ఇంగ్లండ్‌తో 1-2 తేడాతో సిరీస్‌ను కోల్పోయింది. ఆ తర్వాత నుండి తాజాగా బంగ్లాతో సిరీస్ వరకూ 18 టెస్టు సిరీస్‌లను వరుసగా గెలుచుకుంది. ఇప్పటి వరకూ స్వదేశంలో జరిగిన ఏ ఒక్క సిరీస్‌ను ప్రత్యర్థికి ఇవ్వలేదు. అంటే దాదాపు 4,300కు పైగా రోజుల నుండి గెలుస్తూనే ఉంది. ఇక దక్షిణాఫ్రికా జటుటన దాదాపు 1,704 రోజుల పాటు స్వదేశంలో సిరీస్ ఓటమే లేకుండా సాగిపోయింది. చివరిసారిగా 2019/20లో ఆ జట్టు ఇంగ్లండ్‌తో జరిగిన నాలుగు టెస్టు సిరీస్‌ను 3-1 తేడాతో కోల్పోయింది. అలాగే ఆస్ట్రేలియా స్వదేశంలో బలమైనదే కాని భారత్ చేతిలోనే బోర్డర్-గవస్కర్ ట్రోఫీ-2021ని కోల్పోయింది. అప్పటినుండి 1,348 రోజుల పాటు సొంత మైదనాంలో ఒక్క టెస్టు సిరీస్‌ను కూడా చేజార్చుకోలేదు. కాగా ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ టీమ్‌ల మధ్య పోరాటం ఉత్కంఠంగా ఉంటుంది. స్వదేశంలో ఇంగ్లండ్‌కు చెక్ పెట్టే అవకాశం భారత్‌కు వచ్చినా కాస్తలో అది మిస్ అయింది. కానీ ఆసిస్ మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ వదలిపెట్టే జట్టు కాదు. దాదాపు మూడున్నరేళ్ల క్రితం 1,200 రోజులకు పైగా ఇంగ్లండ్‌ను ఆస్ట్రేలియా దెబ్బ కొట్టింది. ఆ తర్వాత బజ్‌బాల్ క్రికెట్‌తో ఇంగ్లీష్ జట్టు వరుసగా గెలుస్తూ వస్తోంది. ఇక పసికూనగా పేరొందిన జింబాబ్వే కూడా గత 589 రోజులుగా తమ దేశంలో టెస్టు సిరీస్‌ను కోల్పోలేదు. చివరిగా 2023 ఫిబ్రవరిలో వెస్టిండీస్ చేతిలో సిరీస్‌ను చేజార్చుకుంది. ఆ తర్వాత ఒక్క టెస్టూ ఆడకపోవడం గమనార్హం.
పాకిస్థాన్ విషయానికి వస్తే గత కొన్నేళ్లలో ఎవరిపైనైనా గెలిచిందంటే అది ఒక్క శ్రీలంకపైనే అని చెప్పుకోవచ్చు. 2023 జూలైలో రెండు టెస్టుల సిరీస్‌ను శ్రీలంక కోల్పోయింది. అప్పటి నుండి మూడు సిరీస్‌లు జరిగితే అన్నింటినీ లంక కైవసం చేసుకుంది. దీంతో 427 రోజులుగా సిరీస్‌ను ఓడిపోని జట్టుగా శ్రీలంక కొనసాగుతోంది.



# భారత్ ముంగిట భారీ లక్ష్యం

## టెస్ట్‌లో 301 పరుగుల ఆధిక్యంలో కివీస్

**న్యూఢిల్లీ:** టెస్టు మ్యాచ్‌లో న్యూజిలాండ్ పట్టు బిగిస్తోంది. భారత్ కంటే ఇప్పటికే భారీ స్కోర్ చేసి ఆధిక్యంలో కొనసాగుతోంది. పూణే వేదికగా భారత్‌తో జరుగుతున్న టెస్టులో రెండో రోజు శుక్రవారం నాటి ఆట ముగిసే సమయానికి న్యూజిలాండ్ 301 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది. రెండో ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ 5 వికెట్ల నష్టానికి 195 పరుగులతో ఉంది. ఓపెనర్ టామ్ లేధమ్ 133 బంతుల్లో 86 పరుగులు, 10 ఫోర్లు చేసి సెంచరీతో ఆకట్టు కున్నాడు. ప్రస్తుతం క్రీజులో గ్లెన్ ఫిలిప్ 9 పరుగులు, టామ్ ట్లుండెల్ 30 పరుగులతో ఉన్నారు. భారత్ బౌలర్లు వాషింగ్టన్ సుందర్ 4 వికెట్లను పడగొట్టగా, రవిచంద్రన్ అశ్విన్ 1 వికెట్ దక్కించుకున్నాడు. అంతకు ముందుకు తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా 156 పరుగులకు ఆలౌట్ అయింది. బౌలింగ్‌లో అదరగొట్టిన టీమిండియా, బ్యాటింగ్‌లో తడబాటుకు గురైంది. 16-1 ఓవర్ నైట్ స్కోర్‌తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన భారత్ రెండో రోజు శుక్రవారం పెద్దగా రాణించ లేకపోయింది. వరుసగా వికెట్లు కోల్పోయింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ 30 పరుగులు, శుభ్‌మన్ గిల్ 30 పరుగులు, రవీంద్ర జడేజా 38 పరుగులు చేసి ఫర్వాలేదనిపించాడు. భారీ అంచనాలతో క్రీజులోకి దిగిన స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ 1పరుగుతో తీవ్ర నిరాశ పర్చాడు. మిచెల్ శాట్నర్ 7 వికెట్లతో సత్తా చాటగా, గ్లెన్ ఫిలిప్ 2 వికెట్ల, టిమ్ సౌథీ 1 వికెట్ దక్కించుకున్నారు. కాగా తొలి ఇన్నింగ్స్‌లోనే 103 పరుగుల ఆధిక్యం సంపాదించిన కివీస్, రెండో ఇన్నింగ్స్‌లోనూ పట్టు బిగిస్తోంది. ఇప్పటికే సగం వికెట్లు కోల్పోయినా 301 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఇక మూడో రోజు న్యూజిలాండ్ ఎక్కువ సమయం బ్యాటింగ్ కొనసాగితే టీమిండియా ముందు భారీ టార్గెట్ ఉంచడం ఖాయంగా కనిపిస్తోంది.

## ఓపెన్ టెన్నిస్ టోర్నీలో
# సహజ ఓటమి



**న్యూఢిల్లీ:** అబిర్టో టాంపికో ఓపెన్ డబ్ల్యూటీఏ-125 ఛాలెంజర్స్ టెన్నిస్ టోర్నీలో భారత్‌కు ఎదురు దెబ్బతగిలింది. భారత్ నంబర్ వన్, తెలంగాణ క్రీడాకారిణి యామలపల్లి సహజ ఓటమిని చవిచూసింది. మెక్సికోలో జరుగుతున్న ఈ టోర్నీలో మహిళల సింగిల్స్ మెయిన్ డ్రా తొలి రౌండ్‌ను దాట లేక సహజ పరాజయం పాలైంది. టాప్ సీడ్, ప్రపంచ 97వ ర్యాంకర్ స్పెయిన్‌కు చెందిన నూరియా పారిజా దియాజ్‌తో జరిగిన మ్యాచ్‌లో ప్రపంచ 284వ ర్యాంకర్ సహజ 5-7, 4-6తో ఓడిపోయింది. గంటా 55 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సహజ తన సర్వీస్‌ను మూడుసార్లు కోల్పోయి, ప్రత్యర్థి సర్వీసును ఒకసారి బ్రేక్ చేసింది.

# ఒక్క పరుగుకు 8 వికెట్లు



## 53 పరుగులకే కుప్పకూలిన ఆస్ట్రేలియా

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా దేశీ టోర్నీ వన్డే కప్‌లో వెస్టర్న్ ఆస్ట్రేలియాకు ఊహించిన పరాభవం ఎదురైంది. టాస్మానియాతో మ్యాచ్‌లో 52 పరుగుల వద్ద కేవలం 2 వికెట్లు కోల్పోయిన ఈ జట్టు తదుపరి ఘోర వైఫల్యాన్ని ఎదుర్కొంది. ఈ స్కోరుకు కేవలం ఒక్క పరుగు జత చేసి మిగిలిన 8 వికెట్లు నష్టపోయింది. ఆ ఒక్క రన్ కూడా వైడ్ రూపంలో కావడం విశేషం. లిస్ట్-ఎ మ్యాచ్‌లో భాగంగా టాస్ గెలిచిన టాస్మానియా కెప్టెన్ జోర్డాన్ సిల్క్ వెస్టర్న్ ఆసియాను తొలుత బ్యాటింగ్‌కు అహ్వానించాడు. ఈ క్రమంలో ఓపెనర్ అరోన్ హారీడ్ 7 పరుగులతో పేసర్ టామ్ రోజర్స్ ఔట్ చేయగా, మరో ఓపెనర్ ఆర్సీ షార్ట్ 22 పరుగులకు చేరుకోగానే బ్యూ వెబ్‌స్టర్ పడగొట్టాడు. వన్‌డౌన్ బ్యాటర్ బాన్ క్రాఫ్ట్ 14 పరుగులుతో ఉండగా అతడిని కూడా పడగొట్టి తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ నేపథ్యంలో వెస్టర్న్ ఆస్ట్రేలియా 15 ఓవర్లలో 2 వికెట్లు నష్టానికి 49 పరుగులు చేసింది. అయితే ఆ తర్వాతి ఓవర్ నుంచే టాస్మానియా స్పిన్నర్ బ్యూ వెబ్‌స్టర్ తన మ్యాజిక్ మొదలుపెట్టాడు. 16వ ఓవర్లో 2 వికెట్లు తీయగా, వెస్టర్న్ ఆస్ట్రేలియా స్కోరు 52/4గా ఉంది. ఇక ఆ తర్వాత వెబ్‌స్టర్ వెనుదిరిగి చూడలేదు. పేసర్ బిల్లీ స్టాన్‌లేక్‌తో కలిసి కట్టుదిట్టమైన బౌలింగ్‌తో ప్రత్యర్థి జట్టు బ్యాటర్లకు దిమ్మతిరిగేలా షాకిస్తూ వరుసగా పెలివియన్‌కు పంపాడు. వెస్టర్న్ ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ 17వ ఓవర్లో బిల్లీ స్టాన్‌లేక్ 2 వికెట్లు కూల్చగా, 18వ ఓవర్ ఆఖరి బంతికి వెబ్‌స్టర్ తన ఖాతాలో మరో వికెట్‌ను జమ చేసుకున్నాడు. అదే విధంగా 20వ ఓవర్లో మరో 2 వికెట్లు తీసిన ఈ రైటార్మ్ ఆఫ్ బ్రేక్ స్పిన్నర్నర్ ఆ మరుసటి ఓవర్లో 10 వికెట్‌ను కూల్చాడు. దీంతో వెస్టర్న్ 20.1 ఓవర్లలో 53 పరుగులకే ఆలౌట్ అయింది. ఈ క్రమంలో 28 బంతుల వ్యవధిలో వైడ్ రూపంలో ఒక్క పరుగు పొందిన వెస్టర్న్ ఏకంగా 8 వికెట్లు కోల్పోవడంగమనార్హం. 53 పరుగులకే చాపచుట్టేసిన వెస్టర్న్ ఆస్ట్రేలియా వన్డే కప్ చరిత్రలో రెండో అత్యల్ప స్కోరు నమోదు చేసింది.

# హాకీ టెస్ట్‌లో జర్మనీ గెలుపు


## రెండో ఆటలో భారత్ ఆధిక్యం



**న్యూఢిల్లీ:** ప్రపంచ ఛాంపియన్, పారిస్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత జర్మనీకి భారత్ గట్టి షాక్ ఇచ్చింది. పురుషుల హాకీ టెస్ట్ టోర్నమెంట్‌లో ఢిల్లీ మేజర్ ధ్యాన్ చంద్ నేషనల్ స్టేడియంలో జర్మనీతో తన చివరిదైన రెండో మ్యాచ్‌లో టీమిండియా 5-3 గోల్స్ తేడాతో ఆధిక్యం సంపాదించి జర్మనీని ఓడించింది. భారత్ తరపున సుఖ్‌జీత్ సింగ్ 34వ నిముషం, 48వ నిముషంలో 2 గోల్స్ చేశాడు. అలాగే కెప్టెన్ హర్మన్ ప్రీత్ సింగ్ 42వ నిముషంలోను, 43వ నిముషంలోను 2 గోల్స్ కొట్టాడు. ఇక అభిషేక్ 45వ నిముషంలో ఒక గోల్ చేసి భారత్ హాకీ జట్టు విజయానికి మార్గం చూపించాడు. ఈ విజయంతో జర్మనీ, భారత్ గోల్స్ సమమైంది. ఇక జర్మనీ జట్టుకు ఇలియన్ మస్కోర్ 7వ నిముషం, 57వ నిముషంలో 2 గోల్స్ అందిచాడు. అలాగే 60వ నిముషంలో హెన్రిక్ మెర్ట్‌జెన్స్ ఒక గోల్ చేశాడు. ఈ టోర్నమెంట్ తొలి మ్యాచ్‌లో భారత్ జట్టు 0-2 తేడాతో ఓడిపోయింది. దీంతో రెండో మ్యాచ్‌లో భరత్ నెగ్గడంతో సిరీస్ 1-1తో సమమైంది. ఈ నేపథ్యంలో సిరీస్ విజేతను నిర్ణయించేందుకు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా ప్రత్యేకంగా షూటౌట్ నిర్వహించి విజేతను నిర్ణయించారు. ఈ షూటౌట్‌లో 3-1 తేడాతో జర్మనీ గెలిచి సిరీస్‌ను సొంతం చేసుకుంది.


# భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 25:** గత కొన్నిరోజులుగా ఇన్వెస్టర్లకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు, శుక్రవారం మరోసారి భారీ నష్టాల్లో ముగిశాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 900 పాయింట్లు మేర నష్టపోగా, తర్వాత కాస్త కోలుకుంది. నిఫ్టీ 24,200 పాయింట్ల దిగువకు చేరింది. బలహీన త్రైమాసిక ఫలితాలు, ఎఫ్ఐఐల అమ్మకాల కారణంగా సూచీలు వరుసగా ఐదో రోజూ నష్టపోయి రెండున్నర నెలల కనిష్ట స్థాయి కి చేరాయి. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బిఎస్ఇలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.6లక్షల కోట్లు క్షీణించి దాదాపు రూ.43.7 లక్షల కోట్లకు చేరింది. ఉదయం స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. రోజంతా నష్టాల్లోనే చలించింది. చివరికి సెన్సెక్స్ 662 పాయింట్ల నష్టంతో 79,402 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 218.60 పాయింట్లు క్షీణించి 24,180.80 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.09గా ఉంది. ఇండస్ ఇండ్ బ్యాంకు, భారీ నష్టాలను చవిచూసింది. మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్అండ్‌టి, ఎన్‌టిపిసి, అదానీ పోర్ట్స్ ప్రధానంగా నష్టపోయాయి. ఐటిసి, యాక్సిస్ బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, సన్‌ఫార్మా, కోటాక్ మహీంద్రా బ్యాంకువంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 74.70 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు 2,732 డాలర్ల వద్ద ట్రేడయింది. బలహీన త్రైమాసిక ఫలితాలు ఇన్వెస్టర్లను నిరాశపరుస్తున్నాయి. పెద్ద పెద్ద, ప్రధాన కంపెనీల త్రైమాసిక ఫలితాల్లో మెరుపులు లేకపోవడం సూచీల పతనానికి కారణమని అనలిస్టులు చెబుతున్నారు. గతేడాదితోపోలిస్తే లాభంలో 40శాతం క్షీణత నమోదు చేసిన ఇండస్ ఇండ్ బ్యాంకు, శుక్రవారం ఇంట్రాడేలో ఏకంగా 19శాతం నష్టపోయింది. విదేశీయ ఇన్వెస్టర్ల అమ్మకాలు కూడా మన సూచీలపై ఒత్తిడి పెంచుతున్నాయి. గత 19సెషన్లుగా ఎఫ్ఐఐలు విక్రయదారులుగా కొనసాగుతున్నారు. ఈ యేడాది ఎన్నడూ లేనిరీతిలో అమ్మకాలకు తెగబడుతున్నారు. గురువారం నాటి ట్రేడింగ్‌లో రూ.5,062కోట్ల విలువైనషేర్లను వీరు విక్రయించగా, డిఐఐలురూ.3,620కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు.



## 63% పెరిగిన సత్య నాదెళ్ల వేతనం

**వాషింగ్టన్, అక్టోబరు 25:** ప్రముఖ టెక్ సంస్థ మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్యనాదెళ్ల జీతం పెరిగింది. 2024 ఆర్థిక సంవత్సరంలో ఆయన 79.1 మిలియన్ డాలర్ల వేతనం అందుకోనున్నారు. ఈ విషయాన్ని కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. 2023 ఆర్థిక సంవత్సరంలో అదుకున్న 48.5 మిలియన్ డాలర్లతో పోలిస్తే ఇది 63శాతం ఎక్కువ. జూన్‌తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో మైక్రో సాఫ్ట్ వృద్ధిలో దూసుకెళ్లింది. దీంతో కంపెనీ షేర్లు దాదాపు 31.2 శాతం లాభపడ్డాయి. అలా మైక్రోసాఫ్ట్ మార్కెట్ విలువ 3 లక్షల కోట్ల డాలర్లను దాటింది. దీంఓ నాదెళ్ల స్టాక్ అవార్డులు 39 మిలియన్ డాలర్ల నుంచి 71 మిలియన్ డాలర్లకు పెరిగాయి. కృత్రిమ మేధ (ఎఐ) రేసులో రాణించేందుకు కంపెనీ ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. అందులో భాగంగానే చాట్‌జిపిటి మాతృసంస్థ ఓపెన్ ఎఐ పెట్టుబడులు పెట్టింది. మైక్రోసాఫ్ట్‌లో అందించిన సేవలకుగానూ నాదెళ్ల కు 5.2 మిలియన్ డాలర్లు నగదు ప్రోత్సాహకం అందునున్నట్లు కంపెనీ ఫైలింగ్ తెలిపింది. అయితే ఆయనకు రావాల్సిన 10.7 మిలియన్ డాలర్ల కంటే ఇది తక్కువ. ఈ ఆర్థిక సంవత్సరంలో అనేక సైబర్ సెక్యూరిటీ ఉల్లంఘనల కారణంగా ప్రోత్సాహకం తగ్గినట్లు తెలుస్తోంది. ఇక కంపెనీ సిఇఒల వేతనాల విషయానికి వస్తే, ఆపిల్ సిఇఒ టీమ్ కుక్ 2023లో 63.2 మిలియన్ డాలర్ల జీతం పొందారు. చిప్ తయారీ కంపెనీ ఎన్వీడియా సిఇఒ జెన్సన్ హువాంగ్ 2024లో 34.2 మిలియన్ డాలర్ల వేతనం అందుకోనున్నారు.



## పిఎం ముద్ర యోజన రుణ పరిమితి రెట్టింపు

**న్యూఢిల్లీ, అక్టోబరు 25:** ప్రధాన మంత్రి ముద్ర యోజన రుణ పరిమితిని కేంద్రం పెంచింది. ఈ పథకం కింద అందించే రుణాలను రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంచుతున్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించింది. సూక్ష్మ, చిన్నతరహా సంస్థలకు రుణాలను అందించడమే లక్ష్యంగా కేంద్రం తీసుకొచ్చిన ఈ పథకానికి సంబంధించి రుణ పరిమితిని పెంచుతున్నట్లు బడ్జెట్‌లో ఇదివరకే నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఈ పథకంలో మూడు రకాల రుణాలు ఉంటాయి. శిశు రుణాల కింద రూ.50వేల వరకు, కిశోర రుణాల కింద రూ.50 వేల నుంచి రూ.5 లక్షల వరకు, తరుణ్ రుణాల కింద రూ.5-10 లక్షల మేర ఆర్థిక తోడ్పాటును అందిస్తున్నారు. అయితే తాజాగా తరుణ్ ప్లస్ పేరిట కొత్త కేటగిరీని జోడించారు. ఈ తరహా రుణ పరిమితిని రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అయితే ఇంతకుముందు ఎవరైతే ఈ తరహా రుణాలు పొంది వాటిని తిరిగి చెల్లించి ఉంటారో వారికి మాత్రమే ఈ రుణాలు అందుతాయని స్పష్టం చేసిది. 2015లో కేంద్రం పిఎంఎంవైను ప్రారంభించింది. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు నిధులు సమకూర్చాలనే ఉద్దేశంతో కేంద్రం దీన్ని తీసుకొచ్చింది.



# బాధలో కూరుకుపోయిన ఎలాన్ మస్క్

# వాణిజ్యం

**వాషింగ్టన్, అక్టోబరు 25:** ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో సేవలు అందిస్తున్న ట్విట్టర్ ప్లాట్‌ఫారమ్‌ను దాదాపు 44 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేశారు. మస్క్ వచ్చిన తర్వాత ట్విట్టర్ పేరును ఎక్స్‌గా మార్చారు. ఈ క్రమంలో ఎలాన్ మస్క్ కంపెనీలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టిన విషయం విదితమే. వీటన్నింటి తర్వాత 2024 ఆర్థిక సంవత్సకంలో కంపెనీ ఆర్థిక ఫలితాల వివరాలను కార్పొరేట్ వ్యవహారాల శాఖలో దాఖలు చేసింది. ఇండియాలో ట్విట్టర్ కమ్యూనికేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌గా పనిచేస్తున్న ఎక్స్ ఆదాయాలతో పాటు లాభాలు భారీగా క్షీణించినట్లు వెల్లడైంది. గత యేడాదితో పోలిస్తే కంపెనీ భారతీయ విభాగం ఆదాయం దాదాపు 90శాతం పడిపోయింది. గత ఆర్థిక సంవత్సరంలో రూ.207.7 కోట్లుగా ఉన్న ట్విట్టర్ ఆదాయం ప్రస్తుతం రూ.21.1 కోట్లకు తగ్గింది. ఇదే క్రమంలో కంపెనీ లాభం కూడా 90శాతం తగ్గి రూ.30.4 కోట్ల నుంచి రూ.3.1 కోట్లకు పడిపోయింది. ట్విట్టర్ కంపెనీని మస్క్ స్వాధీనం చేసుకున్న తర్వాత ఇండియాలో పనిచేస్తున్న ఉద్యోగుల్లో 90శాతం మందిని తొలగించింది. దీని తర్వాత కంపెనీ ఆదాయం కూడా భారీ క్షీణతను చూసింది. ట్విట్టర్‌లో ప్రస్తుతం భారతదేశంలో 12 మంది మాత్రమే పని చేస్తున్నారు. వారి జీతాలు,ఖర్చులు కేవలం రూ.6.2 కోట్లుగా, తొలగింపులకు ముందు వ్యయాలురూ.130.1 కోట్లుగా ఉన్నాయి. ఉద్యోగుల తొలగింపులతో ఖర్చులు దాదాపు 95శాతం తగ్గిపోయాయి. మస్క్ ట్విట్టర్ కంపెనీని సొంతం చేసుకున్న తర్వాత సబ్‌స్క్రిప్షన్ మోడల్ తీసుకురావడంతో ఆదాయాల మార్గం ఏర్పడింది. అయితే ఇతర మార్గాల్లో వస్తున్న ఆదాయాలు భారీగాక్షీణతను చూసినట్లు వెల్లడైంది. వాస్తవానికి ఇండియాలో కోట్ల మంది కస్టమర్లు ఉన్న ట్విట్టర్ దాని ద్వారా ఆదాయాలను ట్యాప్ చేయడంలో భారీగా వెనపడిందని చెప్పుకోవచ్చు. కేవలం ఒక్క రోజులో ఎలాన్ మస్క్ సంపద ఏకంగా 33.5 బిలియన్ డాలర్లు పెరిగి 270 బిలియన్ డాలర్లకు చేరుకుంది. వాస్తవానికి ఇదొక పెద్ద రికార్డు. ఎందుకంటే ఇంత భారీ స్థాయిలో డబ్బును కేవలం ఒక్క రోజులో ఏ బిలియనీర్ సంపాదించి ఉండకపోవచ్చు. మస్క్ తర్వాత బిలియనీర్ల జాబితాలో రెండవ స్థానంలో ఉన్న జెఫ్ బెజోస్ మధ్య దాదాపు 61 బిలియన్ డాలర్లు తేడా ఉంది.



# రతన్ టాటా పెంపుడు శునకం 'టిటో'కు వాటా!

**ముంబై, అక్టోబరు 25:** రతన్ టాటా మూగజీవాలపై ఎంత ప్రేమ చూపించేవారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. తన చివరి శ్వాస వరకూ తన పెంపుడు జంతువుల సంరక్షణకు లోటు రాకుండా ఏర్పాట్లు చేశారు. ఒక నివేదిక ప్రకారం రతన్ టాటా రాసిన రూ.10వేల కోట్ల వీలునామాలో తన పెంపుడు జర్మన్ షెపర్డ్ శునకం 'టిటో'ను చేర్చారు. ఈ శునకానికి 'అపరిమిత' సంరక్షణ కోసం ప్రత్యేక నిబంధనలను రూపొందించినట్లు తెలిసింది. ఐదారేళ్ల క్రితం ఇదే పేరుతో ఇంతకు ముందున్న శునకం చనిపోయిన తర్వాత ఇప్పుడున్న టిటోను ఆయన తెచ్చుకుని సంరక్షణ బాధ్యతలు చూసేవారు. రతన్ టాటా దగ్గర చాలా యేళ్లుగా వంటమనిషిగా పనిచేస్తున్న రాజన్ షా ఇకపై టిటో సంరక్షణ బాధ్యతలు చూసుకుంటారు. నివేదిక ప్రకారం టాటాతో మూడు దశాబ్దాలుగా ఉంటున్న పనిమనిషి సుబ్బయ్యకు సంబంధించిన నిబంధనలను కూడా వీలునామాలో చేర్చారు. రూ.10 వేల కోట్లకుపైగా ఉన్న రతన్ టాటా ఆస్తులలో అలీ బాగ్‌లోని 2వేలచదరపు అడుగుల బీచ్ బంగ్లా, ముంబైలోని జుహు తారా రోడ్‌లోని 2-అంతస్తుల ఇల్లు, రూ.350 కోట్లకు పైగా ఫిక్స్‌డ్ డిపాజిట్లు, టాటా సన్స్‌లో 0.83శాతం వాటా ఉన్నాయి. దీన్ని రతన్ టాటా ఎండోమెంట్ ఫౌండేషన్‌కి బదిలీ చేయనున్నారు.



నాణ్యత కు సీల్,

## మరో కొత్త సేవలకు స్విగ్గీ శ్రీకారం

**న్యూఢిల్లీ, అక్టోబరు 25:** త్వరలో పబ్లిక్ ఇష్యూకు రాబోతున్న ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ స్విగ్గీ మరో కొత్త తరహా సేవలకు శ్రీకారం చుట్టింది. విదేశాల్లో ఉంటున్న వారు భారత్‌లో ఉండే తమ బంధుమిత్రులకు ఫుడ్ ఆర్డర్ చేసుకునేలా ఇంటర్నేషనల్ లాగిన్ సదుపాయాన్ని తీసుకొచ్చింది. అమెరికా, కెనడా, జర్మనీ, యుకే తదితర దేశాల నుంచి ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చని స్విగ్గీ ఓ ప్రకటనలో తెలిపింది. స్విగ్గీలో ఫుడ్ ఆర్డర్‌తో పాటు స్విగ్గీ ఇన్‌స్టామార్ట్‌లో వస్తువులు, డైనవుట్ ద్వారా టేబుల్స్ కూడా బుక్ చేయొచ్చని స్విగ్గీ తెలిపింది. ఇంటర్నేషనల్ క్రెడిట్ కార్డులు, యుపిఐ ద్వారా చెల్లింపులు చేయొచ్చని పేర్కొంది. విదేశాల్లో ఉంటున్న వారు భారత్‌లో నివసిస్తున్న తమ వారిని సర్‌ప్రైజ్ చేసేందుకు ఈ సదుపాయం వినియోగించుకోవచ్చని స్విగ్గీ సహ వ్యవస్థాపకులు ఫణి కిషన్ పేర్కొన్నారు. త్వరలో స్విగ్గీ ఐపిఒకు రాబోతోంది. ఇప్పటికే సెబి నుంచి ఆమోదం పొందిన ఆ సంస్థ, సుమారు రూ.10వేల కోట్లు మార్కెట్ నుంచి సమీకరించనుంది. ఫ్రెష్, ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లను విక్రయించనుంది. ఈ క్రమంలోనే ఇటీవల ప్లాట్‌ఫామ్ ఫీజు పెంచింది. దీంతో పాటు ఆహార బోల్ట్ పేరుతో 10 నిమిషాల్లోనే ఫుడ్ డెలివరీ, బల్క్ ఆర్డర్ల కోసం ఎక్స్ఎల్ పేరిట కొత్త తరహా సేవలకు శ్రీకారం చుడుతూ వస్తోంది. తాజాగా ఇంటర్నేషనల్ లాగిన సదుపాయాన్ని తీసుకురావడం విశేషం.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14